ప్రభాతనవ

SINGIDI | తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

గురువారం 9 జులై 2026 | సంపుటి: 1 సంచిక: 22 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

పశ్చిమాసియాలో మళ్లీ

## యుద్ధ మేఘాలు

### కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

ఏకంగా 1,677.12 పాయింట్లు పతనం

దాదాపు 8.4 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి



2



ఇండోనేషియాలో ప్రధాని నోట

### కుచ్ కుచ్ హోతా హై

కృతజ్ఞతలు తెలిపిన దర్శకుడు కరణ్ జోహార్

2

**తెలంగాణలో మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టు చుట్టూనే రాజకీయ చర్చ నడుస్తోంది. గతంలో ఈ ప్రాజెక్టుపై తీవ్ర విమర్శలు చేసిన బీజేపీ నేతలే ఇప్పుడు దీనిని తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ కూడా కాళేశ్వరాన్ని ప్రజల ముందుకు ప్రధాన అంశంగా తీసుకెళ్తోంది. దీంతో ఈ విషయంలో రెండు పార్టీల స్వరం దాదాపు ఒకే దిశలో వినిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు కాంగ్రెస్ మాత్రం జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ నివేదికలు, నిర్మాణ నాణ్యత, సాంకేతిక అభ్యంతరాలనే ప్రాతిపదికగా చూపిస్తోంది. ఈ వాదోపవాదాల నడుమ సామాన్యుడి సందేహం మాత్రం ఒక్కటే... ఈ ప్రాజెక్టు ఎప్పుడు రైతుకు ఉపయోగపడుతుంది?**

- స్టేట్ బ్యూరో, జులై 8 (సింగిడి)

# కారు.. కమలం కలిపిన కాళేశ్వరం

ప్రభుత్వ వైఖరిపై ఉమ్మడి విమర్శలు

ప్రాజెక్టు వినియోగంపైనా... రాజకీయ లెక్కలపైనా పోటీ?

## అన్నదాత ఎదురుచూపు ఒక్కటే... సాగునీరు ఎప్పుడు?

**ప్రగతి ప్రతీకనా... పంచాయితీలకు కేంద్రమా..?**

ఒకప్పుడు తెలంగాణ అభివృద్ధికి ప్రతీకగా ప్రచారం పొందిన కాళేశ్వరం... ఇప్పుడు అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రధాన రాజకీయ అస్త్రంగా మారింది. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ దీన్ని గొప్ప విజయంగా చెప్పగా... అప్పటి ప్రతిపక్షమైన కాంగ్రెస్ భారీ అవినీతి, నిర్మాణ లోపాల ప్రాజెక్టుగా విమర్శించింది. ప్రభుత్వం మారినా ఆ వైఖరిలో పెద్దగా మార్పు కనిపించలేదు. అయితే ప్రస్తుతం బీజేపీ కూడా లోపాలు ఉంటే సరిచేయాలి... కానీ వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును నిర్వీర్యం చేయడం సరైంది కాదు అనే అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తోంది.

**ఒకే వేదికపై బీఆర్ఎస్... బీజేపీ..?**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీ ఈటల రాజేందర్ తాజా వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని పంప్‌హౌస్‌లను వినియోగంలోకి తేవాలని, కేవలం రాజకీయ కారణాలతో ఆలస్యం చేయడం వల్ల నష్టపోయేది రైతేనని వారు అంటున్నారు. గతంలోనూ ఈటల రాజేందర్ ప్రాజెక్టు లక్ష్యాన్ని సమర్థిస్తూ, లోపాలను సరిచేసి ఉపయోగించుకోవాలని అభిప్రాయపడ్డారు. అందుకే ఈ అంశంలో రెండు పార్టీల మధ్య భావజాలం దగ్గరైందనే విశ్లేషణ వినిపిస్తోంది.

**ప్రభుత్వం చెబుతున్నది ఇదే..!**

కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సాంకేతిక అంశాలనే ప్రధానంగా ప్రస్తావిస్తోంది. భద్రతకు సంబంధించిన నివేదికలు, నిర్మాణ నాణ్యతపై వచ్చిన అభ్యంతరాలను విస్మరించి నిర్ణయాలు తీసుకోలేమని చెబుతోంది. నిపుణుల సూచనల మేరకే తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేస్తోంది. ప్రజల ప్రాణాలు, ప్రజాధనం రెండింటినీ దృష్టిలో పెట్టుకునే నిర్ణయాలే తీసుకుంటామని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.



**ఆరోపణలు కాదు, అన్నదాత అవసరం నీళ్లు**

ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు, సాగునీటి అవసరాల దృష్ట్యా ఈ ప్రాజెక్టుపై మళ్లీ దృష్టి పడింది. ఒకవైపు సాగు కోసం వెంటనే వినియోగించాలనే డిమాండ్ వినిపిస్తుండగా... మరోవైపు పూర్తి భద్రతా ప్రమాణాలు నిర్ధారించాల్సిందేనని ప్రభుత్వం చెబుతోంది. ఈ వాదనల మధ్య పంటలు పండించాల్సిన రైతు మాత్రం ఎటు చూసినా మాటల యుద్ధమే కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

2



## సీఎం రేవంత్‌తో కెనడా బృందం భేటీ

### తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి

కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని సీఎం రేవంత్, క్రిస్ కూటర్ తెలిపారు.

**హైదరాబాద్,జూలై8(సింగిడి):**

2

తాడిచెర్ల-2 కేటాయింపులపై

## తప్పుడు ప్రకటన

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తప్పుదోవ పట్టించే యత్నం

**2013 లోనే సింగరేణికి అధికారికంగా కేటాయింపు**

**మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి**



**హైదరాబాద్,జూలై 8 (సింగిడి):**

సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి కాలరీస్‌కు తాడిచెర్ల-2 బొగ్గు బ్లాకునే తామే కొత్తగా కేటాయించామని, దానికి సంబంధించిన కొన్ని క్లియరెన్సులు ఇచ్చామని కేంద్ర పెద్దలు ప్రచారం చేసుకోవడంపై మండిపడ్డారు.

2

## ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే

**ఇప్పటికే బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు**

**పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోంది**

**జూరాల, నెట్టంపాడు ముంపు భూనిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు**

**జోగులాంబ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



2

## ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధిలో ముందడుగు

**రూ.12 కోట్లతో నాగర్‌కర్నూల్ నూతన బస్ స్టేషన్‌కు శంకుస్థాపన**

**నాగర్‌కర్నూల్-వనపర్తి మధ్య ఆర్టీసీ సర్వీసుల ప్రారంభం**

**ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకొచ్చాం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**నాగర్‌కర్నూల్, జూలై 8 (సింగిడి)**

2





నిరంజన్ మృతి వార్తతో

## ఖిన్నుడైన పవన్

ఎక్స్ వేదికగా సంతాపం తెలిపిన డిప్యూటి సిఎం

**అమరావతి, జూలై 8 (సింగిడి):**

హనుమకొండకు చెందిన తన అభిమాని నిరంజన్ మృతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'నిరంజన్ ఇక లేడనే వార్త నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది' అంటూ పవన్ కల్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. అలాగే నిరంజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ తీరని విషాదాన్ని భరించే శక్తిని వారికి ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించానని అన్నారు. కాగా, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ కోరిక మేరకు గత నెల 17న పవన్ కల్యాణ్ హనుమకొండలోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం అర్ధరాత్రి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిరంజన్ తుదిశ్వాస విడిచాడు. ఈ విషాద ఘటనపై పవన్ కల్యాణ్ ఎక్స వేదికగా స్పందిస్తూ.. తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. చిన్నారితో గడిపిన క్షణాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు

## వదిలేస్తున్నారు

### చెరువుల ఎండిపోతున్నా నీళ్లు ఎత్తి పోయడం లేదు

**దేవాదుల ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లు ఎత్తి పోయరా**

**తుమ్మడిహట్టి వద్ద అనుమతులు అంటే ఆనాడే ఎందుకు కట్టలేదు**

**క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన మిమ్ములను ఉరితీసినా పాపం లేదు**

**మీడియా సమావేశంలో ఫైర్ అయిన మాజీమంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్,జూలై8(సింగిడి):**

గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తిపోయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకి వస్తుందని.. మిమ్మల్ని ఉరి తీసినా తప్పు లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు.

ఇంకెన్నాళ్లు...

## కాళేశ్వరంపై కట్టుకథలు

### నీళ్లు లేక రైతులు అవస్థలు పడుతుంటే చోద్యమా

**గోదావరి నీళ్లు ఎత్తిపోయడమే శరణ్యం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

2

ఒకపక్క నీళ్లు లేక పల్లెల్లో రైతన్నల కన్నీళ్లు పెట్టుకుంటుంటే.. మరోపక్క మేడిగడ్డ కాడ లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా కిందకు పోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంలో నీరో చక్రవర్తిని మించిపోయి సర్కారు తమాషా చూస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ మీద కక్షతో రైతన్నలకు శిక్ష వేయడం తగునా అని నిలదీశారు.

- హైదరాబాద్, జులై 8 (సింగిడి)





2

నేడు హైదరాబాద్‌కు

## కేంద్రమంత్రి జెపి నడ్డా

**ఎయిమ్స్‌పై సమీక్షించనున్న మంత్రి**

**హైదరాబాద్, జూలై 8 (సింగిడి):**

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గురువారం తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది.

## ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

### సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

బిజెపి నేతలతో కలసి కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ

ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దుష్ప్రచారం చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 53 లక్షల మెట్రిక టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకారం తెలిపిందని పేర్కొన్నారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైందని ధ్వజమెత్తారు.బుధవారం )కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీలో కలిశారు. ధాన్యం కొనుగోళ్లు, బియ్యం సేకరణ అంశాలపై కేంద్రమంత్రికి బీజేపీ నేతలు విజ్ఞాపనపత్రం అందజేశారు.

**న్యూఢిల్లీ, జులై 8 (సింగిడి)**

2



ఆస్ట్రేలియా చేరుకున్న

## ప్రధాని మోదీ..

**రక్షణ, వాణిజ్యమే అజెండా !**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఆస్ట్రేలియా చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక సమావేశాల్లో ఆయన పాల్గొననున్నారు.

2

**న్యూఢిల్లీ, జులై 8 (సింగిడి)**




యూరియా లభ్యత మరింత

## సరళతరం

**మీసేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్**

**యాప్ లో బుకింగ్ చేసుకోలేని వారికి సులువైన మార్గం**

2

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగు ఓ నిజం
Singidi
గురువారం
9 జులై 2026

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

**ముంబైజులై 8,జూలై8(సింగిడి):**
పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు దేశీయ స్టాక మార్కెట్లను కుదిపేశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో వ్యక్తమైన ఆందోళనల సెగ బుధవారం నాటి ట్రేడింగ్‌లో భారత సూచీలను భారీ నష్టాల్లోకి నెట్టింది. ఉదయం నుంచి ఒడిదుడుకులతో సాగిన మార్కెట్లు, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడికి గురై మరింతగా కుప్పకూలాయి. మార్కెట్ ముగిసే సమయానికి బాంబే స్టాక ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స ఏకంగా 1,677.12 పాయింట్లు పతనమై 76,503.60 వద్ద స్థిరపడింది. మరోవైపు, నేషనల్ స్టాక ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ-50 సైతం 516.65 పాయింట్లు నష్టపోయి 23,882.05 వద్ద ముగిసింది. ఉదయం సెన్సెక్స 77,816.45 పాయింట్ల వద్ద, నిఫ్టీ 24,259.55 పాయింట్ల వద్ద లాభనష్టాల మధ్య సాధారణంగానే ప్రారంభమయ్యాయి. ఒక దశలో సెన్సెక్స 77,851.18 వద్ద, నిఫ్టీ 24,300.00 వద్ద ఈరోజు గరిష్ఠాలను తాకాయి. అయితే మధ్యాహ్నం 1:00 గంట దాటిన తర్వాత పశ్చిమాసియా నుంచి వచ్చిన ప్రతికూల వార్తలతో మార్కెట్లు నిలువునా కుప్పకూలాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స ఒకానొక దశలో 76,259.03 పాయింట్ల కనిష్టానికి, నిఫ్టీ 23,805.20 పాయింట్ల కనిష్టానికి పడిపోయి ఇన్వెస్టర్లలో వణుకు పుట్టించాయి. అమెరికా-ఇరాన్ మధ్య దాడులు,
ప్రతిదాడుల నేపథ్యంలో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొనడం ప్రపంచవ్యాప్త మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. ఉద్రిక్తతల



కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ సరఫరాకు ఆటంకం కలుగుతుందనే భయాలతో చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇది భారత్ లాంటి దిగుమతులపై ఆధారపడే దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తమైంది.
మార్కెట్లలో అనిశ్చితి నెలకొనడంతో విదేశీ, స్వదేశీ ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకోకుండా షేర్లను విక్రయించి నగదును సురక్షితమైన బంగారం వైపు మళ్లించేందుకు మొగ్గు చూపారు. బుధవారం ముగిసిన ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్, మెటల్, రియల్ ఎస్టేట్ రంగాల షేర్లు భారీగా నష్టపోయాయి. మార్కెట్లు ఒకే రోజు ఈ స్థాయిలో పతనం కావడంతో ఇన్వెస్టర్ల దాదాపు 8.4 లక్షల కోట్ల రూపాయల సంపద కరిగిపోయింది. సెన్సెక్స, నిఫ్టీ 2శాతం పైగా పడిపోవడంతో రూ. 8.4 లక్షల కోట్ల నష్టం వాటిల్లి ఇండియా విక్స 25 పెరిగిపోయింది. ఒకే సెషన్‌లో పెట్టుబడిదారుల

సంపద సుమారు రూ. 8.40 లక్షల కోట్లు క్షీణించింది. గత సెషన్‌లోని రూ. 480.20 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్, ఈ సెషన్‌లో రూ. 471.80 లక్షల కోట్లకు పడిపోయింది. ఫలితంగా సెషన్ సమయంలో అస్థిరత తీవ్రంగా పెరిగింది. ఇండియా విక్స 24.86 శాతం పెరిగి 14.54కు చేరింది. ఇది పెట్టుబడిదారులలో పెరిగిన ఆందోళనను సూచిస్తోంది. ఇవాళ మార్కెట్ అంతటా కూడా అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఎన్ఎస్ఈలో 2,525 స్టాకలుక్షీణించగా, 694 పురోగమించాయి. 86 స్టాకలుయథాతథంగా ఉన్నాయి. దీంతో, అన్ని ప్రధాన రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక 2.72 శాతం, నిఫ్టీ కెమికల్స్ 2.67 శాతం, నిఫ్టీ సిమెంట్ 2.57 శాతం, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక 2.52 శాతం, నిఫ్టీ బ్యాంక 2.51 శాతం, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 2.49 శాతం, నిఫ్టీ ◌ֻÖనాన్షియల్ సర్వీసెస్ 2.45 శాతం, నిఫ్టీ మీడియా 2.31 శాతం, నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఆయిల్ / గ్యాస్ ఒక్కొక్కటి 2.23 శాతం చొప్పున నష్టపోయాయి. సెన్సెక్స స్టాకలేలో, ఇండిగో 5 శాతం పడిపోయింది. దాని తర్వాత మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలివర్, బజాజ్ , కోటక మహీంద్రా బ్యాంక, మహీంద్రా / మహీంద్రా, ఐటీసీ, భారత్ ఎలక్ట్రానిక్స, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ / టూబ్రో, అల్ట్రాటెక సిమెంట్, యాక్సిస్ బ్యాంక, ఐసీఐసీఐ బ్యాంక, హెచస◌ీల టెక్నాలజీస్, భారతి ఎయిర్‌టెల్ ఉన్నాయి. అయితే, సెన్సెక్సలో ట్రెంట్ అతి తక్కువగా ప్రభావితమైన స్టాకగానిలవడం విశేషం. ఇది 0.20 శాతం స్వల్పంగా తగ్గింది.

## చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

గురువు చంద్రబాబుకు దక్షిణ చెల్లించడానికే గోదావరి నీళ్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నీటిని కిందకి వదులు తున్నాడన్నారు. ధర్మసాగర్, రామప్ప చెరువులు ఖాలీగా ఉంటే ఎందుకు నింపడం లేదన్నారు. కాళేశ్వరం కింద ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి రైతులకు ఇవ్వాలని ఎందుకు అనుకోవడం లేదన్నారు. ఈ రోజు కూడా సమ్మక్క సాగర్ బ్యారేజీలో 1,08,000 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. దేవాదుల ప్రాజెక్టు అన్ని ఫేజులు కలిపి ఒక్క రోజులో 2,542 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయవచ్చన్నారు. సాధారణంగా దేవాదుల మోటర్లు 71 మీటర్ల నీళ్లు ఉంటే పనిచేస్తాయి, కానీ ఇప్పుడు 75 మీటర్ల నీళ్లు ఉన్నాయి. అంటే నీళ్లు ఉండి కూడా కావాలని ఎత్తిపోయడంలేదని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో సగానికి పైగా మోటార్లు అసలు ఆన్ చేయలేదు.మీ నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 80శాతం చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదని.. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మించేందుకు అనుకూలంగానే ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు స్పష్టం చేశారు. మేడిగడ్డ నుండి 160టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు తీసుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అన్న దాని గురించి మా కమిటీ వేశారని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా ఈ రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొచ్చు కానీ నేరుగా మిడ్ మానేరుకు నీరు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆనాడు కమిటీ చెప్పింది. కమిటీ సూచనల మేరకు నేరుగా నీళ్లు తరలించే ప్రతిపాదనను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపసంహరించుకుందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ పీసీ ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మేము చెప్పినట్టే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని అఫిడవిట్ రూపంలో పీసీ ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ తెలిపింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్టు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మేడిగడ్డ దగ్గర చిన్న రబ్బర్ డ్యామ్ వేసి మోటార్లు ఆన్ చేసి కాళేశ్వరం నీళ్లు వాడుకోవచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంజనీర్లు ఒక రిపోర్ట్ ఇచ్చారని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ రిపోర్ట్ బయట పెట్టాలని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆ రిపోర్ట్ ఇచ్చిన వారం రోజుల్లోనే ట్రాన్స్‌ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా రిటైర్ చేశారు. మీకు కాళేశ్వరం అంటే అంత పగా, ప్రతీకారం ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగెటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా.. నింపడం లేదన్నారు. దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ అంటూ వ్యాఖ్యానించారు. క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన రేవంత్, ఉత్తమ్‌ను ఉరితీసినా తప్పులేదన్నారు. అబద్ధానికి ప్యాంటు షర్ట్ వేస్తే సీఎం రేవంత్ అని.. అబద్ధాల్లో ఆయనను మించినవారు లేరంటూ దుయ్యబట్టారు. నిన్నటి రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప.. నిజం లేదని అన్నారు. తుమ్మిడిహెట్టికి అనుమతులున్నాయని అబద్ధాలు చెప్పారని.. అనుమతు లుంటే తట్టెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీశారు. 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో అధికారంలో ఉండి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. పనులు చేయకుండా తుమ్మిడిహెట్టి పేరిట రూ.2,328కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి పారుదల మంత్రిగా ఉత్తమ్, సీఎంగా రేవంత్ విఫలం అంటూ వ్యాఖ్యానించారు. 'తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర అనుమతి ఇచ్చి ఉంటే అగ్రిమెంట్ బయటపెట్టాలి. ఒప్పందం బయటపెడితే రాజీనామాకు సిద్ధం. లేకపోతే సీఎం రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్ విసిరారు.

## యూరియా లభ్యత మరింత సరళతరం

**హైదరాబాద్,జూలై8(సింగిడి):**
రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీ యూరియా అందుబాటును మరింత సులభతరం చేయటం కోసం ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. పారదర్శకతను పెంపొందిస్తూ, సకాలంలో యూరియా పంపిణీ చేయటం కోసం రాష్ట్ర వ్యవసాయశాఖ యూరియా బుకింగ్ సేవను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీసేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక చేసుకోలేని రైతులు తమ సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించి, ఆపరేటర్ సహాయంతో యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల. శ్రీధర్ బాబు నేతృత్వంలో పనిచేస్తున్న మీసేవ, వ్యవసాయశాఖతో కలిసి ఈ కొత్త చొరవను ప్రారంభిస్తుంది. రైతు తన పట్టాదారు పాస్‌బుక నంబర్‌తో సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించాలి. మీ సేవ ఆపరేటర్ రైతు వివరాలను సేకరించి, సాగు విస్తీర్ణం మరియు పంట వివరాలను నమోదు చేస్తారు. రైతు ఎంపిక చేసిన ఎరువుల డీలర్ వద్ద అవసరమైన యూరియా పరిమాణాన్ని బుక చేస్తారు. రైతు నమోదిత మొబైల్ నంబర్‌కు పంపిన ఓటిపిని ధృవీకరించిన తర్వాత వెంటనే బుకింగ్ ఐడి జారీ చేయబడుతుంది. మీ సేవ ద్వారా పొందిన బుకింగ్ ఐడి బుకింగ్ చేసిన తేదీని మినహాయించి 48 గంటలపాటు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. బుకింగ్ గడువు ముగిసేలోపు రైతులు ఎంపిక చేసిన ఎరువుల డీలర్‌ను సంప్రదించి యూరియాను కొనుగోలు చేయాలి. సబ్సిడీ యూరియా బుకింగ్‌ను అధికారిక ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లేదా మీ సేవ కేంద్రాల ద్వారానే చేయాలని వ్యవసాయశాఖ సూచిస్తోంది. ఓటిపి అందుకోవడానికి రైతులు తమ పట్టాదారు పాస్ బుక తో అనుసంధానమైన మొబైల్ నంబర్ యాక్టివ్‌లో ఉండేలా చూసుకోవాలి. కేవలం పదిరూపాయల నామమాత్రపు సేవా రుసుముతో మీసేవ ద్వారా రైతులు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఏవైనా సందేహాలు లేదా సహాయం కోసం సమీప వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా సమీప మీసేవ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. ఈ సౌకర్యాన్ని రాష్ట్రంలోని రైతులందరూ వినియోగించుకొని, సబ్సిడీ యూరియాను అధికారిక బుకింగ్ విధానం ద్వారా పొందాలని వ్యవసాయశాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే

**జోగులాంబ గద్వాల,జూలై8(సింగిడి):**
ఎప్పుడు ఎన్నికల వచ్చినా వార్ వన్ సైడేనని మళ్ళీ అధికారంలోకి వచ్చేది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో జరిగిన అన్నిఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు, ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు అందించారన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామంలో జరిగిన సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో సహచర మంత్రి వాకిటి శ్రీహరి , ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేసుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపి వారికి ఆత్మీయ చిరు కానుకలను అందించడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. గద్వాల జిల్లా ప్రజలు చూపించిన అభిమానం మరువలేనిదన్నారు. పేదల ఆత్మ గౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇండ్లు. దశాబ్దాల పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వంలో సాకారం చేస్తోంది. కుల, మత, రాజకీయాలకతీతంగా పేదలైతే అయితే చాలు ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. జూరాల, నెట్టంపాడు ముంపు భూ నిర్వాసితులకు కూడ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. రెవెన్యూ శాఖ పరిధిలోని గద్వాల జిల్లా కావాల్సిన ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం.పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ప్రజాప్రభుత్వం అని మంత్రి తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు వెంకట రమణారెడ్డి, పాయల శంకర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తెలంగాణ బీజేపీ కిసాన్ మోర్చా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. తాము చేపట్టిన రైతుగోస ఉద్యమం తర్వాత ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైస్ మిల్లుల్లో మిల్లింగ్ వేగవంతం చేసి ఈఅఎకి బియ్యాన్ని పంపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు, మిల్లింగ్‌లో సరైన విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. ఖరీఫ్ 2024-25లో 36 లక్షల మెట్రిక టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరిస్తే ఈరోజు వరకు 13 నుంచి 14 శాతం బియ్యం కూడా ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. 2024-26 ఖరీఫ్ సీజన్‌లోని బియ్యం ఇంకా ఈఅఎకి చేరలేదని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇదేవిధంగా వ్యవహారించారని చెపరెకొచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ౖఅఆఅ ద్వారా రాష్ట్రాలకు కేంద్రం రుణాలు ఇస్తోందని వివరించారు. 2024-26లో రూ.37 వేల కోట్లు రాష్ట్రానికి రుణాలు ఇచ్చామని వెల్లడించారు. 2026-27లో కూడా సుమారు రూ.23 వేల కోట్లు రుణాలు ఇచ్చామని తెలిపారు. ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ధర్నా చేయాలని.. వాస్తవాలు చెబుతామని అన్నారు. కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతుల ధాన్యం ఉత్పత్తి స్థాయికి తగ్గట్లుగా మౌలిక వసతులు పెంచాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చే సన్నబియ్యంలో 70 శాతం నిధులను కూడా కేంద్రమే ఇస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం పండించిన పంట సేకరణ విషయంలో 54 లక్షల మెట్రిక టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని మెదక ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. తాము చేపట్టిన రైతు గోస ద్వారా రైతుల ఆందోళనను స్వయంగా చూశామని తెలిపారు. తెలంగాణ రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేశామని అన్నారు. అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరించినందకు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 2013-14లో అప్పటి యూపీఏ-2లో కాంగ్రెస్ ప్రభుత్వం 24.32 లక్షల మెట్రిక టన్నులనూ మాత్రమే ధాన్యం కొనుగోళ్లు చేసిందని ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో కేందప్రభుత్వం 146.33 లక్షల మెట్రిక టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కొన్నదానికంటే 6 రెట్లు ఎక్కువగా మోదీ హయాంలో కొనుగోలు చేశామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వరికి రూ.2369 చెల్లిస్తున్నామని, కాంగ్రెస్ హయాంలో వరికి రూ.1300 ఇచ్చిందని తెలిపారు. వడ్ల కొనుగోలుకు రూ.34891 కోట్లని తెలంగాణలో ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఇచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రజలు, రైతుల పక్షాన తాము నిలబడతామని మాటిచ్చారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్రం చేస్తే మర ఆడించి బియ్యం పంపడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఎందుకు పడుతోందని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

## తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వేరేలా చిత్రీకరించడం ఎంతమాత్రం కరెక్ట కాదని స్పష్టం చేశారు. తాడిచెర్ల-2 బ్లాకనూకేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 2013 లోనే సింగరేణి కాలరీస్‌కు అధికారికంగా కేటాయించిందని గుర్తుచేశారు. పైగా, గిరిజన ప్రాంతాలలో ఉండే బొగ్గు గనులను నిబంధనల ప్రకారం కేవలం ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, అలాంటప్పుడు ఇప్పుడు కొత్తగా మీరేదో అలాట్ చేసినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాకనూఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక కేటాయించినట్లు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆర్ యాక్ట రాకముందే ఈ బ్లాకనూసింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక 3, కోయగూడెం బ్లాక3కు టెండర్ వేశారని అన్నారు.

## ఇంకెన్నాళ్లు...
# కాళేశ్వరంపై కట్టుకథలు

ఎల్‌నినో పడగ విప్పుతుంటే..ముప్పు ముంచుకొస్తుంటే ఇంకా రాక్షస రాజకీయ క్రీడలు ఆడుతూ కూర్చుంటారా ఇంకెన్నాళ్లు కాళేశ్వరం మీద దుష్ప్రచారాలు చేస్తూ కాలక్షేపం చేస్తారు ముఖ్యమంత్రికి రైతు ముఖ్యమా రాజకీయం ముఖ్యమా అని మండిపడ్డారు. మీ పగలు.. ప్రతీకారాలు ప్రతిపక్షం మీద తీర్చుకోండి, అన్నంపెట్టే రైతును మాత్రం ఆగం చేయకండి అని హితవు పలికారు. కాళేశ్వరంలో నిండుగా నీళ్లు పారుతున్నా మా పొలాలను ఎండబెడుతున్న కాంగ్రెస్ కర్కశ పాలన తీరును ప్రశ్నించండి అని తెలంగాణ రైతన్నలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడ చుక్కనీళ్లు లేని కాలంలోనూ.. కాళేశ్వరమే ప్రాణికోట్ల ప్రాణాలు కాపాడుతుందని అర్థం చేసుకోవాలన్నారు.వానలేక.. ఎక్కడికక్కడ అన్నదాత అల్లాడుతుంటే ప్రభుత్వానికి పాపం అనిపించడం లేదా కాళేశ్వరం దగ్గర పడగ విప్పుతున్న గోదావరి జలాలను ఎత్తిపోసి..గోస తీర్చాలన్న సోయి కలగట్లేదా అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. లోటు వర్షపాతంతో నాట్లు పడట్లేదు.. విత్తనాలు వేయట్లేదు.. పంటలు సాగుచేసే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వమేమో ఏమీ పట్టించుకోకుండా దున్నపోతు మీద వానపడ్డట్లే వ్యవహరిస్తున్నదని తెలిపారు. కన్నెపల్లి పంప్ హౌజ్ మోటర్లను నడిపించి.. కరువు రాకుండా కాపాడు కోవాలన్న బుద్ధి ఎందుకు లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## సీఎం రేవంత్‌తో కెనడా బృందం భేటీ

ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ తో తెలంగాణకు రాకుండని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాల సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డిని అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు. నిలి గిల్బర్ట్, మహేశ్ కొండూరు అమిత్ మెహ్రా, దీలెక్, థామస్ ఫోలిక, సెంథిల్ తొండమాన్, సీఎంని కలిసిన వారిలో ఉన్నారు. వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వేరేలా చిత్రీకరించడం ఎంతమాత్రం కరెక్ట కాదని స్పష్టం చేశారు. తాడిచెర్ల-2 బ్లాకనుకేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 2013 లోనే సింగరేణి కాలరీస్‌కు అధికారికంగా కేటాయించిందని గుర్తుచేశారు. పైగా, గిరిజన ప్రాంతాలలో ఉండే బొగ్గు గనులను నిబంధనల ప్రకారం కేవలం ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, అలాంటప్పుడు ఇప్పుడు కొత్తగా మీరేదో అలాట్ చేసినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాకనూ ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక కేటాయించినట్లు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆర్ యాక్ట రాకముందే ఈ బ్లాకనూ సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక 3, కోయగూడెం బ్లాక 3కు టెండర్ వేశారని అన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పాల్గొని వాటిని దక్కించుకున్నారన్నారు. ఇన్నాళ్లూ సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటిని సింగరేణికే కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తాడిచెర్ల-2 బ్లాకుకు సంబంధించిన అసలు చరిత్రను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ముందుంచారు. 2021 లోనే తాము మైనింగ్ లీజుకు సిద్ధమయ్యామని చెప్తూ సింగరేణి యాజమాన్యం కేంద్రానికి దరఖాస్తు చేసుకుందన్నారు. ఇప్పటికైనా కేంద్రం తన వైఖరి మార్చుకుని, గోదావరి పరిసర ప్రాంతాల్లో ఉన్న కోల్ బ్లాకులను, అలాగే తెలంగాణలోని అన్ని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరారు.

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో ముందడుగు

గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ఆర్టీసీ బస్ స్టేషన్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మరో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నాగర్‌కర్నూల్ నుంచి వనపర్తి వరకు కొత్తగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించి, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని కూడా మంత్రులు ప్రారంభించారు. అనంతరం ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, అక్కడి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఇప్పటివరకు 320 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి, సుమారు రూ.11,371 కోట్ల మేర ప్రయోజనం పొందారని, ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడి, పలువురు ఆత్మహత్యలకు పాల్పడిన దురదృష్టకర పరిస్థితులను రాష్ట్రం చూసిందన్నారు. 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తున్నామని మంత్రి వివరించారు. హైదరాబాద్ నగరంలో కొత్తగా 375 రూట్లలో బస్సులు నడుపుతూ ప్రతిరోజూ అదనంగా 7 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామని,అవసరమున్న ప్రాంతాల్లో మరిన్ని సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తోందని, గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారిని సాధికారత దిశగా నడిపిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ప్రజల ఆకాంక్షల కోసం రాజీనామా చేసి పోరాటం చేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మంత్రులు పిలుపునిచ్చారు. రవాణా శాఖ, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## కారు.. కమలం కలిపిన కాళేశ్వరం

**పబ్లిక్ సైడు ప్రశ్నలు...**
వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు ఇలా ఎందుకు నిలిచిపోయింది?... సమస్యలు ఉంటే పరిష్కారం ఎందుకు చూపడం లేదు?... ఇంతకాలం గడిచినా మరమ్మతులు పూర్తికాకపోవడానికి కారణమేంటి?... ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం కంటే సాగునీరు అందించడం ముఖ్యం కాదా?... ప్రాజెక్టు భవిష్యత్తుపై స్పష్టమైన నిర్ణయం ఎప్పుడు? అనే సందేహాలు రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

**రాజకీయాల పోటీకా...పరిష్కారానికా?**
ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రయత్నిస్తుండగా... బీజేపీ కూడా రైతుల కోణాన్ని ముందుకు తెస్తోంది. కాంగ్రెస్ మాత్రం తన నిర్ణయాలను సమర్థించుకుంటూ ముందుకెళ్తోంది. దీంతో కాళేశ్వరం ఇప్పుడు కేవలం సాగునీటి పథకం మాత్రమే కాదు... రాబోయే ఎన్నికల్లో ప్రధాన చర్చాంశంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు అవసరమైనది రాజకీయ ప్రకటనలు కాదు... స్పష్టమైన కార్యాచరణ. లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలి... సురక్షితమైతే వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి... వేల కోట్ల ప్రజాధనం వృథా కాకూడదు... అన్నదాతకు నీరు అందాలి. ఇదే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్న అభిప్రాయం. మాటల యుద్ధం ఎప్పుడు ముగుస్తుంది... కాళేశ్వరం నీరు పొలాల్లోకి ఎప్పుడు వస్తుంది? అన్నదే ప్రజల అసలు ప్రశ్న.

### ఇండోనేషియాలో ప్రధాని నోట
## కుచ్ కుచ్ హోతా హై
### కృతజ్ఞతలు తెలిపిన దర్శకుడు కరణ్ జోహార్

**ముంబై,జూలై8(సింగిడి):**
భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇండోనేషియా పర్యటనలో చేసిన కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జకార్తాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మోదీ.. బాలీవుడ్ సూపర్ హిట్ చిత్రం 'కుచ్ కుచ్ హోతా హై' లోని టైటిల్ సాంగ్‌ను ప్రస్తావిస్తూ భారత్-ఇండోనేషియా సంబంధాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీనిపై ఆ చిత్ర దర్శకుడు కరణ్ జోహార్ ఆనందం వ్యక్తం చేస్తూ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఇండోనేషియాలో భారతీయ సంస్కృతికి మంచి ఆదరణ ఉందని పేర్కొన్న ప్రధాని మోదీ.. అక్కడ 'కుచ్ కుచ్ హోతా హై' పాట ఎంతో ప్రాచుర్యం పొందిందని చెప్పారు. ఇండోనేషియాలో భారతదేశానికి చెందిన 'కుచ్ కుచ్ హోతా హై' పాట చాలా ప్రాచుర్యం పొందింది. భారత్, ఇండోనేషియా కలిసి ముందుకు సాగినప్పుడు మన ప్రయాణం కేవలం 'కుచ్ కుచ్' దగ్గరే ఆగిపోకుండా 'బహుత్ కుచ్' సాధించే దిశగా సాగాలి' అని వ్యాఖ్యానించారు.మోదీ చేసిన ఈ చమత్కార వ్యాఖ్యలకు సభలో చప్పట్లతో స్వాగతం లభించింది. ప్రధాని మోదీ తన సినిమాను ప్రస్తావించడంపై ప్రముఖ దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. జకార్తాలో మన గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'కుచ్ కుచ్ హోతా హై' సినిమా గురించి మాట్లాడటం ఎంతో ఆనందంగా, గర్వంగా అనిపించింది. ప్రేమకు సరిహద్దులు లేవని, అది అందరికీ అర్థమయ్యే భాష అని ఈ సందర్భం మరోసారి నిరూపించింది. మా సినిమాను, ఆ పాటను గుర్తుచేసినందుకు ధన్యవాదాలు అని ఆయన పేర్కొన్నారు.

### నేడు హైదరాబాద్‌కు
## కేంద్రమంత్రి జెపి నడ్డా

గురువారం ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయలేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ డెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ డెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి శంషాబాద్ ఎయిర్ పోర్టనకు వెళ్లనున్నారు. రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.

### ఆస్ట్రేలియా చేరుకున్న
## ప్రధాని మోదీ..

ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. 'భారత్-ఆస్ట్రేలియా వార్షిక నేతల శిఖరాగ్ర సదస్సు'లో భాగంగా ఇరు దేశాల ప్రధానులు పలు కీలక అంశాలపై చర్చించనున్నారు.ముఖ్యంగా రక్షణ , ప్రాంతీయ భద్రత, వాణిజ్యం వంటి వ్యూహాత్మక రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడంపై ఇరు దేశాల అధినేతలు దృష్టి సారించనున్నారు. వీటితో పాటు క్రిటికల్ మినరల్స్, యురేనియం సరఫరా, స్వచ్ఛ ఇంధనంపై కూడా చర్చలు జరగనున్నాయి. మెల్‌బోర్న్ నగరంలో భారీ ఎత్తున ఏర్పాటు చేయనున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని, అక్కడ నివసిస్తున్న వేలాది మంది ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు.కట్టుదిట్టమైన భద్రత.. ప్రధాని పర్యటనకు ముందు ఆన్‌లైన్ లో వచ్చిన కొన్ని బెదిరింపులు, నిరసనల హెచ్చరికల నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆస్ట్రేలియా భద్రతా విభాగాలు అత్యంత కట్టుదిట్టమైన, నిఘా నీడతో కూడిన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేశాయి.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం Singidi గురువారం 9-7-2026




విద్యార్థులకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలనే..

# లక్ష్యంతోనే ఉచిత బస్సు

### ఎల్ఐసి ఆఫ్ ఇండియా సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ సవరణ రమేష్

## హెలెన్ కెల్లర్స్ దివ్యాంగుల పాఠశాలకు ఉచిత స్కూల్ బస్సును అందజేసిన ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్

**మల్కాజిగిరి, జులై 8(సింగిడి):** బదిరులు, మానసిక వైకల్యం కలిగిన విద్యార్థులకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ ఉచిత బస్సును బహూకరించడం జరిగిందని ఎల్ఐసి ఆఫ్ ఇండియా సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ సరవణ రమేష్ అన్నారు. బుధవారం హెలెన్ కెల్లర్స్ దివ్యాంగుల పాఠశాలకు ఉచిత స్కూల్ కు ఎల్ఐసీ ఆఫ్ ఇండియా గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ (సీఎస్ఆర్) ఉచిత బస్సును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ఐసీ ఆఫ్ ఇండియా సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ సరవణ రమేష్ పాఠశాల యాజమాన్యానికి బస్సు తాళాలను అందజేశారు. అనంతరం పాఠశాలను సందర్శించి, కేజీ నుంచి డిగ్రీ వరకు దివ్యాంగ విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య, శిక్షణ, పునరావాస సేవలు అందిస్తున్న సంస్థ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా హెలెన్ కెల్లర్స్ దివ్యాంగుల పాఠశాల చైర్మన్ పటాన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ ఈ ఉచిత బస్సు వల్ల డే స్కాలర్ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, వారి విద్యాభ్యాసం మరింత సులభతరం అవుతుందని, ఈ సహాయాన్ని అందించిన ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ దివ్యాంగులకు సానుభూతి మాత్రమే కాదు, వారి జీవితాలను మార్చగల అవకాశాలు, చేయూత అందించడం మా సంస్థ లక్ష్యమని, సమాజంలో వారి సాధికారత కోసం ఎల్ఐసీ ఆఫ్ ఇండియా భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రభాత్ కుమార్, సాహూ, మార్కెటింగ్ మేనేజర్ ఎం. ప్రసాదరావు, రీజనల్ మేనేజర్ డి.జె. శ్రీనివాస్ (సీసీ జోన్, హైదరాబాద్), పాఠశాల డైరెక్టర్ ఆరుముగం, ప్రిన్సిపాల్ శశిధర్ రెడ్డి, కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

### తత్వమసి ఆరాధనలో అయ్యప్ప భక్తులు

### ఘనంగా అయ్యప్ప స్వామి 11వ వార్షికోత్సవ వేడుకలు




**జవహర్‌నగర్, జులై 8 (సింగిడి):** పల్లి కట్టు శబరిమలకు కళ్ళుం, ముళ్ళుం, కాలికి మెట్టె స్వామియే అయ్యప్ప అంటూ శరణు ఘోషతో బాలాజీ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం మార్మోగింది. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి 11వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జవహర్ నగర్ పరిధిలోని భక్తులు నాయకులు, బాలాజీ నగర్ లో కొలువైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ 11 వ వార్షికోత్సవ వేడుకలకు స్వామివారి దేవాలయం నిత్య అలంకరణలతో దేదీప్యమానంగా వెలుగొందుతూ కన్నుల పండుగ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి.

**ప్రత్యేక పూజలు హోమాలు:** శ్రీ అయ్యప్ప స్వామి 11వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం తెల్లవారుజాము నుంచి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటగా గణపతి హోమం మొదలు కాగా స్వామివారికి ఘనంగా అభిషేకాలు హోమాలు నిర్వహించారు. విద్యుత్ దీపాల రంగురంగుల అలంకరణలతో అయ్యప్ప దేవాలయం పుష్పాలతో శోభాయామానంగా అలంకరించడంతో భక్తులు భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. ప్రత్యేక భజన బృందం: అయ్యప్ప స్వామి 11వ వార్షికోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా సదాచారి భజన బృందం అయ్యప్ప గానామృతాలతో, అయ్యప్ప నృత్యాలతో అత్యంతం దేవాలయ ప్రాంగణం మారుమోగుతూ గురు స్వామి సదాచారి ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అన్న ప్రసాద వితరణ: అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాల అనంతరం ఆలయానికి విచ్చేసిన అయ్యప్ప స్వామి భక్తులకు కమిటీ సభ్యులు భారీ ఎత్తున అన్నప్రసాద (బిక్ష) వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో జవహర్ నగర్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నామని తెలిపారు. ప్రతి ఏటా ఈ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని కాలనీవాసులు భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, నాయకులు మేకల అయ్యప్ప , దేవేందర్ రెడ్డి, నరిశెట్టి కిరణ్ కుమార్ రెడ్డి, శెట్టి మహేష్ గుప్తా, జమాల్పూర్ నవీన్ కుమార్, కోట్ల చెన్నారెడ్డి, శ్రీమన్నారాయణ, గుండా బిక్షపతి, సింగారం సంతోష్ గౌడ్, సుధాకర్ గౌడ్, పూజారి రాజు, కోట శ్రీనాథ్, సింగన బాల్రాజ్ పటేల్, రెడ్డి శెట్టి పాండురంగం, నరేష్ గురు స్వామి, సిద్దేశ్వర గురుస్వామి, బూడిద వెంకటేష్, బోయిన్పల్లి నరసింహ, శ్రీశైలం గురుస్వామి, రాజశేఖర్ చారి, ప్రత్యేక భజన బృందం సదాచారి గురుస్వామి, రమేష్, మల్కారం రమేష్, పివిఎం బ్రదర్స్, అశోక్ గుప్తా, సూడి మహేందర్, యానం కృష్ణ, సింగారం అనిల్ గౌడ్, కొండలు ముదిరాజ్, భార్గవ్ రామ్, సంతోష్ గౌడ్, మహిళా భక్తులు, కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

### ఆదర్శ గ్రామాపంచాయతీలుగా

# తీర్చిదిద్దండి

### అదనపు కలెక్టర్ ఉమశంకర్



**వికారాబాద్, జూలై 8(సింగిడి):** నూతన ఎన్నికైన సర్పంచ్ లకు, గ్రామకార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ అంశాలను అమలు చేసి సర్పంచులు గ్రామ పంచాయాతీలను తీర్చి దిద్దాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఉమశంకర్ అన్నారు. వికారాబాద్ జిల్లా సర్పంచ్‌ల మరియు పంచాయతీ సెక్రటరీల శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధవారం బంట్వారం, ధారూర్, కొటేపల్లి, మర్పల్లి, మొమిన్ పేట్, వికారాబాద్ మరియు నవాబ్ పేట్ మండలాల యొక్క సర్పంచ్ లు మరియు పంచాయతీ సెక్రటరీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక వీబీ జి రామ్ జి పథకం, సెంట్రల్ ఫైనాన్సియల్ గ్రాంట్స్ యొక్క రూల్స్, ఘన వ్యర్థాల యొక్క నిర్వహణ రూల్స్, 2026, జల సిరి మరియు ఇతర పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ పథకాల గురుంచి చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా ఉమా శంకర్ ప్రసాద్, ఐ ఏ స్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మాట్లాడుతూ అందరు సర్పంచ్ లు మరియు పంచాయతీ సెక్రటరీలు ఈ శిక్షణ లో అన్ని జాగ్రత్తగా విని అన్ని గ్రామాల్లో అమలు పరిచి అన్నిటిని ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని కోరడమైనది మరియు గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ప్రజల భాగస్వామ్యంతో తయారు చేయాలని చెప్పడం జరిగింది. ఈ శిక్షణలో కమీషనర్ పంచాయతీ రాజ్ ఆఫీస్ యొక్క జిల్లా స్పెషల్ ఆఫీసర్ నీరజ రెడ్డి, డి.ఆర్.డి.ఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, ఉమేష్ ఇఇపిర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట బ్యూరో, జూలై 08 (సింగిడి):** జిల్లాలోని అన్ని గురుకులాలలో కామన్ డైట్ మెనూ పాటిస్తూ రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించాలని జిల్లా కలెక్టర్ హైమావతి గురుకుల యాజమాన్యాలను ఆదేశించారు.బుదవారం రోజున సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఆమె మాట్లాడుతూ.. అన్నం, వెజిటేబుల్ బిర్యానీ, ఆలుగడ్డ తమాట, ఫ్రైడ్ గుడ్డు కూర, సాంబారు, పెరుగు లను పరిశీలించారు. వెజిటేబుల్ బిర్యాని నాణ్యత పరిశీలిస్తూ బిర్యానీ నాణ్యత చాలా బాగుందని అభినందించారు. రోజు వారిగా కామన్ డైట్ మెనూ పాటిస్తున్నారా, చేసిన ప్రతి వంటకం రుచిగా ఉంటుందా అనీ ఆరా తీశారు. విద్యార్థుల హాజరు ప్రకారం కూరగాయలు, వంట సరుకులు కొలత ప్రకారం తీసుకోవాలని, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజన ప్రక్రియను ప్రిన్సిపల్ లేదా ఒక ఉపాధ్యాయులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు.వంటగది, డైనింగ్ హాల్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గురుకుల ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ కూడా నీటి నిలువలు ఉండకుండా, దోమలు ఈగలు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పించాలని ప్రిన్సిపల్ తో పాటు ఉపాధ్యాయులను ఆదేశించారు.

## ప్రాథమిక విద్య నుంచే మంచి అలవాట్లు

### ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జులై 8 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 – సూరారం డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలోని "ఆన్ టైం స్కూల్"లో మొక్కల పెంపకం, పచ్చదనంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక విద్య స్థాయి నుంచి విద్యార్థులు మొక్కల పెంపకం పట్ల ఆసక్తిని కలిగి ఉండాలని, మొక్కల పెంప కం ద్వారానే వాతావరణ సమతుల్యత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉదయ్ కిరణ్, ప్రిన్సిపల్ పద్మ కుమారి, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కోలా శ్రీకాంత్, సిద్ధిక్, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, యోగ మల్లేష్ పాల్గొన్నారు.

## వై.ఎస్.రాజశేఖర్ రెడ్డికి ప్రకాష్ రెడ్డి నివాళులు



**నాచారం, జూలై 8 (సింగిడి):** నాచారం చౌరస్తాలో ఉన్న మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా విగ్రహానికి తెలంగాణ పీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు వి.ఎస్. ప్రకాష్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వి.ఎస్. ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి, రామ్ రెడ్డి, రమేష్ గౌడ్, అశ్వత్థామ రెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ యాదవ్, నర్సింగ్ రావు, సునీల్ రెడ్డి, షరఫుద్దీన్, నరేష్, రేవంత్, బాలు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, షాహిద్, పాషా, కావేరి, అశోక్, తర్రి, రాజశేఖర్, ఉమా, యాసీమ్, అంజుమ్, మమత పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాకు ఎయిడ్స్ నివారణ, నియంత్రణ చికిత్సలో జాతీయ స్థాయి గుర్తింపు



**వికారాబాద్, జూలై 8(సింగిడి):** వికారాబాద్ జిల్లా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఎన్ ఏ సీ వో నిర్దేశించిన మార్గదర్శకాలను విజయ వంతంగా సాధించి జాతీయస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలకు అందజేసే సాక్ష్యం సర్టిఫికెట్ ను పొందడం జరిగినది. ఎయిడ్స్ రోగుల గుర్తింపు, చికిత్స, నియంత్రణలో వికారాబాద్ వైద్య ఆరోగ్యశాఖ ఉత్తమ పనితీరు కనబరిచి దేశవ్యాప్తంగా కేవలం 70 జిల్లాలు మాత్రమే భారత ప్రభుత్వ, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన మార్గదర్శకాల లక్ష్యాల మేరకు పనిచేశాయని అందులో మన వికారాబాద్ జిల్లా ఉండడం జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మార్గదర్శకత్వంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే సుధాకర్ లాల్ మరియు వైద్య సిబ్బంది కృషి వలన నిర్దేశించిన లక్ష్యాలను సాధించి సక్ష్యం సర్టిఫికెట్ పొందడం జరిగిందని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలలో భాగంగా మన జిల్లాలో హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తుల్లో కనీసం 95 శాతం మందికి తమ హెచ్ఐవి స్థితి తెలిసి ఉండడం ఇందులో హెచ్ఐవితో జీవిస్తున్న వారిని 4536 మందిని గుర్తించడం జరిగింది. హెచ్ఐవి నిర్ధారణ అయిన వారందరికీ హెచ్ఐవి నియంత్రణ కోసం అందజేసే యాంటీ రెట్రో వైరల్ థెరపీ చికిత్స అందించడం జరిగింది. ఈ లక్ష్యం సాధించడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ఏ ఆర్ టీ పరీక్ష మరియు చికిత్స కేంద్రాలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రముఖ పాత్ర పోషించడం జరిగింది. హెచ్ఐవిని ముందస్తుగా గుర్తించడం, హెచ్ఐవి నిర్ధారణ అయిన వెంటనే టెస్ట్ అండ్ ట్రీట్ విధానంలో యాంటీ రిట్రో వైరల్ చికిత్స ప్రారంభించడం , చికిత్స నిరంతరం కొనసాగించేలా కౌన్సిలింగ్, ఫాలో అప్ సేవలు అందించడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించడం జరిగినది. హెచ్ఐవి తో జీవిస్తున్న ప్రతి వ్యక్తి క్రమం తప్పకుండా ఏఆర్టీ మందులు తీసుకోవడం ద్వారా వైరల్ లోడ్ గణనీయంగా తగ్గి ఆరోగ్యవంతమైన జీవితం గడపడంతో పాటు ఇతరులకు ఈ వ్యాధి సంక్రమణ కూడా తగ్గుతుంది. పై లక్ష్యాలను సాధించడంలో వికారాబాద్ జిల్లా విశేషంగా కృషి చేయడం వలన జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ప్రజలు హెచ్ఐవి పై ఉన్న అపోహలు , భయాలు మరియు వివక్షను విడనాడి వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఐసిటిసి పరీక్షా కేంద్రంలో ఉచితంగా పరీక్షలు చేయించుకుని వెంటనే చికిత్స ప్రారంభించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చేస్తున్న కృషికి ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కోరారు.

# గ్రామీణాభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి బ్యూరో, జూలై 8 (సింగిడి):** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి పనిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏపీఎంలు, ఏపీవోలు, ఎంపీఓలు, డీపీఎంలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టరేట్ నుండి వీసీ ద్వారా వివో భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు, పాఠశాల మరుగుదొడ్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్, వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు. వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎస్టిమేషన్ జనరేట్ చేయాలన్నారు. అలాగే వివో భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేసి, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ సోక్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వంటి పనులను కూడా వేగవంతం చేసి గ్రామాల్లో పారిశుద్ధ్యం, భూగర్భ జలాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రతి వారం కనీసం రెండుసార్లు తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, రూఫ్ లీకేజీలు, మరుగుదొడ్లు, స్టోరేజ్ రూములు, విద్యుత్ సౌకర్యాలు తదితర మౌలిక వసతులను పరిశీలించి లోపాలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎమండల స్థాయి అధికారులందరితో ఎంపీడీవోలు క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ అన్ని అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ఏడు మండలాల్లో ప్రతిపాదిత 33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించాలని, అలాగే బీఎస్ఎన్ఎల్ టవర్లు, వివో భవనాల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి ప్రతిపాదనలు పంపాలని ఆయా తహసీల్దార్లకు సూచించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డీఆర్‌డీఓ జ్యోతి, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి, డీపీఓ మల్లారెడ్డి, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలరాజ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

### • ఎమ్మెల్యే కాలె యాదయ్య



**వికారాబాద్, జూలై 8 (సింగిడి):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. పది వేల రూపాయల అప్పులభించాలంటే పదిరకాల వేడుకొళ్ళు ఉంటాయాని ఈ నేపథ్యంలో ఆపదలో ఆదుకోవడం కోసం అత్యవసర పరిస్థితుల్లో ఆదుకునే సహాయ నిధి పేదలకు వరమన్నారు. బుధవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కేంద్రంలో లబ్దిదారులకు సీ ఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మొత్తం 22 మంది లబ్ధిదారులకు రూ.10,32,500 విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేద మరియు ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం పారదర్శకంగా అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

Editorial

## కాళేశ్వరం కథ కంచికి చేరేదెలా ?

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎడతెగని పంచాయితీతో నష్టపోతున్నది రాష్ట్రప్రజలే. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య పంచాయితీ కారణంగా నీటిని కోల్పోతున్నాం. ఉన్న ప్రాజెక్టును ఉపయోగించుకునేలా చేసుకుని ముందుకు సాగడమే ఉత్తమం. అంతే తప్ప మళ్లీ తుమ్మడిహట్టి వద్ద కొత్త ప్రాజెక్ట్ అంటూ ప్రజాధనం వృధాచేయడం ఎంతమాత్రం సరికాదు. మేడిగడ్డ రిజర్వాయర్‌ను బాగు చేసుకోవడం, నీటిని వాడుకోవడం మినహా మరో గత్యంతరం లేదు. నిజానికి ఇక్కడ ప్రాజెక్ట్ నిర్మాణం కన్నా మించి ఖర్చు చేశారన్నది వాదన. అందుకు సంబంధించి మాత్రమే విచారణ సాగాలి. నిధులు దుర్వినియోగం జరిగితే నిలదీయాలి. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు ముందుకు సాగాలి. దీన్ని ఇంకా తవ్వుతూ పోవడం వల్ల ఉపయోగం ఉండదన్నది గత రెండున్నరేళ్లుగా చూస్తున్నాం. నది తప్పు అంటే ..నీది తప్పు అంటూ ఇరు పార్టీల నేతలు పరస్పరం విమర్శించుకుంటూ.. ఇది వారిద్దరి గొడవగా మార్చారు. ఇది ప్రజల సమస్య. తెలంగాణ ప్రజల సమస్య. ఖర్చు పెట్టిన డబ్బుకు న్యాయం చేయడం ముఖ్యం. అలాగే అవినీతి జరిగితే దానిపై పోరాడాలి. రెండున్నరేళ్లు గడిచినా ఇంచుమందం కూడా చర్య తీసుకోలేదు. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఉపయోగించుకునేందుకు ఏంచేస్తే మంచిదో అదే చేయాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలతో కాలం వృధా చేయరాదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ విసిరినా ఆయన సమాధానం చెప్పడని తేలిపోయింది. అసెంబ్లీలో గతంలోనూ చర్చ సాగింది. మరిన్ని చర్చలు చేయాలనుకోవడం సరికాదు. చర్చ కేవలం అవినీతిపైనే జరగాలి. కాళేశ్వరంలో ఎంతమేర అవినీతి జరిగిందన్నదే ముఖ్యం. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా, రావడానికి కెసిఆర్ సిద్ధంగా లేరు. ఇదీ జరగమెరిగిన సత్యం. కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ అన్నది, అవినీతిపైనే సాగితే మంచిది. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ల బాధ్యతను చేపట్టాలి. అలా చేసినా ఉపయోగామా లేదా అన్నది ఆలోచన చేయాలి. లక్షకోట్లను ఖర్చు చేశారు కనుక దానితో నీటిని ఉపయోగిం చుకునే శక్తి ఉంటుందా లేద అన్నది నిపుణులతో చర్చించాలి. కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయకపోవడం వల్లే అది నిరుపయోగంగా మారింది. ప్రస్తుతానికి బ్యారేజీల్లో నీళ్లు నింపి ఎత్తిపోయాలని నిపుణుల కమిటీ చెప్పిందంటున్న సిఎం రేవంత్, దానిని ఎలా వయబుల్ చేస్తారో ప్రజలకు తెలియ చేయాలి. అంతే తప్ప మళ్లీ తుమ్మడిహట్టి అంటూ ప్రజలను మరోమారు ప్రాజెక్టుల పేరుతో ముంచరాదు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా కాంగ్రెస్ చిత్తశుద్ధిని చాటుకోవాలి.

కాళేశ్వరంలో ఒకవేళ బలవంతంగా నీళ్లు నింపితే బ్యారేజీలు పూర్తిగా కూలిపోతాయని అంటున్నారు. భద్రాచలం నగరం మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అది నిజమే అయితే న ఇపుణుల కమిటీ నివేదికలను బయట పెట్టాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్క నీరు తీసుకోకుండానే.. తాము అధికారంలోకి వచ్చాక వేల కోట్ల అప్పులు కట్టాల్సి వచ్చిందని సిఎం రేవంత్ అంటున్నారు. ఇదే సందర్భంలో అప్పులను తగ్గించుకోవడం, ఉచిత పథకాలను సమీక్షించడం కూడా చేయాలి. అదేపనిగా అప్పులు చేస్తూ పోతే రాష్ట్రం భరించే శక్తి కోల్పోతుందని గుర్తించాలి. నిపుణుల కంటే ఎవరు మంచి సలహాలు ఇచ్చినా తీసుకుంటామని చెబుతున్న రేవంత్ రెడ్డి ముందుగా ఆ పని చేయాలి. ఇప్పటికే ఎల్‌నినో వల్ల వర్షాలు వెనక్కి పోయాయి. గోదావరిలో ఇప్పుడే కొద్దిగా న ఈరు వస్తోంది. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు నీరు వస్తోంది. దీనిని ఒడిసి పట్టుకుని చెరువులు, ప్రాజెక్టులు నింపుకుంటేనే రైతులకు నీరు అందుతుంది. తాగునీటికి పరిష్కారం దక్కుతుంది. కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదు. ప్రజా సొమ్ము గోదారి పాలు కాకుండా కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగ ఆనడచుకోవాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ఇంకా చర్చించడం వల్ల లాభం లేదు. నిత్యం అదే విషయం ప్రస్తావించకుండా ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. రూ. 38 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును రూ. లక్ష కోట్లకు పెంచారని సీఎం రేవంత్ విమర్శించారు. నివేదిక మారినా ఆయకట్టు ఏ మాత్రం మారలేదన్నారు. ప్రాజెక్టుపై కొన్ని అపోహలను ప్రతిపక్షం సృష్టించిందని, అవి తప్పని అన్ని ఆధారాలతో సహా చూపించామన్నారు.

ఈ మేరకు కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నివేదికను ప్రజల ముందుంచామని రేవంత్ పేర్కొన్నారు. అదే నిజమయితే ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై పోరాడాలి. నిధులు ఎక్కడ దారి మళ్లాయో గుర్తించాలి. తుమ్మిడి హెట్టి ద్వారా తాగు, సాగునీరు, పరిశ్రమల కు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పడం ఇప్పుడు సాధ్యం అయ్యే పనికాదు. తుమ్మడి హట్టికి మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయని అభ్యంతరాలు వచ్చాయి కనుకనే మహారాష్ట్ర దీనికి అంగీకరించలేదు. విభజనకు ముందే ఈ పనిచేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయింది. ఏది ఏమైనా అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ అబద్దాలతో మభ్య పెట్టడం ద్వారా ప్రజాధనాన్ని వృధా చేయరాదు. కాళేశ్వరానికి ఇక ఒ మంచి ముగింపు తీసుకుని రావడం ఉత్తమం.

## భారతదేశంలో హరితవిప్లవం... ఆర్థికవ్యవస్థపై దాని ప్రభావం



1960 సంవత్సరంలో భారత దేశ వ్యవసాయ రంగంలో నూతన వ్యవసాయ పద్ధతులు అమలు చేయడం ద్వారా ప్రభుత్వం హరిత విప్లవానికి నాంది పలికింది. ఈ నూతన పద్ధతి 1960 మరియు 1961 వ సంవత్సరంలో ఒక పైలట్ ప్రాజెక్టు రూపంలో దేశంలోని ఏడు జిల్లాలలో ప్రవేశపెట్టారు. ఈ నూతన వ్యవసాయ పద్ధతి సాంద్ర వ్యవసాయ అభివృద్ధి పథకం ఐఏడీపీ గా పిలవబడింది. ఆ తర్వాత కాలంలో అయ్యే డిపి దేశంలోని 114 జిల్లాల్లో అమలు చేయడం జరిగింది .

భారతదేశ దేశ వ్యవసాయం: 1960 వ సంవత్సరపు మధ్య భాగంలో ప్రపంచ వ్యవసాయాలు ఒక గొప్ప మార్పును చవిచూశాయి. మెక్సికోకు చెందిన ప్రొఫెసర్ నార్మల్ బోర్లాగ్ అతని అనుచరులు అభివృద్ధి చేసిన అధిక దిగుబడి నిచ్చే వంగడాలు హై హీల్డింగ్ వెరైటీ సీడ్స్ ను ప్రపంచంలోని అనేక దేశాలు ఉపయోగించాయి . హై హీల్డింగ్ వెరైటీ సీడ్స్ ఉపయోగం వల్ల మెక్సికోలో 1965 వ సంవత్సరంలో గోధుమ పంట దిగుబడి 5000 నుండి 6000 కిలో గ్రాములకు పెరిగింది. అదేవిధంగా పెరుగుదల తైవాన్ దేశంలో కూడా సాధ్యపడింది. హై హీల్డింగ్ వెరైటీ విత్తనాలు వరి గోధుమ పంటలలో అధిక దిగుబడి కి కారణాలయ్యాయి. వ్యవసాయ రంగంలో ఏర్పడే ఈ విధమైన అద్భుతమైన పెరుగుదల హరిత విప్లవంగా పిలవబడింది. అధిక దిగుబడినిచ్చే వంగడ విత్తనాల ఉపయోగతకు తగినంత నీరు ఎరువులు కీటక నివారణ రసాయనాలు అవసరమవుతాయి. కాబట్టి నిశ్చితమైన నీటిపారుదల వసతి రసాయనక ఎరువుల వాడకంతో పాటు అధిక దిగుబడినిచ్చే వంగడాలతో సేద్యం చేసి ఎక్కువ దిగుబడులను సాధించడాన్నే హరిత విప్లవం అంటారు.

భారతదేశంలో హరిత విప్లవం: భారతదేశంలో హరిత విప్లవం 1966 సంవత్సరం ఖరీఫ్ రుతువు నుండి దేశంలో హరిత విప్లవాన్ని మొదటిసారిగా అమలు పరచడం ప్రారంభించారు. హరిత విప్లవాన్ని వ్యవసాయ అభివృద్ధికి అవలంబించే ఒక నూతన వ్యూహంగా రూపొందించారు. హరిత విప్లవం క్రమబద్ధమైన



కావలసినంత సాగునీరు రసాయనిక ఎరువులు క్రిమి కీటకాలను సంహరించే మందులు అధిక దిగుబడించే విత్తనాలతో కూడిన ఒక ప్రత్యేక ప్యాకేజీ ప్రారంభంలో హరిత విప్లవం భారతదేశంలో మొత్తం 1.89 మిలియన్ హెక్టాలలో ప్రవేశ పెట్టడం జరిగింది. 1998 మరియు 1999 నాటికి అధిక దిగుబడినిచ్చే సాగులో ఉన్న మొత్తం భూమి 78.4 మిలియన్ హెక్టార్లు.

దేశ ఆర్థిక వ్యవస్థపై హరిత విప్లవ ప్రభావం: అధిక దిగుబడినిచ్చే వంగడాల వల్ల సాంకేతిక విధానాన్ని అవలంబించడం ద్వారా మన దేశ వ్యవసాయ రంగం దిగుమతులు గణనీయమైన పెరుగుదల సాధించింది. గోధుమ ఉత్పత్తి 1969 సంవత్సరంలో 11.1 మిలియన్ టన్నులు అంటే 2008 మరియు 2009 నాటికి 80.86 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగినప్పటికీ ముతకధాన్యాలు పప్పు దినుసులు వాణిజ్య పంటలపై అంతగా ప్రభావం చూపలేదు. ఈ విప్లవ కేవలం వరి గోధుమ జొన్నలు బజ్ర మొక్కజొన్నలకే పరిమితమైంది. ఈ విధంగా ఆహార ధాన్యాల ఉత్పత్తిని నరసన హరితవిప్లవం చెప్పుకోదగ్గ రీతిలో ప్రభావం చేయలేదని విషయాన్ని గమనించాలి.

ఉద్యోగిత: హరిత విప్లవం వల్ల వివిధ రకాల పంటలను సాగు చేసే భూమి ఆహార ధాన్యాల ఉత్పత్తి వ్యవసాయ ఉత్పాదకతలో గణనీయమైన పెరుగుదలకు హరిత విప్లవం తోడ్పడింది. హరిత విప్లవం వ్యవసాయ రంగంలో బహుళ పంటలను ప్రోత్సహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలను విస్తరింపజేసింది. అధిక శ్రమ సాంద్రతతో కూడుకున్న పంటలైన వరి చెరుకు బంగాళదుంపలు కూరగాయలు పండ్ల తోటలు వంటివి ఉద్యోగ కల్పనకు తోడ్పడ్డాయి.

ఆదాయాల్లో పెరుగుదల: హరిత విప్లవం ప్రభావంతో కేరళ మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు గుజరాత్ హర్యానా పంజాబ్ హిమాచల్ ప్రదేశ్ తెలంగాణ వంటి రాష్ట్రాల్లో వ్యవసాయ రంగంలో ఆదాయాలు పెరగడానికి హరిత విప్లవం మంచి అవకాశాలను కల్పించిందని పేర్కొనవచ్చు. హరిత విప్లవం పొలాలలోని పంటలను నాణ్యత పరంగా క్రమబద్ధీకరించడం మధ్యలో దళారీల ప్రమేయం లేకుండా నేరుగా కార్పొరేట్ రిటైల్ వ్యాపారస్తులకు అమ్ముకోవడం ఆధునిక సాంకేతిక పరమైన సామాన్య పద్ధతుల్లో తమ ఉత్పత్తులను పెంచుకోవడం గ్రేడింగ్ చేయడం లాంటి అవకాశాలను కల్పిస్తుంది. ఈ విధంగా హరిత విప్లవం భారతదేశంలో లాంటి పెద్ద దేశానికి అన్నపూర్ణ అయిన భారత్ కు ఇదొక గొప్ప వరమనే చెప్పాలి.



పందిరి శ్రీనివాసులు. ఎంఏ (జాగ్రఫీ), బీఈడీ, ఎంసీజే (జర్నలిజం), పీజీ డీసీజే ( జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.

# గోదావరి తీరాన 'దక్షిణకాశి' వైభవం

## 2027 పుష్కరాల సవాళ్లు – సన్నద్ధత

### కేసీఆర్ స్వర్ణకంకణ మొక్కుల నుంచి రేవంత్ సర్కార్ మాస్టర్ ప్లాన్ దాకా: ధర్మపురి పుష్కర ప్రస్థానం

గోదావరి పుష్కరాలు అనగానే సాధారణంగా అందరి మదిలోనూ మెదిలే మొదటి పేరు రాజమహేంద్రవరం. అయితే, అంతటి ప్రాచీన పౌరాణిక వైభవం, చారిత్రక నేపథ్యం ఉన్న గోదావరి నదీ తీర సంస్కృతి కేవలం ఆంధ్ర ప్రాంతానికే పరిమితం కాలేదు. సహస్రాబ్దాల ఆధ్యాత్మిక వారసత్వాన్ని తన గర్భంలో దాచుకున్న తెలంగాణలోని గోదావరి తీర క్షేత్రాలు కూడా పుష్కరాల సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన, సమానమైన ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి. ఈ సుదీర్ఘ నదీ పరివాహక ప్రాంతంలో 'దక్షిణకాశి'గా, వైష్ణవ–శైవ సంప్రదాయాల సంగమ క్షేత్రంగా విరాజిల్లుతున్న జగత్ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి. జగజ్జనకుడు బ్రహ్మదేవుడు, లక్ష్మీసమేతుడైన నరసింహస్వామి, యమధర్మరాజు, శివుడు ఒకేచోట కొలువై ఉన్న త్రిమూర్తి సాన్నిధ్యవైభవం, వేదపారాయణ సంప్రదాయాలు కలగలిసిన ధర్మపురి క్షేత్రానికి గోదావరి పుష్కరాల చరిత్రలో ఒక ప్రత్యేకమైన, అద్వితీయమైన స్థానం ఉంది.



ధర్మపురి పుష్కరాల ఆధునిక చరిత్రను పరిశీలిస్తే 2003 జూలై 30 నుంచి ఆగస్టు 10 వరకు జరిగిన ఉత్సవాలు ఒక మైలురాయిగా నిలిచాయి. ఆ సమయంలో ధర్మపురి శ్రీమఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి పర్యవేక్షణలో గోదావరి నదీ తీరాన అత్యంత వైభవంగా నిర్వహించిన 'శతచండీ సహిత ఋగ్వేద సంహితా యాగం' ఆధ్యాత్మిక లోకాన్ని ఎంతగానో ఆకర్షించింది. విశేషమేమిటంటే, అప్పట్లో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని అగ్రభాగాన నిలిచి నడిపిస్తున్న అప్పటి టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ యాగానికి రాజకీయాలకతీతంగా పూర్తి అండదండలు అందించారు. పార్టీ నిధుల నుండి లక్షలాది రూపాయల విరాళాన్ని సమకూర్చడమే కాకుండా, పుష్కరాల తొలి రోజే సతీసమేతంగా ధర్మపురి ఘాట్‌లో పవిత్ర స్నానమాచరించారు. ఆ సమయంలో ఆయన "ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలి" అని గోదావరి తల్లికి మొక్కుకోవడం, ఆ తర్వాతి కాలంలో అది సాకారం కావడం గమనార్హం.

కాలక్రమంలో ఉద్యమం ఫలించి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత, తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ తన పూర్వ సంకల్పాన్ని మరువలేదు. సరిగ్గా 12 ఏళ్లకు, అంటే 2015 జూలై 14 నుంచి 25 వరకు జరిగిన 'గోదావరి మహా పుష్కరాల' (ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే బృహత్తర సంప్రదాయం) సందర్భంగా ఆయన ధర్మపురి క్షేత్రాన్ని ఎంచుకుని ప్రారంభ స్నాన సంకల్పం చేయడం విశేషం. గోదావరి తల్లికి కృతజ్ఞతగా సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, నాడు తాము మొక్కుకున్న మొక్కుబడి కింద ఒక అద్భుతమైన స్వర్ణకంకణాన్ని తయారు చేయించి తెచ్చారు. ఆ స్వర్ణకంకణాన్ని దేవస్థాన ఆస్థాన వేదపండితుని హస్తానికి స్వయంగా తొడిగి తన భక్తిని చాటుకున్నారు. ఆ సమయంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌గా ఉన్న కొప్పుల ఈశ్వర్ చొరవతో ధర్మపురి రూపురేఖలు మార్చడానికి భారీగా నిధులు మంజూరయ్యాయి. స్నానఘట్టాల విస్తరణ, రహదారుల వెడల్పు, తాత్కాలిక వసతులు, పారిశుద్ధ్య ఏర్పాట్లు ముమ్మరంగా సాగాయి. అయితే, భక్తుల సంఖ్య అంచనాలను మించిపోవడంతో 2015 మహా పుష్కరాలు పాలకులకు, అధికారులకు ఒక పెద్ద పరీక్షగా మారాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలోని వివిధ గోదావరి ఘాట్లకు దాదాపు ఐదు కోట్లకు పైగా భక్తులు తరలిరాగా, అందులో అత్యధిక శాతం మంది ధర్మపురి క్షేత్రానికే పోటెత్తారు. ఫలితంగా ధర్మపురి పరిసర ప్రాంతాలలో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోయింది. ఎంతలా అంటే, అప్పటి మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఈటెల రాజేందర్ వంటి ప్రముఖులే సాధారణ ప్రజలతో పాటు గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుపోవాల్సి వచ్చింది. ఈ సంఘటనలు భవిష్యత్తులో రాబోయే పుష్కరాల కోసం తాత్కాలిక ఏర్పాట్లు సరిపోవని, శాశ్వత మౌలిక వసతుల కల్పన, కఠినమైన ట్రాఫిక్ నియంత్రణ ప్రణాళికలు ఎంత అత్యవసరమో స్పష్టమైన పాఠాలను నేర్పాయి.

ఈ గత అనుభవాలు, సవాళ్ల నేపథ్యంలో గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు అత్యంత వైభవంగా జరగబోయే రాబోయే గోదావరి పుష్కరాల కోసం ఇప్పటి నుంచే కసరత్తులు ప్రారంభం కావడం శుభపరిణామం. ప్రస్తుత జగిత్యాల జిల్లా పరిధిలోని ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గతంలో ఎదురైన రద్దీ సమస్యలను అధిగమించేందుకు ముందస్తు ప్రణాళికలతో ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి నివేదించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, అందులో మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను కీలక సభ్యునిగా నియమించింది. దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి, దేవాదాయ కమిషనర్, ఆలయ స్థపతి, ఆగమ సలహాదారులు, జిల్లా కలెక్టర్‌తో కూడిన అధికారుల బృందం ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలనలు జరిపి, ఘాట్ల విస్తరణ, శాశ్వత పార్కింగ్ స్థలాల గుర్తింపు, తాగునీరు, అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపై నివేదికలను సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ధర్మపురినే కాకుండా, బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న యావత్ గోదావరి పరివాహక ప్రాంతాన్ని ఒకే మాలగా అనుసంధానిస్తూ సమగ్ర ఆధ్యాత్మిక పర్యాటక కారిడార్‌గా మార్చాలని సంకల్పించింది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా బాసర జ్ఞానసరస్వతి ఆలయాన్ని, కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రాన్ని సందర్శించి పనులను సమీక్షించారు. శనివారం ధర్మపురి సమీపంలోని గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం కూడా ఈ వ్యూహాత్మక అభివృద్ధిలో భాగమేనని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే, బాసర, కాళేశ్వరం, భద్రాచలం క్షేత్రాలకు అందుతున్న ప్రచారం, నిధుల ప్రకటనల జోరుతో పోలిస్తే, ధర్మపురి క్షేత్రానికి సంబంధించి ఇంకా నిర్దిష్టమైన మాస్టర్ ప్లాన్, కేటాయించే నిధుల అధికారిక వివరాలు పూర్తిస్థాయిలో బహిర్గతం కాకపోవడం స్థానిక భక్తులు, ఆలయాభిమానులలో కొంత ఆందోళనను, అసంతృప్తిని కలిగిస్తోంది. 'దక్షిణకాశి' అనే సముచిత గౌరవానికి తగ్గట్టుగా ధర్మపురిలో నదీ తీర రక్షణ గోడలు (రిటైనింగ్ వాల్స్), శాశ్వత భక్త నివాస సముదాయాలు, ఆధునిక శ్మశాన వాటికలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి పటిష్టమైన పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభం కావాలని క్షేత్రవాసులు కోరుతున్నారు.

నిజానికి, గోదావరి పుష్కరాలు అనేవి కేవలం పన్నెండు రోజుల పాటు జరిగే ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదు. అవి ఆయా ప్రాంతాల సాంస్కృతిక వైభవాన్ని చాటడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, పర్యాటక రంగాన్ని విస్తరించడానికి మరియు వందలాది మందికి ఉపాధి కల్పించడానికి లభించే ఒక అద్భుతమైన సువర్ణావకాశం. గతకాలపు లోపాలను అధిగమిస్తూ, రాబోయే కాలపు భక్తుల రద్దీ అంచనాలకు తగినట్లుగా ముందస్తు వ్యూహాలతో అడుగులు వేయాల్సి ఉంది. ప్రభుత్వం, దేవాదాయ శాఖ, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భక్తజనం సమన్వయంతో కదిలి, ధర్మపురిని ఒక అంతర్జాతీయ స్థాయి యాత్రా కేంద్రంగా తీర్చిదిద్దగలిగితే, రాబోయే 2027 గోదావరి పుష్కరాలు తెలంగాణ నూతన చరిత్రలో పవిత్రమైన, శాశ్వతమైన విజయ అధ్యాయంగా నిలిచిపోవడం ఖాయం.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494

## స్మార్ట్‌ఫోన్ వెనుక దాగున్న సామాజిక విపత్తు!

నేటి ఆధునిక ప్రపంచంలో స్మార్ట్‌ఫోన్ అనేది మనిషి జీవితంలో ఒక భాగం కాదు... అదే ఒక జీవితం అయిపోయింది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరి చేతుల్లోనూ అవే దర్శనమిస్తున్నాయి అనుకోవచ్చు. సాంకేతికత పెరిగి ప్రపంచం మన అరచేతిలోకి రావడం మంచిదే అయినప్పటికీ, అదే సాంకేతికత నేడు అనేక కుటుంబాల్లో చిచ్చు పెడుతోంది. సోషల్ మీడియా వ్యామోహం, ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనాలు, లోన్ యాప్‌ల వేధింపులు, చిన్నారుల్లో పెరుగుతున్న మానసిక రుగ్మతలు, వైవాహిక బంధాల విచ్ఛిన్నం... ఇలా ఒకటేమిటి, ఫోన్ వల్ల సమాజంలో జరుగుతున్న అనర్థాలు ఇన్నీ అన్నీ కావు. వర్చువల్ ప్రపంచంలో వేలమంది స్నేహితులను వెతుక్కుంటున్న నేటి తరం, కళ్లెదుటే ఉన్న కన్నవారిని, కట్టుకున్నవారిని పలకరించడమే మరిచిపోతోంది. ఈ 'డిజిటల్ మత్తు' మనుషుల మధ్య ప్రత్యక్ష బంధాలను, భావోద్వేగాలను దూరం చేస్తూ ఒంటరితనాన్ని పెంచుతోంది. సమాచార విప్లవంగా భావించిన ఈ పరికరం, నేడు సైబర్ నేరాలకు, సామాజిక విచ్ఛిన్నానికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ఇప్పటికైనా ఈ మాయా ప్రపంచం నుండి బయటపడి, సాంకేతికతను పరిమితిలోనే వాడకపోతే... భవిష్యత్తు తరం కేవలం యంత్రాలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

**లోన్ యాప్‌ల ఊబి... యువత బలవన్మరణాలు**

ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్ద మహమ్మారి 'ఆన్‌లైన్ లోన్ యాప్‌లు', 'బెట్టింగ్ యాప్‌లు'. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీ యమైన ప్రకటనలను చూసి, ఈజీగా డబ్బులు సంపాదించవచ్చనే మోజులో యువత బెట్టింగులకు అలవాటు పడుతోంది. అందుకోసం ఈజీగా లోన్లు ఇచ్చే యాప్‌లను ఆశ్రయిస్తున్నారు.

**బ్లాక్‌మెయిలింగ్ సంస్కృతి:**

లోన్ తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించే సమయంలో ఒక రోజు ఆలస్యమైనా, సదరు యాప్ నిర్వాహకులు దిగజారి ప్రవర్తిస్తున్నారు. బాధితుల ఫోన్లలోని కాంటాక్ట్స్, గ్యాలరీలను హ్యాక్ చేసి, వారి మార్ఫింగ్ ఫోటోలను బంధువులకు, సోషల్ మీడియాలో షేర్ చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. ఈ అవమానాన్ని తట్టుకోలేక, పరువు పోతుందనే భయంతో ఎంతో మంది యువతీ యువకులు క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కన్నవారికి కడుపుకోత మిగులుస్తున్నారు.

**'స్క్రీన్ టైం' శాపం:**

చిన్నారుల భవిష్యత్తు అంధకారం చిన్న పిల్లలు అన్నం తినకుండా మారం చేస్తేనో, లేదా వారు అల్లరి చేయకుండా ఉండాలనో తల్లిదండ్రులు చేతిలో ఫోన్ పెట్టడం నేడు సర్వసాధారణం అయిపోయింది. కానీ, ఇది ఆ పిల్లల భవిష్యత్తును ఎంతలా నాశనం చేస్తుందో గమనించడం లేదు. గంటల తరబడి స్క్రీన్ చూడటం వల్ల చిన్న వయసులోనే పిల్లల కంటి చూపు మందగిస్తోంది. రేడియేషన్ ప్రభావం వల్ల మెదడు ఎదుగుదల దెబ్బతింటోందని నిపుణులు చెబుతున్నారు.

**మరి పరిష్కారం ఏమిటి?**

స్మార్ట్‌ఫోన్ అనేది ఒక అద్భుతమైన సాధనం, కానీ దాన్ని వాడే విధానంలోనే మార్పు రావాలి. పిల్లల చేతికి ఫోన్ ఇచ్చేటప్పుడు 'పేరెంటల్ లాక్' ఫీచర్లను వాడాలి. వారు ఏం చూస్తున్నారో గమనించాలి. పిల్లలకు ఫోన్ కంటే ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. ఆన్‌లైన్ లోన్ యాప్‌ల ఉచ్చులో పడకుండా యువతకు కళాశాలలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా అవగాహన కల్పించాలి. ఏదైనా సమస్య వస్తే పోలీసులను (సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్లను) ఆశ్రయించాలే తప్ప ఆత్మహత్యలు పరిష్కారం కాదని గుర్తించాలి. రోజులో కొంత సమయం ఫోన్లను పూర్తిగా పక్కన పెట్టే అలవాటును ప్రతి కుటుంబం అలవర్చుకోవాలి.

–డి. సాయినాథ్ రెడ్డి
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ,
చరవాణి : 6305584064

సింగిడి
Singidi
గురువారం
9-7-2026

# శభాష్ కౌన్సిలర్ సాబ్..

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఫిరోజ్ సేవలు...

### "సర్" పై అవగాహన కల్పిస్తూ ఓటర్లకు అందుబాటులో....



**జమ్మికుంట, జులై 8 (సింగిడి) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ ఎంఏ ఫెరోజ్ నిస్వార్ధంగా పట్టణ ప్రజలకు తన సేవలను అందిస్తున్నారు. కౌన్సిలర్ గా గెలిచినప్పటి నుంచి వార్డు అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలను ఆయన అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల సర్ అప్లికేషన్ ఫారాలను నింపడంలో ఓటర్లు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన ఫిరోజ్ తన ఇంటి వద్ద సర్ హెల్ప్ డెస్క్ ను ప్రారంభించారు. తన వార్డు ప్రజలే కాకుండా పట్టణ పరిధిలోని ఏ ఓటర్ అయినా సరే వచ్చి తన సర్ అప్లికేషన్ ఫామ్ ను నింపాలని కోరాగా 2002 ఓటర్ లిస్ట్ తీసుకొని వారి యొక్క సర్ ఫారంలను నింపుతూ వారికి అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నారు. ఒకవైపు కాలనీలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ మరోవైపు పూర్తి సమయాన్ని సర్ కార్యక్రమం కోసం కేటాయించడం పట్ల వార్డు ప్రజలతో పాటు పట్టణ ప్రజలు కూడా కౌన్సిలర్ ను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొంతమంది అవగాహన లేక సర్ ఫారం ఎలా నింపాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారని అలాంటి వారికోసం హెల్ప్ డెస్క్ ప్రారంభించి సర్ అప్లికేషన్ ఫారం లను దగ్గర ఉండి నింపడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందడం జరిగిందని ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందిస్తూ వారికి అందుబాటులో ఉండడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

# ఘనంగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

### భారీగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు



**కరీంనగర్, జులై 8(సింగిడి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. వి. నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిమ్ ఫహద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. డా. నరేందర్ రెడ్డికి తలపాగా, ఖడ్గాన్ని బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆకారపు భాస్కర్ రెడ్డి, కార్పొరేటర్లు గంట కళ్యాణి శ్రీనివాస్, రాజ్‌కుమార్, అఫ్రీన్, వరాల నరసింగం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి, మహాలక్ష్మితో పాటు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


# కల్తీ నూనెలు, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠినచర్యలు

## మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి



**జమ్మికుంట, జూలై 8 (నినాదం):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, బజ్జీ బండ్లు, తోపుడు బండ్ల నిర్వాహకులతో పాత మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ జి. మల్లికార్జున స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాల తయారీలో ఎట్టి పరిస్థితుల్లోనూ కల్తీ నూనెలు లేదా పలుమార్లు వాడిన వంట నూనెను ఉపయోగించరాదని సూచించారు.
పామాయిల్‌కు బదులుగా డబుల్ ఫిల్టర్ పల్లి నూనె లేదా సన్‌ఫ్లవర్ నూనె వంటి నాణ్యమైన వంట నూనెలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లలో టిఫిన్లు ఇవ్వకూడదని, ఆకులు లేదా పర్యావరణహిత పాత్రల్లో మాత్రమే ఆహారాన్ని అందించాలని సూచించారు. టీ స్టాళ్లలో టీని గాజు లేదా స్టీల్ గ్లాసుల్లో మాత్రమే అందించాలని తెలిపారు. వారం రోజుల తర్వాత ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు లేదా ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే రూ.1,000 నుంచి రూ.2,000 వరకు జరిమానా విధించడంతో పాటు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా బజ్జీ బండ్లు, హోటళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా చేతులకు గ్లౌజులు, తలకు హెడ్ క్యాప్, ముఖానికి మాస్క్ ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, సదానందం, హోటల్ యజమానులు, బజ్జీ బండ్ల నిర్వాహకులు, తోపుడు బండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా సేవకుడు..

# ప్రథమపౌరుడు

## పట్టణ అభివృద్ధి అంతిమలక్ష్యం




ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో మొక్కవోని ధైర్యంతో పార్టీలకు అతీతంగా ప్రజల మన్ననలు పొంది సాధారణ పౌరుడిగా ఉన్న ఓ వ్యక్తి తన అంతిమ లక్ష్యం నెరవేర్చుకునేందుకు పట్టణ ప్రథమ పౌరుడిగా మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాడు మొలుగు ప్రశాంత్ కుమార్ తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతూ ప్రజల మన్ననలు పొందడమే కాకుండా శభాష్ చైర్మన్ అంటూ పట్టణ ప్రజలు దీవిస్తున్నారు.

### ప్రజల ఫోన్ కాల్‌కు స్పందన..
### ఫ్లైఓవర్‌పై గుంతల పూడ్చివేత

### శభాష్ చైర్మన్ అంటూ ప్రజల దీవెనలు

**జమ్మికుంట, జులై 8 (సింగిడి):** ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో మొక్కవోని ధైర్యంతో పార్టీలకు అతీతంగా ప్రజల మన్ననలు పొంది సాధారణ పౌరుడిగా ఉన్న ఓ వ్యక్తి తన అంతిమ లక్ష్యం నెరవేర్చుకునేందుకు పట్టణ ప్రథమ పౌరుడిగా మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాడు మొలుగు ప్రశాంత్ కుమార్ తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతూ ప్రజల మన్ననలు పొందడమే కాకుండా శభాష్ చైర్మన్ అంటూ పట్టణ ప్రజలు దీవిస్తున్నారు. ప్రతినిత్యం పట్టణంలోని వివిధ వార్డు లో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నేనున్నానంటూ ముందుకు రావడమే కాకుండా సత్వర పరిష్కార మార్గాలను చూపుతూ నిరంతర సేవలు అందిస్తున్నాడు. చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించడమే కాకుండా వాటి పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తూ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా నిధుల మంజూరు కి వివిధ పార్టీల నాయకులను కలుస్తూ వినతి పత్రాలు అందజేస్తూ పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నారు. మనిషి పుట్టినప్పటి నుండి వివిధ రకాల కష్టనష్టాలు వచ్చి చివరి మజిలీ లో తన అంత్యక్రియలు సజావుగా జరగాలని భావించే ప్రతి ఒక్కరి కుటుంబంలో ఉన్న ఆశలను నెరవేర్చేందుకు జమ్మికుంట పట్టణంలో ఉన్న స్మశాన వాటిక అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించడమే కాకుండా వివిధ వర్గాలకు చెందిన ప్రజల నుండి దాతల నుండి విరాళాలు సేకరిస్తూ స్మశాన వాటిక అభివృద్ధికి నాంది పలికాడు చైర్మన్ ప్రశాంత్ కుమార్. ప్రతినిత్యం వందలాది వాహనాలు ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుంచి వెళ్తూ ఉండగా అక్కడ ఉన్న గుంతలను ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ విషయాన్ని ఓ వ్యక్తి ఫోన్ కాల్ ద్వారా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించిన చైర్మన్ గుంత వద్దకు చేరుకొని సహాయ చర్యలు చేపట్టి పట్టణ ప్రజల దీవెనలు పొందారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ అప్లికేషన్ పాములు నింపే ప్రక్రియలో భాగంగా వార్డులలో ప్రజలకు ఫామ్స్ ఎలా నింపాలో అవగాహన కల్పిస్తూ ప్రజా సమస్యల పట్ల పెద్దన్న పాత్రను పోషిస్తూ నిరంతరం శ్రమిస్తూ ప్రజల కష్టాలలో పాలుపంచుకుంటున్నాడు. జమ్మికుంట మున్సిపల్ ప్రథమ పౌరుడికి ఉండవలసిన లక్షణాలన్నీ ఉండడమే కాకుండా యువకుడిగా అన్ని వర్గాల ప్రజలతో తనదైన ముద్ర వేసుకొని అభివృద్ధి లక్ష్యంగా ప్రశాంత్ కుమార్ పనిచేస్తున్నాడనడంలో అతిశయోక్తి లేదు.

# సన్‌షైన్ ఆసుపత్రి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### ఔషధ నియంత్రణ శాఖ నివేదికపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### బాధ్యులైన వైద్యుల లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్

### ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్



**కరీంనగర్, జూలై 8(సింగిడి):** కరీంనగర్‌లోని సన్‌షైన్ ఆసుపత్రి యాజమాన్యం చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, సంబంధిత వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆసుపత్రిని సీజ్ చేయాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా ఔషధ నియంత్రణ శాఖ 2026 ఏప్రిల్ 28న సమర్పించిన నివేదికలో నార్కోటిక్, మానసిక ప్రభావిత ఔషధాల అక్రమ వినియోగంపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, ఆసుపత్రి యాజమాన్యం లేదా సంబంధిత వైద్యులపై ఇప్పటివరకు ఎలాంటి క్రిమినల్ చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఔషధాలు మరియు సౌందర్య సాధనాల చట్టం1940, ఔషధాల నియమావళి 1945, మాదక ద్రవ్యాలు, మానసిక ప్రభావిత పదార్థాల చట్టం 1985 నిబంధనలను ఆసుపత్రి ఉల్లంఘించినట్లు ఔషధ తనిఖీ అధికారుల నివేదికలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వైద్యుల వైద్య వృత్తి అనుమతులను శాశ్వతంగా రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్య మండలికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆసుపత్రికి అగ్నిమాపక శాఖ అనుమతులు లేకపోవడంతో పాటు భద్రతా ప్రమాణాలు కూడా పాటించలేదని పునఃసమీక్ష నివేదికలో తేలిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం జరిమానాతో సరిపెట్టడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని విమర్శించారు. సన్‌షైన్ ఆసుపత్రిని వెంటనే సీజ్ చేసి రిజిస్ట్రేషన్, ఆసుపత్రి ఔషధ విక్రయశాల అనుమతులను రద్దు చేయాలని, ఆసుపత్రి యాజమాన్యం, బాధ్యులైన వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఔషధ నియంత్రణ శాఖ అధికారులు కోర్టులో చట్టపరమైన చర్యలు ప్రారంభించాలని ఆయన కోరారు. అలాగే ఆసుపత్రికి సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులపై శాఖాపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలతో జిల్లా కలెక్టర్, ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం డైరెక్టర్ జనరల్, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన--అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి అధ్యక్షుడు, రిజిస్ట్రార్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా రక్షణ కోసం ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల, తంగెళ్ల కిరణ్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామెర బద్రినాథ్, రావుల ఆదిత్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

### వైఎస్సార్ సంక్షేమ స్ఫూర్తితోనే రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోంది

### డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే సత్యం



**కరీంనగర్, జూలై 8(సింగిడి):** మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు. చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు పార్టీ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, వైఎస్సార్ తన రాజకీయ జీవితమంతా ప్రజాసేవకు అంకితం చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని అన్నారు. 2003లో చేపట్టిన పాదయాత్ర కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ పేదల సంక్షేమానికి పెద్దపీట వేసి రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరద కాలువల నిర్మాణం, శాతవాహన విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ వంటి విద్యాసంస్థల ఏర్పాటుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. వైఎస్సార్ అకాల మరణం రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్న ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఎస్సార్ సంక్షేమ స్ఫూర్తితో ప్రజా సంక్షేమ పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. వైఎస్సార్ పోరాటస్ఫూర్తిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎండి తాజ్, మడుపు మోహన్, కర్ర సత్య ప్రసన్న, బానోతు శ్రావన్ నాయక్, వెన్న రాజమల్లయ్య, సిరాజ్ హుస్సేన్, సురేందర్ రెడ్డి ముదుగంటి, గంట శ్రీనివాస కళ్యాణి, కాంతాల జగన్ రెడ్డి, చర్ల పద్మ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్యాసాగర్, దిండిగాల మధు, మాదాసు శ్రీనివాస్, కుంభాల రాజు కుమార్, కల్వల రామ్ చందర్, షబానా మహమ్మద్, పోరండ్ల రమేష్, గడప శ్రీనివాస్, మంద మహేష్, శిల్ప, స్వప్నశ్రీ, అందే శంకర్, తోట అంజయ్య, భారీ, మూల కృష్ణారెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, మాలోతు మహాలక్ష్మి, హైమద్, మహమ్మద్ చాంద్, గన్ను మహేందర్ రెడ్డి, హనీఫ్, జొన్నల రమేష్, ముక్క భాస్కర్, సత్తినేని శ్రీకాంత్, విక్టర్, శారద, కట్టెకోల ప్రభాకర్, జ్యోతి రెడ్డి, కాంపల్లి కీర్తి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలతో ప్రమాదాలు

### గోదాములను నగర శివారుకు తరలించాలి

### భారీ వాహనాల రాకపోకలు, కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన

### డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, జులై8(సింగిడి):** నగరంలోని గౌదాంగడ్డ ప్రాంతంలో ఉన్న కేంద్ర గిడ్డంగుల (వేర్‌హౌస్) సముదాయాన్ని బుధవారం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు. గిడ్డంగుల అధికారులతో కలిసి పరిసరాలను పరిశీలించి, ధాన్యం నిల్వల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం గిడ్డంగుల నిర్వాహకురాలు విజయతో సమావేశమై గోదాముల తరలింపు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భారీ వాహనాల రాకపోకల వల్ల జరుగుతున్న ప్రమాదాలు, కాలుష్యం వంటి అంశాలపై చర్చించారు. గోదాముల తరలింపు అంశాన్ని ఉన్నతాధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆమెకు సూచించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, 1966లో ఈ గోదాములు ఏర్పాటు చేసినప్పుడు అది పట్టణ శివారు ప్రాంతమని, ప్రస్తుతం నగర విస్తరణతో చుట్టుపక్కల నివాస కాలనీలు ఏర్పడ్డాయని తెలిపారు. గిడ్డంగులకు నిత్యం వచ్చే భారీ వాహనాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, కాలుష్యంతో స్థానికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత పదేళ్లుగా స్థానిక ప్రజలు గోదాములను నగరానికి దూరంగా తరలించాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై గతంలోనే కేంద్ర గిడ్డంగుల సంస్థ (సీడబ్ల్యూసీ) ఛైర్మన్‌కు వినతిపత్రాలు సమర్పించినట్లు గుర్తు చేశారు. గతంలో 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉండగా ప్రస్తుతం సుమారు 23 వేల మెట్రిక్ టన్నులకు తగ్గినప్పటికీ, భారీ వాహనాల రాకపోకలు మాత్రం తగ్గలేదన్నారు. ప్రస్తుతం నగరానికి రైల్వే సౌకర్యం అందుబాటులో ఉన్నందున, గిడ్డంగులను రైల్వే మార్గానికి అనువైన నగర శివారు ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఈ సమస్యను త్వరలోనే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో గోదాముల తరలింపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ప్రణవ్ పరామర్శ



**జమ్మికుంట, జులై 8 (సింగిడి) :** ఆర్యవైశ్య మహాసభ మాజీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు ప్రముఖ వ్యాపారవేత్త కిరాణా బట్టల సంఘం అధ్యక్షుడు అయిత మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ బాబు బుధవారం మహేష్ నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే అనారోగ్యంతో మహేష్ మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని ఒక మంచి వ్యక్తి ఈ లోకాన్ని వదిలిపెట్టి వెళ్లిపోవడం బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. మహేష్ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 30 వ వార్డు కౌన్సిలర్ ఆర్యవైశ్య మహాసభ కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు చందా రాజు ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశనీ కోటి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి కారణజన్ముడే..

## రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూలై 8 (సింగిడి):** మరణించిన కూడా ఇప్పటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కారణజన్ముడు దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి, డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి లు హాజరై పాల్గొన్నారు. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేనా రెడ్డి అధ్యక్షతన జయంతి వేడుకలను నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి మాట్లాడుతూ రైతు, పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచాయని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలతో కోట్లాది కుటుంబాలకు భరోసా కల్పించిన గొప్ప నాయకుడుగా చరిత్రలో నిలిచిపోయారని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కదిరే రాములు, మండలాధ్యక్షులు నక్క రవి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి






**వనపర్తి ప్రతినిధి, జూలై 8 (సింగిడి):** వనపర్తి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. బుధవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి జిల్లాలో పర్యటించి సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే.శివసేనారెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పరిధిలో రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఆలయ అభివృద్ధి ద్వారా భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఈ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న మంత్రులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రాజా గారి బంగ్లా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పునరుద్ధరణతో పురాతన రాజ భవనానికి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రూ.2.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రేవల్లి మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణ పనులకు సైతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వనపర్తి జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రులకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్, జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం పూల మొక్కలు, పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో వనపర్తి మున్సిపల్ ఛైర్పర్సన్ మాధవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, జులై 8 (సింగిడి) :** జమ్మికుంట పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ఎం పి ఆర్ గార్డెన్ ప్రముఖ వ్యాపారి అంశాన్ని సంపత్ కుమార్తె వివాహం జరగగా నవ దంపతులను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ వైస్ చైర్మన్ జావేద్ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు మున్సిపల్ కౌన్సిలర్లు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



### బౌద్ధ ఆచారం ప్రకారం వివాహం అభినందనీయం..
### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట పట్టణంలోని శంకర్ నందన గార్డెన్స్ లో ద్రావిడ సాహిత్య కళా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రామంచ భరత్ కుమారుడు వివాహం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నవ దంపతులను ఆశీర్వదించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ పోరాట సమయంలో తన గళం తో ఎన్నో అద్భుతమైన పాటలు పాడి తెలంగాణ సాధనలో కీలకపాత్ర పోషించిన భరత్ తన కుమారుడి వివాహం బౌద్ధమత ఆచారం ప్రకారం నిరాడంబరంగా అభినందనీయమని వారిని అభినందించారు. కొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిన భరత్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ మాట్లాడుతూ, రామంచ భరత్ తను ఏ కార్యక్రమం నిర్వహించిన ఒక ప్రత్యేకత సంతరించుకుంటుందని తన కుమారుడి వివాహం అట్టహాసంగా కాకుండా బౌద్ధమతం ఆచారంగా జరిపించడం మంచి సంప్రదాయమని ప్రతి ఒక్కరూ ఈ వివాహం గురించి చర్చించుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ వైస్ చైర్మన్ జావేద్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్ మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిని కలిసిన హనుమకొండ కలెక్టర్

**హన్మకొండ,జూలై 7(సింగిడి):** రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజూను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పూర్తిస్థాయి పచ్చని నగరంగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

పచ్చని నగరంగా తీర్చిదిద్దేందుకు బృహత్తర కార్యాచరణ

వనమహోత్సవంలో 4 లక్షల మొక్కల నాటడం.. ప్రతి ఇంటికి మూడు మొక్కల పంపిణీ, సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, జులై8(సింగిడి):** కరీంనగర్‌ను పరిశుభ్రమైన నగరంతో పాటు పచ్చదనంతో కళకళలాడే నగరంగా తీర్చిదిద్దడమే నగరపాలక సంస్థ లక్ష్యమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. వర్షాకాలాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న వనమహోత్సవ కార్యక్రమంపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఐదేళ్లలో కరీంనగర్‌ను పూర్తిస్థాయి పచ్చని నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ ఏడాది వనమహోత్సవంలో నగరవ్యాప్తంగా 4 లక్షల మొక్కలు నాటనున్నట్లు వెల్లడించారు. ఇందులో మూడు లక్షల మొక్కలను ప్రతి ఇంటికి మూడు చొప్పున పండ్ల లేదా పూల మొక్కలుగా ప్రత్యేక వాహనాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మిగిలిన ఒక లక్ష మొక్కలను ప్రధాన రహదారుల వెంట, ఖాళీ స్థలాలు, చెరువుల కట్టలు, ప్రభుత్వ భూములు, అలాగే నగరంలో విలీనమైన మల్కాపూర్, కొత్తపల్లి, గోపాలపురం, దుర్శేడ్, బొమ్మకల్ తదితర గ్రామాల్లో విస్తృతంగా నాటనున్నట్లు చెప్పారు. శివారు ప్రాంతాల్లో భారీ స్థాయిలో పండ్ల మొక్కలతో సమూహ మొక్కల పెంపకాన్ని చేపట్టి కోతుల బెడదను తగ్గించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మొక్కల నాటకంతో పాటు వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇందుకోసం ఐదు బోరుబావులు మంజూరు చేసినట్లు తెలిపారు. నీటి ట్యాంకర్లపై ఆధారపడకుండా పైపుల ద్వారా బిందు సేద్య విధానంలో నీటి సరఫరా చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని ఇంజినీరింగ్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, కార్పొరేటర్ల సమన్వయంతో మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను వెంటనే గుర్తించాలని మేయర్ ఆదేశించారు. ఖర్చు చేసిన ప్రతి రూపాయికి, నాటిన ప్రతి మొక్కకు ఫలితం కనిపించేలా బాధ్యతతో పనిచేసి కరీంనగర్‌ను ఆదర్శవంతమైన పచ్చని నగరంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కమిషనర్లు సువార్త, మొహమ్మద్ అయాజ్, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి

**కుత్బుల్లాపూర్, జులై 8 (సింగిడి) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ప్రగతి నగర్‌లోని వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చౌరస్తా వద్ద ప్రగతి నగర్ (276) డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన జయంతి కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిలుగా హాజరైనారు. ఈ సందర్భంగా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించి, కేక్ కట్ చేసి ఆయన ప్రజాసేవలను, సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని పేర్కొన్నారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమమే ధ్యేయంగా అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం ఎక్కించుకున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిన వైఎస్సార్ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# బీసీ హాస్టల్‌ను మండల కేంద్రానికే తీసుకురావాలి

## బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్

**మహాముత్తారం, జూలై 08(సింగిడి):** మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను కాటారం తరలించే నిర్ణయాన్ని విరమించుకుని వెంటనే మండల కేంద్రానికి తీసుకురావాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్ డిమాండ్ చేశారు. ఈమేరకు మహాముత్తారం తహసీల్దార్ కు బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో బీసీ హాస్టలు తిరిగి తీసుకుని రావాలని అలాగే కొత్త భవనం నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి మండల కేంద్రంలో బీసీ హాస్టల్ లో పేద విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్నారని, కానీ మండల భవిష్యత్తును అంధకారంలో కలిపే కుట్రలో బాగంగా బీసీ హాస్టల్ ను అర్ధరాత్రి కాటారం మండల కేంద్రంకు తరలించారని ఆయన అన్నారు. 24గ్రామ పంచాయతీలు ఉన్న మండలంలో బీసీ హాస్టల్ లేకపోవడం చాలా బాధాకరం అని ఈ విషయంలో సంబంధించిన అధికారులకు ప్రభుత్వానికి బీజేపీ మండల పార్టీ తరుపున కొత్త బీసీ హాస్టల్ నిర్మాణం కోసం నిధులు వెంటనే మంజూరు చేయాలని, అలాగే బీసీ హాస్టల్ విద్యార్థులను మండలానికి తిరిగి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం బీసీ హాస్టల్ కోసం కేటాయించిన భూమిని పరిశీలించి ప్రభుత్వం ఆ భూమిలో త్వరితగతిన బీసీ హాస్టల్ భవనం నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు లింగమల్ల సదువలి రావు, బీజేవైఎం మండల అధ్యక్షుడు అజ్మీర నవీన్ నాయక్, బీజేపీ మండల కోశాధికారి నితిన్ నాయక్, మండల నాయకుడు శ్రీశైలం నాయకులు లక్ష్మణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదిన వేడుకలు

**కమలాపూర్, జులై 8 (సింగిడి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వజయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రం బస్టాండ్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, డాక్టర్ మౌటం కుమారస్వామి, మాట్లా రమేష్, సర్పంచ్ వాసాల శ్రీనివాస్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, తడక శ్రీకాంత్, పోడేటి బిక్షపతి, గూడెపు మొగిలయ్యా, మార్కెట్ డైరెక్టర్ లు జనగాని శివకృష్ణ, కిన్నెర కృష్ణమూర్తి ,నాంపల్లి ప్రభాకర్,



కెత్త రవి, కొండపాక మనీష్, పెరుమాండ్ల పరుశు రాములు, ఆకునూరి సాంబయ్య, జన్ను వేణు , బాలపురి కనక రత్నం, వైనాల సాంబయ్య,గాలిబ్, నవీన్, చేరాల రోహిత్ ,ఆడెపు శ్రీకాంత్, జన్ను బిక్షపతి, మాట్ల కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పుడైనా ఎగ్ పకోడి ట్రై చేశారా?

## వర్షం పడుతుంటే తిన్నారో.. ఆహా అనాల్సిందే!

**కావాల్సిన పదార్థాలు:**
కోడి గుడ్లు మూడు, పావు కప్పు శనగపిండి, రెండు టేబుల్ స్పూన్ల బియ్యం పిండి, ఒక పెద్ద ఉల్లిపాయ (పొడవుగా కట్ చేసి పొరలు విడదీయాలి), రెండు పచ్చిమిర్చి (సన్నగా తరిగినవి),సన్నగా తరిగిన కొత్తిమీర, అర టీ స్పూన్ కారంపొడి, రుచికి సరిపడా ఉప్పు, అర టీ స్పూన్ జీలకర్ర, అర టీ స్పూన్ ధనియాల పొడి, పావు టీ స్పూన్ వాము, పావు టీ స్పూన్ పసుపు, వేయించడానికి సరిపడా నూనె.



తయారీ విధానంలోకి వెళ్లితే.. ముందుగా ఒక మిక్సింగ్ బౌల్‌లో మూడు గుడ్లను తీసుకుని బాగా బీట్ చేయాలి. బీట్ చేసిన గుడ్లలో పావు కప్పు శనగపిండి, రెండు టేబుల్ స్పూన్ల బియ్యం పిండివేసి బాగా కలపాలి. ఇప్పుడు పొడవుగా తరిగిన ఉల్లిపాయలను వేసుకుని, వాటి పొరలను విడదీయాలి. తరువాత, సన్నగా తరిగిన రెండు పచ్చిమిర్చి కొత్తిమీర, వేసుకోవాలి.

అలాగే మంచి రుచి కోసం అర టీ స్పూన్ కారంపొడి, తగినంత ఉప్పు, అర టీ స్పూన్ జీలకర్ర, అర టీ స్పూన్ ధనియాల పొడి, పావు టీ స్పూన్ వాము, పావు టీ స్పూన్ పసుపు వేసి ఈ మిశ్రమాన్ని బాగా కలుపుకోవాలి. తర్వాత కొన్ని నీళ్లు పోసి పకోడీ తయారు చేసుకునే విధానంలో పిండిని కలిపి పక్కన పెట్టుకోవాలి.



ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి కడాయి పెట్టాలి. అందులో డీప్ ఫ్రైకి సరిపడ నూనె వేసుకోవాలి. ఎప్పుడైనా సరే నూనె బాగా వేడి అయిన తర్వాత పకోడీ వేసుకోవాలి. అప్పుడే ఎక్కువ ఆయిల్ పట్టకుండా ఉంటుంది. నూనె బాగా వేడి అయిన తర్వాత మంట కాస్త చిన్నగా పెట్టుకొని, మనం ముందుగా కలిపి పెట్టుకున్న పిండిని, పకోడిలా కొద్ది కొద్దిగా వేసుకోవాలి.

వేసిన తర్వాత రెండు నిమిషాల తర్వాత పకోడి కాస్త కాలుతుంది. తర్వాత దానిని అటు ఇటూ తిప్పుతూ బంగారు రంగు వచ్చే వరకు వేయించుకోవాలి. రెండు మూడు నిమిషాల తర్వాత పకోడి పూర్తిగాఉడికి, వేగిపోతుంది. బంగారు రంగులో కనిపిస్తుంది. అప్పుడు వాటిని తీసి వేరే ప్లేట్‌లోకి తీసుకోవాలి. పైన కాస్త ధనియాల పొడి జల్లించుకోవాలి. కొన్ని తరిగిన ఆనియన్స్ కలుపుకొని, వర్షం పడుతున్న సమయంలో వేడి వేడిగా తింటే రుచి మర్చిపోలేరు.

# కోడిమాంసం చిన్న గుడ్లకూర తింటే ఎన్నిలాభాలో !

**చిన్న గుడ్ల కూరకు కావాల్సిన పదార్థాలు:**
కోడి మాంసం చిన్న గుడ్లు, మీడియం సైజు ఉల్లిపాయలు, ఒక టమాటాలు, పచ్చిమిర్చి, ఒక టేబుల్ స్పూన్ ధనియాల పొడి, ఒక టేబుల్ స్పూన్ చికెన్ మసాలా,ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, అర టేబుల్ స్పూన్ పసుపు, రుచికి సరిపడా ఉప్పు, కరివేపాకు, అర కట్ట కొత్తిమీర, నూనెను తీసుకోవాలి.

**ముందుగా గుడ్లను ఉడకబెట్టుకోవాలి:**
ముందుగా ఈ కోడి మాంసం చిన్న గుడ్లను తీసుకుని బాగా కడిగి వాటిని ఉడికించి, చల్లారిన తర్వాత పైన ఉన్న తొక్కను తీసి ఒక గిన్నెలో పెట్టుకోవాలి. మళ్ళీ పొయ్యి వెలిగించి పాన్ పెట్టి, దానిలో నూనె వేసి చిన్న గుడ్లను కూడా వేసి వేయించుకోవాలి. రంగు మారే వరకు కిందకు దించకండి.



**మసాలాలను సిద్ధం చేసుకోవాలి:**
ఒక పాన్ పెట్టి దానిలో ధనియాలు,లవంగాలు , దాచిన చెక్క బాగా వేయించి మిక్సీలో పొడి లాగా పెట్టుకోవాలి ఆ తర్వాత పాన్ లో నూనె వేసి కరివేపాకు, పచ్చిమిర్చి కూడా వేసి వేయించుకోవాలి. దీనిలో కట్ చేసిన ఉల్లిపాయలు కూడా వేసి గోల్డ్ కలర్లోకి మారే మారే వరకు స్టవ్ మీదే వేయించుకోవాలి.

**అల్లం వెల్లుల్లి పేస్ట్:**
ఇది బాగా వేగిన తరవాత ఈ మిశ్రమంలో దీనిలో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు బాగా వేయించుకోవాలి. ఆ తర్వాత దీనిలో మూడు టమాటాలు కూడా వేసి మెత్తగా అయ్యేవరకు పొయ్యి మీదే ఉడికించాలి. ఇలా చేస్తే చిక్కటి గ్రేవీ వస్తుంది తినడానికి కూడా అదిరిపోతోంది. చివర్లో ఉల్లిపాయలు, టమోటాలు కూడా దీనిలో వేసి కారం, అర టేబుల్ స్పూన్ పసుపు, కొద్దిగా ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ ధనియాల పొడిని వేసి మిక్స్ అయ్యేలా కలుపుకోవాలి. ఇప్పుడు పక్కన పెట్టుకున్న గుడ్లను వేసి 10 నిమిషాల పాటు మగ్గనివ్వాలి . ఇక చివర్లో మసాలా పొడి ఇంకా కొత్తిమీరను కూడా వేసి కిందకు దించుకోవాలి.




## మంచి నిద్ర కావాలంటే బాడీలో

# మరోసిస్టం రెడీగా ఉండాలని తెలుసా..?



**జీర్ణవ్యవస్థలో ఉండే కోట్ల కొద్దీ సూక్ష్మజీవులు జీర్ణక్రియను, రోగనిరోధక శక్తిని, హార్మోన్ల ఉత్పత్తిని క్రమబద్ధీకరిస్తాయి. కింగ్స్ కాలేజ్ లండన్ అధ్యయనం ప్రకారం, నిద్ర వేళల్లో చిన్న మార్పులు చేసినా జీర్ణక్రియలోని బ్యాక్టీరియాలో స్పష్టమైన తేడాలు కనిపిస్తాయి.**

నిద్ర సమయాల్లో తొంభై నిమిషాల వ్యత్యాసం కూడా జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవుల కూర్పుపై ప్రభావం చూపుతుంది. ఈ సూక్ష్మజీవులు వాపును, జీవక్రియను నియంత్రించే సమ్మేళనాలను ఉత్పత్తి చేస్తాయి.

ఈ సమతుల్యత దెబ్బతింటే నిద్రలో ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉంది.

జీర్ణవ్యవస్థకు, నిద్రకు మధ్య ఉన్న సంబంధం రెండు వైపులా పనిచేస్తుంది. కొన్ని రకాల బ్యాక్టీరియాల హెచ్చుతగ్గులు నిద్ర కాలపరిమితిని మరియు నాణ్యతను ప్రభావితం చేస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. క్రమబద్ధమైన నిద్ర ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థను కాపాడితే, సరైన ఆహారం ఆ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను..

మీరు తీసుకునే ఆహారం జీర్ణ వ్యవస్థను నిర్ణయిస్తుంది. పరిశోధనల ప్రకారం, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే కూరగాయలు, తృణధాన్యాలు, పండ్లు తీసుకోవడం వల్ల మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇవి స్థిరమైన నిద్రకు తోడ్పడతాయి. ఆహారం తీసుకునే సమయాల్లో మరియు నిద్రపోయే వేళల్లో క్రమశిక్షణ పాటించడం వల్ల శరీర గడియారం స్థిరీకరించబడుతుంది. అతిగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను తగ్గించడం వల్ల జీర్ణ వ్యవస్థలో వైవిధ్యం పెరుగుతుంది.

పులియబెట్టిన పదార్థాలు లేదా ప్రోబయోటిక్స్ తీసుకోవడం వల్ల మెదడుకు, జీర్ణవ్యవస్థకు మధ్య సంభాషణ మెరుగుపడి నిద్ర ప్రశాంతంగా పడుతుంది. సరళమైన, స్పృహతో కూడిన ఆహారపు అలవాట్ల ద్వారా రాత్రివేళల్లో మంచి నిద్రను పొందవచ్చు. జీర్ణ వ్యవస్థకు మేలు చేసే పదార్థాలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల పగటిపూట ఉత్సాహంగా ఉండటమే కాకుండా, రాత్రిపూట గాఢ నిద్రను సొంతం చేసుకోవచ్చు. మీ ఆరోగ్య ప్రయాణంలో చిన్న చిన్న మార్పులు గొప్ప ఫలితాలను ఇస్తాయి. కాబట్టి నేటి నుంచే జీర్ణక్రియకు ప్రాధాన్యతనిస్తూ ఆహారపు అలవాట్లను మార్చుకోండి.

# జాతీయ రహదారిపై బీజేపీ తప్పుడు ప్రచారం

### 2016లోనే ఆమోదం, టెండర్లు పూర్తయ్యాయి..

### పాత పనులను కొత్తవిగా చూపిస్తున్నారని విమర్శ: మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



**కరీంనగర్, (సింగిడి): కరీంనగర్:** జాతీయ రహదారి 563 పనులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్తగా ఆమోదించినట్లు ప్రచారం చేయడం ప్రజలను మోసం చేయడమేనని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ విమర్శించారు. కరీంనగర్‌లో గురువారం రోజున ఆయన మీడియాతో మాట్లాడుతూ, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ కృషితో 2016లోనే ఈ జాతీయ రహదారికి ఆమోదం లభించిందని, అప్పుడే టెండర్ ప్రక్రియ కూడా పూర్తైం దని తెలిపారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులు గతంలోనే పూర్తయ్యాయని, కరీంనగర్, వరంగల్ మార్గంలో పనులు ఇప్పటికే 60 శాతం వరకు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఆమోదం పొందిన పనులను తామే కొత్తగా తీసుకొచ్చినట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రచారం చేయడం వాస్తవాలను వక్రీకరించడమేనని అన్నారు. పనుల్లో గణనీయమైన పురోగతి లేకపోయినా పదేపదే ప్రారంభోత్సవాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి పనులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ విలేకరుల సమావేశం లో యువజన విభాగం పొన్నం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతీ సుజుకీ నుంచి

# తొలి ఫ్లెక్స్ ఫ్యూయల్ కారు




చమురు దిగుమతులు తగ్గించి, ఇథనాల్ వినియోగాన్ని పెంచాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆటోమొబైల్ కంపెనీలు ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలను రూపొందిస్తున్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 5) పురస్కరించుకుని హీరో మోటోకార్ప్ రెండు ఫ్లెక్స్ ఫ్యూయల్ మోటార్ సైకిళ్లను బుధవారం లాంచ్ చేయగా.. తాజాగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారు వ్యాగనార్ (ఔఘ్రస్త్రశీఅ=)ను పరిచయం చేసింది. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, హర్‌దీప్ సింగ్ పురి ఈ కారును గురువారం ఆవిష్కరించారు. భారతదేశ ఇంధనరంగంలో సరికొత్త అధ్యాయం మొదలైందని మారుతీ సుజుకీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ హిసాషీ టకేయుచి ఈసందర్భంగా పేర్కొన్నారు. క్రూడాయిల్ దిగుమతులు తగ్గించుకోవడం, కర్బన ఉద్గారాలు తగ్గించుకోవడం భారత్ ముందున్న రెండు ప్రధాన లక్ష్యాలని వివరించారు. ఈ రెండూ ఫ్లెక్స్ ఫ్యూయల్‌తో సాకారం అవుతాయన్నారు. బయో ఫ్యూయల్, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వైపు మళ్లేలా ఆటోమొబైల్ కంపెనీలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మార్గనిర్దేశం చేశారని చెప్పారు. ఫ్లెక్స్‌ఫ్యూయల్ టెక్నాలజీ వల్ల ఆటోమొబైల్‌కు మాత్రమే కాకుండా రైతులకు, ఇథనాల్ ఉత్పత్తిదారులకూ మేలు చేకూరుతుందన్నారు. ఇందులోభాగంగా మారుతీ సుజుకీ ఆ దిశగా కీలక ముందడుగు వేసిందన్నారు.

ఇక ఈ కారు విషయానికొస్తే.. 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ కారు సాధారణ పెట్రోల్‌తో పాటు 85 శాతం వరకు ఇథనాల్ బ్లెండ్ చేసిన జు85 ఫ్యూయల్‌తోనూ నడుస్తుంది. డిజైన్ పరంగా జు20 మోడల్‌ను పోలి ఉంది. ధర, ఇతర వివరాలు వెల్లడించలేదు. అయితే, రూ. 8.50 లక్షల వరకు ఉండొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్లెక్స్ ఫ్యూయల్ కారు లాంచ్ చేసిన నేపథ్యంలో మారుతీ సుజుకీ కంపెనీ షేర్లు రాణించాయి. ఓ దశలో 1.5 శాతం లాభంతో షేరు విలువ రూ. 13,250కి పెరిగాయి. మధ్యాహ్నం 12.50 గంటల సమయానికి దాదాపు ఒక శాతం లాభంతో రూ. 13,152 వద్ద ట్రేడవుతోంది.

# టియుఎంఎస్ గ్లోబల్ టెక్నాలజి కేంద్రం ప్రారంభం

## వెయ్యి మందికి కొత్తగా ఉద్యోగాలు






**హైదరాబాద్ బ్యూరో, (సింగిడి) :**
అమెరికా టెలికాం దిగ్గజం టిఎంయూఎస్ (టి-మొబైల్ యుఎస్) గ్లోబల్ సొల్యూషన్స్ నూతన గ్లోబల్ టెక్నాలజి సెంటర్ ను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం నాడు హైటెక్ సిటీలో ప్రారం భించారు. 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ భారీ టెక్నాలజి సెంటర్ వచ్చే ఏడాది చివరి నాటికి వెయ్యి మంది నిపుణులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది.

ఇప్పటికే 450 జిసిసి కేంద్రా లకు నెలవుగా మారిన హైదరాబాద్ ఈ ఆధునిక కేంద్రంతో మరింత గుర్తింపును తెచ్చుకుంటుందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు అన్నారు. తమ ప్రభుత్వం సృష్టించిన అత్యంత అనుకూలమైన ఎకో సిస్టం వల్ల సాంకేతికత, ఇంజనీరింగ్, జీవ విజ్ఞానాల ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణా గ్లోబల్ కంపెనీలను ఆకర్షిస్తోందని ఆయన వివరించారు. విభిన్న రంగాలకు చెందిన నిపుణులైన మానవ వనరులు అందుబాటులో ఉన్నందున అనేక సంస్థలు తమ నూతన కేంద్రాల ఏర్పాటు, తదుపరి విస్తరణల కోసం ఇక్కడి వస్తున్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు. సెమీకండక్టర్స్, బ్యాంకింగ్/ఫైనాన్స్, రిటైల్, జీవ విజ్ఞానం (లైఫ్ సైన్సెస్), బ్యూటీ రంగాలకు సంబంధించిన జిసిసి కేంద్రాలు ఇక్కడ నుంచి ప్రపంచవ్యాప్తంగా తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని శ్రీధర్ బాబు చెప్పారు. పలు ఫార్చ్యూన్-500 కంపెనీలు తెలంగాణాలో తమ జిసిసిలు, సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీ-మొబైల్ యుఎస్ అమెరికాలోని అతి పెద్ద వైర్లెస్ నెట్‌వర్క్ ఆపరేటర్లలో ఒకటిగా ఉంది. ఇది 14 కోట్లకు పైగా వినియోగదారులకు సేవలు అందిస్తూ, తదుపరి తరం కనెక్టివిటీ పరిష్కారాలకు అవకాశం కల్పిస్తోంది. కార్యక్రమంలో సంస్థ గ్లోబల్ సొల్యూషన్స్ వైస్ ప్రెసిడెంట్ చంద్ర గుప్త, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. రోజంతా మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీలు.. స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. డాలరుతో రూపాయి మారకం విలువ 95.84గా ఉంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 96.61 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,469 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

సెన్సెక్స్ ఉదయం 73,935.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,346.17) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభనష్టాల మధ్య కదలాడింది. ఇంట్రాడేలో 73,807.30 - 74,544.24 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 13.84 పాయింట్ల లాభంతో 74,360.01 వద్ద ముగిసింది. నిఫ్టీ 10.95 పాయింట్ల లాభంతో 23,416.55 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, ఎటర్నల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి.




## విదేశీ మదుపర్లకు

# కేంద్రం కిక్..

## LTCG పన్ను నుంచి మినహాయింపు..!

**మన ఆర్థిక వ్యవస్థపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావాన్ని తగ్గించి రూపాయి విలువను బలోపేతం చేయడంతో పాటు దేశంలోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచే దిశగా కేంద్రం కీలక ముందడుగు వేసింది. విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్ల పెట్టుబడులపై విధించే దీర్ఘకాల మూలధన లాభాల పన్నును పూర్తిగా తొలగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆదాయపు పన్ను చట్టంలో సవరణలు చేస్తూ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆర్డినెన్స్‌పై రాష్ట్రపతి సమ్మతి తర్వాత ఈ మార్పులు అమల్లోకి వస్తాయని సదరు వర్గాలు పేర్కొన్నాయి.**

ప్రస్తుతం విదేశీ మదుపర్లు 12 నెలల కంటే ఎక్కువకాలం పాటు హోల్డ్ చేసుకునే బాండ్లు, లిస్టెడ్ షేర్లపై 12.5శాతం లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ పన్నును చెల్లిస్తున్నారు. తాజా ఆర్డినెన్స్‌తో భారత ప్రభుత్వ సెక్యూరిటీస్‌లో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు చేసే పెట్టుబడులకు ఈ పన్నును పూర్తిగా రద్దు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు ప్రభుత్వ బాండ్ల నుంచి పొందే వడ్డీ ఆదాయం పైనా వీరికి పన్ను భారాన్ని తగ్గించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వడ్డీ ఆదాయంపై విదేశీ మదుపర్లు 20శాతం విత్‌హోల్డింగ్ ట్యాక్స్‌ను చెల్లిస్తున్నారు. ఈ పన్నుపై గతంలో 5శాతం రాయితీ



ఉండగా.. 2023లో కేంద్రం దాన్ని తొలగించింది.


పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల దేశీయ కరెన్సీ విలువ దారుణంగా పతనమైంది. దీనికితోడు ఈ ఏడాది దాదాపు రూ. 2.5లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను విదేశీ మదుపర్లు భారత స్టాక్ మార్కెట్ల నుంచి తరలించారు. దీంతో పన్ను మినహాయింపులు కల్పించాలని పెద్దఎత్తున డిమాండ్లు వినిపించాయి. ఎల్‌టీసీజీ పన్నును రద్దు చేస్తే దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు గొప్ప ప్రోత్సాహం ఇచ్చినట్లు పలువురు ప్రముఖ మదుపర్లు అభిప్రాయాలు వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో ప్రపంచస్థాయి పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు మరిన్ని కీలక చర్యలు చేపట్టాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం. అయితే, ఈ మినహాయింపులకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

వాస్తవానికి ఈ లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ పన్నును 2004లో రద్దు చేశారు. ఆ తర్వాత 2018లో తిరిగి తీసుకొచ్చారు. 2024 కేంద్ర బడ్జెట్‌లో మూలధన లాభాలపై ఎల్‌టీసీజీ పన్నును 10 శాతం నుంచి 12.5శాతానికి పెంచారు. దీంతో రూ. 1.25 లక్షల వరకు మినహాయింపు వర్తిస్తోంది.

# 6500 mAh బ్యాటరీ, 50MP కెమెరాతో మోటోరొలా ఎడ్జ్ 70 ప్రో౦

ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ మోటోరొలా తన ఎడ్జ్ సిరీస్‌లో కొత్త స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. ఎడ్జ్ 70 ప్రో౦ పేరిట ప్రీమియం సెగ్మెంట్‌లో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. 6500పొూప్త బ్యాటరీ, 50 ఎంపీ కెమెరా, మీడియాటెక్ డైమెన్సిటీ ప్రాసెసర్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చింది. ధర, ఇతర వివరాలు ఇవీ..

మోటో ఎడ్జ్ 70 ప్రో౦ ప్రత్యేకతలు
6.8 అంగుళాల 1.5ఎ సూపర్ ఎఐం ఎక్స్‌ట్రీమ్ అమోలెడ్ క్వాడ్- కర్వ్‌డ్ డిస్‌ప్లే
144Hz రిఫ్రెష్ రేటు, 5,200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్
కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్
6500 ఎంఏహెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీ
90W వైర్డ్ టర్బో ఛార్జింగ్ + 15W వైర్‌లెస్ ఛార్జింగ్ సదుపాయం



సోనీ ఎల్‌వైటీ-710తో కూడిన 50MP ప్రధాన కెమెరా+ 50MP టెలిఫొటో కెమెరాం 50వీూ అల్ట్రావైడ్, మ్యాక్రో కెమెరా
ముందువైపు 50వీూ సెల్ఫీ కెమెరా
మిలిటరీ గ్రేడ్ డ్యూరబిలిటీ, IP68, IP69రేటింగ్
ఆండ్రాయిడ్ 16 ఆధారిత హలోయూఐ
3 ఓఎస్ అప్‌డేట్స్, ఐదేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్లు మీడియాటెక్ డైమెన్సిటీ 8500 ఎక్స్‌ట్రీమ్ ప్రాసెసర్‌డాల్బీ అట్మాస్, హై రిజల్యూషన్ ఆడియోతో కూడిన స్టీరియో స్పీకర్స్ సదుపాయం

**ధర ఎంత?**
Motorola Edge 70 Pro+ సింగిల్ వేరియంట్‌లో వస్తోంది. 12జీబీం256జీబీ వేరియంట్ ధర రూ. 47,999గా కంపెనీ నిర్ణయించింది. ఇది మూడు రంగుల్లో లభిస్తుంది. యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ హోల్డర్స్‌కు రూ. 3వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ రానుంది. లేదా ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ. 3 వేలు పొందొచ్చు. జూన్ 11 నుంచి ఫ్లిప్‌కార్ట్, మోటోరొలా వెబ్‌సైట్, సంబంధిత రిటైల్ స్టోర్‌లలో విక్రయానికి రానుంది.

# ప్రమాదకరంగా భారీ వృక్షం

## భారీ వర్షాలతో పొంచి ఉన్న పెను ప్రమాదం



**జమ్మికుంట, (సింగిడి) :** జమ్మికుంట పట్టణంలోని స్థానిక వర్తక సంగం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఒక మహా వృక్షం ఏ క్షణమైనా విరిగిపడే పరిస్థితి నెలకొంది. వర్తక సంఘం ఎదురుగా రెండంతస్తుల భవనం పక్కన భారీ వృక్షం గురువారం కురిసిన మనకు ఒక వైపుకు వంగి పోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వర్షానికి చెట్టు వంగిపోవడం భారీ వర్షాలు పడితే పూర్తిగా పడే అవకాశం ఉందని వెంటనే సంబంధిత శాఖ అధికారులు స్పందించి చెట్టుకొమ్మలు తీసివేయడం లేదా పూర్తిగా చెట్టును తీసివేయడం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే కంటే ప్రమాదం జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులపై ఉందని రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు.

ప్రభాతనవ SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 9-7-2026

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి

## వచ్చే వరకు విశ్రమించవద్దు

హైదరాబాద్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం, కరీంనగర్ నేతలకు ప్రత్యేక అభినందనలు



**కరీంనగర్, (సింగిడి):** ఘట్‌కేసర్ రాక్ కన్వెన్షన్‌లో మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ ముఖ్య అతిథులుగా హాజరై తెలంగాణలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, మేయర్ కొలగాని శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశ విరామ సమయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నేతలను జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు పరిచయం చేశారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావును శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్‌ను కూడా కరీంనగర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నితిన్ నబీన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల్లోకి వెళ్లి పోరాడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్ర–రాష్ట్ర సమన్వయంతోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమవు తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే వరకు క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తూ ప్రజా మద్దతు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కరీంనగర్ నగరపాలక సంస్థలో బీజేపీకి మద్దతు ఇచ్చిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్రుడి జ్ఞాపకార్థం అన్నదానం...


ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులు, సహాయకులకు భోజన వితరణ



**మెట్‌పల్లి, (సింగిడి):** చిన్ననాటి నుంచి కలిసి పెరిగి, స్నేహబంధాన్ని పంచుకున్న మిత్రుడు మైలారపు ప్రశాంత్ (సురేష్) అకాల మరణంతో విషాదంలో ఉన్న స్నేహితులు ఆయన జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఫ్రెండ్స్ కల్చరల్ సభ్యులు మంగళవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పట్టణ ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో రోగులు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ, ప్రశాంత్ సేవాభావం, స్నేహ శీలత అందరికీ ఆదర్శంగా నిలిచాయని, ఆయన స్మృతిని చిరస్థాయిగా నిలిపేం దుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిట్లుగు కార్తీక్, ఆగ సురేష్, కమటం భరత్, పారిపెల్లి రాజు, చిట్యాల అరుణ్, కోట రాజేందర్, బాలే రాజ్‌పాల్, కట్ట లక్ష్మణ్, పారిపెల్లి సుధాకర్, రాంపెల్లి నాగేష్, సోగాల అంజి, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపు సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

విద్యార్థులకు జిల్లాల వారీగా వసతి గృహాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర చైర్మన్‌కు వినతి




**కరీంనగర్, (సింగిడి):** మున్నూరు కాపు సంఘాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల కోసం జిల్లాల వారీగా వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కొత్తపల్లి మండలం బద్దిపల్లి మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని కోరారు. మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన ప్రతినిధులు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభి వృద్ధి కార్యక్రమాల అమలు, యువతకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిం చడం, అర్హులకు ఆర్థిక సహాయం అందించడం వంటి అంశాలను ప్రస్తావిం చారు. మున్నూరు కాపు కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. వినతులను స్వీకరించిన రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మున్నూరు కాపు సమాజ అభ్యున్నతే తన లక్ష్యమని పేర్కొన్నారు. సంఘాల బలోపేతం, విద్యార్థుల వసతి గృహాల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సందీప్ పటేల్‌తో పాటు పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## షూటింగ్‌లో సిద్ధార్థ విద్యార్థినికి రజత పతకం

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన హైద్రికకు అభినందనలు

సిద్ధార్థ పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి




**కరీంనగర్, (సింగిడి)::** కరీంనగర్‌కు చెందిన సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థిని కె. హైద్రిక తెలంగాణ 12వ రాష్ట్ర స్థాయి షూటింగ్ ఛాంపియన్‌షిప్--2026లో రజత పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఇటీవల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎనిమిది రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 1,260 మంది షూటర్లు పాల్గొన్నారు. ఇందులో సిద్ధార్థ విద్యాసంస్థల్లో 9వ తరగతి చదువుతున్న కె. హైద్రిక సబ్ జూనియర్స్ బాలికల విభాగంలో ప్రతిభ కనబర్చి రజత పతకం అందుకుంది. అలాగే అక్టోబర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థినిని అభినందించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ పెరుగుతాయని, విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ దాసరి స్వప్న రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని హైద్రికను అభినందించారు.

## హోంగార్డులపై వేధింపులు ఆపాలి

అన్యాయ బదిలీలను వెంటనే రద్దు చేయాలి


డీజీపీకి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి



**జమ్మికుంట, (సింగిడి)::** రాష్ట్రంలో ప్రజల భద్రత కోసం రాత్రిం బవళ్లు సేవలందిస్తున్న హోంగార్డులను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ డీజీపీ వెంటనే జోక్యం చేసుకుని హోంగార్డుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 16 వేల మంది, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 1,100 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. స్వల్ప వేతనంతో కుటుంబాలను పోషిస్తున్న హోంగార్డులను వందల కిలోమీటర్ల దూరాలకు బదిలీ చేయడం వల్ల వారు తీవ్ర ఆర్థిక, కుటుంబ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హుజూరాబాద్, వేములవాడ, మంథని, సిరిసిల్ల తదితర ప్రాంతాల మధ్య హోంగార్డులను తరచూ బదిలీ చేయడం వల్ల వారి జీవనం భారంగా మారిందన్నారు. నెలకు సుమారు రూ. 30 వేల వేతనం పొందే హోంగార్డులు ప్రతిరోజూ దూరప్రాం తాలకు ప్రయాణించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి ఈ బదిలీలను వెంటనే పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో హోంగార్డుల నుంచి అక్రమ వసూళ్లు జరిగినట్లు అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం కొంతమంది హోంగార్డులను ప్రతిపక్ష నాయకులను కలిశారనే పేరుతో బెదిరించడం, వారి వివరాలు సేకరించాలని ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వా మ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయని విమర్శించారు. హోంగార్డులను వీలైనంత వరకు వారి సొంత జిల్లాల్లో లేదా కొత్త జిల్లా పరిధిలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, అన్యాయ బదిలీలను వెంటనే రద్దు చేసి హోంగార్డులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డీజీపీని కోరారు.

## కొత్తపల్లి చేనేత సంఘ విజేతలకు గంగుల కమలాకర్ అభినందనలు

చేనేత సహకార సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచన



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి చేనేత సహకార సంఘ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మంగళవారం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విజేతలకు శాలువాలు కప్పి సన్మానించిన గంగుల కమలాకర్, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. చేనేత సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు దూస మునీందర్, ఉపాధ్యక్షుడు నడిమెట్ల చంద్రమౌళి, కోశాధికారి సిరిపురం హనుమండ్లు, డైరెక్టర్లు ఎలిగేటి రాజేశం, కోడూరి రాజేశం, బీఆర్ఎస్ నాయకులు జమీల్ ఉద్దీన్, ఎస్కే బాబా, రాంబాబు, శ్రీకాంత్, ఫక్రుద్దీన్, సుధాకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ లక్ష్యం...





**జమ్మికుంట, (సింగిడి):** ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో నిరు పేదలైన లబ్ధిదారులకు సంక్షేమం అభివృద్ధి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది, 30 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. నిరుపేదలు పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో అండగా ఉంటుందని, ఇప్పటివరకు హుజురాబాద్ లో సుమారు 10కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశామని అన్నారు.

> నిరుపేద లబ్ధిదారులకు
> అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
> సీఎంఆర్ఎఫ్ చెక్కులను
> పంపిణీ చేసిన ప్రణవ్
> పారదర్శకంగా
> సంక్షేమ పథకాల అమలు
> ఎవరైనా అవినీతికి పాల్పడితే
> కఠిన చర్యలు తీసుకుంటాం..
> మీడియాతో నియోజకవర్గం ఇంచార్జ్..

**ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకత పాటిస్తున్నాం..**
**డబ్బులు అడిగితే సస్పెండ్ కి వెనకాడం..**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పారదర్శకతను పాటిస్తున్నామని త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వబోతున్నామని అన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ఏవరైనా డబ్బులు అడిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ప్రజా ప్రజాప్రతి నిధులు, మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఆర్టీఐ అస్త్రం..!

మాజీ రెవెన్యూ అధికారిపై రికార్డులు కోరిన బీజేపీ కౌన్సిలర్లు...

ఇంటి నంబర్లు, శానిటేషన్ బిల్లులు, స్కూల్ సర్టిఫికెట్ల వివరాల కోసం దరఖాస్తు



**మెట్‌పల్లి, (సింగిడి):** పట్టణ మున్సిపాలిటీలో గతంలో రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించిన మాజీ రెవెన్యూ అధికారి ఓరుసు అక్షయ్ కుమార్ సేవాకాలానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్లు మంగళవారం సమాచార హక్కు చట్టం–2005 సెక్షన్ 6(1) కింద ఆర్టీఐ దరఖాస్తు సమర్పించారు. మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. దరఖాస్తులో అక్షయ్ కుమార్ మెట్‌పల్లి మున్సిపాలిటీలో బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి బదిలీ అయ్యే వరకు రెవెన్యూ శాఖలో నిర్వహించిన విధుల పూర్తి వివరాలు అందించాలని కోరారు. అలాగే అర్బన్ కాలనీతో పాటు పట్టణ పరిధిలో జారీ చేసిన ఇంటి నంబర్లు, వాటికి సంబంధించిన అధికారిక రికార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన కాలంలో చేపట్టిన పనులు, వాటికి సంబంధించిన బిల్లులు, పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు జారీ చేసిన శానిటేషన్ సర్టిఫికెట్ల వివరాలను కూడా అందించాలని ఆర్టీఐ దరఖాస్తులో పేర్కొన్నారు. విధుల నిర్వహణలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు, అనుమానాలు ఉన్న నేపథ్యంలో పూర్తి అధికారిక రికార్డులను బహిర్గతం చేయాలని బీజేపీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.
ఆర్టీఐ ద్వారా లభించే సమాచారం ఆధారంగా తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు బోడ్ల రమేష్, అరిసె వనజ మురళి, అరిగెల అనుష, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా బచ్చు శివకుమార్

ఘనంగా సన్మానించిన బిజెపి శ్రేణులు




**జమ్మికుంట, (సింగిడి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన బచ్చు శివకుమార్ (శివన్న) ఇటీవల భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బచ్చు శివకుమార్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణ, సేవా దృక్పథాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతలను అప్పగించిందని నాయకులు పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, హిందూ దేవాలయాల పరిరక్షణ, ధార్మిక కార్యక్రమాల అభివృద్ధి, పార్టీ బలోపేతానికి బచ్చు శివకుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎండోమెంట్ విభాగానికి సంబంధించిన అంశాల్లో ఆయన అనుభవం పార్టీకి మరింత ఉపయోగ పడుతుందని, జిల్లాలోని దేవాలయాల అభివృద్ధి, భక్తుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బచ్చు శివకుమార్, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ఎండోమెంట్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. దేవాలయాల పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారం, భక్తుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు. నాయకులు మాట్లాడుతూ, బచ్చు శివకుమార్ నియామకం జమ్మికుంట పట్టణానికే గర్వకారణమని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా వ్యాప్తంగా ధార్మిక, సామాజిక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారని పేర్కొన్నారు.
ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, టంగుటూరి రాజ్‌కుమార్, సంపెల్లి సంపత్‌రావు, పొనగంటి రవికుమార్ , (పీజేఆర్), కొండ్ల నగేష్, కడెం సతీష్ ,యాంసాని సమ్మయ్య, సిరియాల విజయ్‌కుమార్, శ్రీనివాస్, మల్లికార్జున్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బచ్చు శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.
"పార్టీ బలోపేతం -- ధార్మిక సేవే లక్ష్యం"
ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన బచ్చు శివకుమార్ పార్టీ ఆశయాల సాధనతో పాటు దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తారని నాయకులు ఆకాంక్షించారు. ఈ నియామకం పట్ల జమ్మికుంట పట్టణ బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

రోడ్డు భద్రతకు విద్యార్థులు

## రాయబారులుగా మారాలి

ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచి ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపు: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం




**కరీంనగర్, (సింగిడి):** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు ట్రాఫిక్ నియమాల అమలులో రాయబారులుగా ముందుండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ సూచించారు. కరీంనగర్ నగరంలోని జ్యోతినగర్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన "భద్రత అందరికీ" అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డు సూచికల చార్ట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని తెలిపారు. 18 సంవత్సరాలు నిండకముందు, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎలాంటి మోటారు వాహనాలు నడపరాదని విద్యార్థులకు సూచించారు. ట్రాఫిక్ నియమాలను స్వయంగా పాటించడంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్వహించిన రోడ్డు భద్రత ప్రశ్నోత్తర పోటీల్లో విజేతలకు ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులను బహుమతులుగా అందజేశారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పిస్తున్న ఐవైఎస్‌వో టీమ్ ఇండియా, సేఫర్ ఇండియన్ రోడ్స్ సభ్యుల సేవలను కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ రెడ్డి, విశ్వనాథ్ బలరామ్, ఘనశ్యామ్ ఓజా, రూపక్ ముండాడా, మొహమ్మద్ అబ్దుల్ అస్లాం, అమీనా, ఉపాధ్యాయులు, సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణకు మరో పదేండ్లు.. సీఎంగా రేవంత్ రెడ్డి

బిఆర్ఎస్ పాలన అంతా అవినీతిమయం

అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు: సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**జమ్మికుంట, (సింగిడి)::** రాష్ట్రంలో మరో పదేండ్లు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉంటారని ఆయన పాలనలో రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి చెందుతుం దని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట లో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలన పూర్తిగా అవినీతిమయమని లక్షలాది కోట్లను మింగి రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చారని ధ్వజమెత్తా రు. అవినీతి పాలనకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చారని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుంటే ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నా రని ఆరోపించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంట్రవర్సీ వ్యాఖ్యలు చేయడం తప్ప నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన దాఖలాలు లేవని కేవలం ఫోటోలకు ఫోజులు ఇవ్వడమే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. ప్రతి బూత్ కి సంబంధించి ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని, బూత్ లెవెల్ ఆఫీసర్ వచ్చినప్పుడు ఓటర్లకు వారి అనుమానాలు నివృత్తి చేయడానికి బిఎల్ఏ లు కృషి చేయాలని సూచించారు. ప్రతి పది బూత్ లకు ఒక్కరితో జమ్మికుంట పట్టణానికి 4గురు కో ఆర్డినేటర్లు నియమించడం జరిగిందని, వారు నిరంతరం ఏజెంట్లతో సమన్వయం చేస్తూ వేగవంతం చేయాలని సూచించారు. కాళేశ్వరం కట్టి లక్షలకోట్లు దోచుకొని, కూళేశ్వరంగా మార్చి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా హామీలు నెరవేరుస్తూ పేదవాడి ప్రభుత్వంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ,దేశిని కోటి సాయిని రవి పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి, సజ్జు, పూదరి శివ రేణుక ,మున్సిపల్ కౌన్సిలర్లు మాచర్ల రాజు ఒగ్గు రమేష్ యాట్ల సునీత అశోక్ నాయకులు పొన్నగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు బీసీ సంక్షేమ సంఘం పిలుపు

30న తరగతుల బహిష్కరణతో కలెక్టరేట్, ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి




**కరీంనగర్, (సింగిడి):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని యథాత థంగా అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రూ. 8 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంఘం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక అల్ఫోర్స్ జూనియర్ కళాశాల, స్కూల్ ముట్టడించింది కళాశాలల బహిష్కరణ చేపట్టి జిల్లా కలెక్టరేట్లు, ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను ముట్టడించనున్నట్లు తెలిపింది. ఫీజుల బకాయిలు విడుదల కాకపోవడంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, పీజీ, డిగ్రీ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు విద్యాసంస్థలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పేర్కొంది. దీంతో ఉద్యోగ అవకాశాలు పొందిన వారు, విదేశాల్లో ఉన్నత విద్యకు ఎంపికైన విద్యార్థులు, ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి పొందినవారు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే బకాయిలను విడుదల చేసి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేసింది.

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను కలిసిన

## మేయర్ కొలగాని శ్రీనివాస్

నగర అభివృద్ధి, ప్రజాసేవలపై దిశానిర్దేశం. కరీంనగర్ కార్పొరేషన్‌కు మరింత గుర్తింపు తీసుకురావాలని సూచన



**కరీంనగర్, (సింగిడి):** హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై బీజేపీ ఆధిపత్యం సాధించి, మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంపై నితిన్ నబిన్ మేయర్‌ను అభినందించి శాలువాతో సత్కరించారు. నగరపాలక సంస్థకు మంచి గుర్తింపు తీసుకువచ్చేలా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేయాలని సూచించారు. అనంతరం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పరిశీలకుడు సునీల్ బన్సల్‌ను కూడా మేయర్ కలిశారు. కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ మేయర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ జాతీయ అధ్యక్షుడు స్వయంగా అభినందించడం తనకు చిరస్మరణీయమని తెలిపారు. వారి సూచనలకు అనుగుణంగా కరీంనగర్ నగరపాలక సంస్థను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రస్తుతం స్మార్ట్ సిటీ, పట్టణాభివృద్ధి నిధులతో నగరంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలు, ప్రతి డివిజన్ సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

### డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుపై ఎమ్మెల్యేకు వినతి



**కోదాడ, (సింగిడి):** కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని బీజేపీ నాయకులు మంగళవారం కలిసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, మౌలిక వసతుల కల్పనపై వినతిపత్రం అందజేశారు. అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని, కాలనీల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు జనార్దన్‌రావు, రమేష్ నాయక్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.

పల్లిపాడు పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ దివాకర





**ఖమ్మం, (సింగిడి):** ప్రభుత్వ విద్యా సంస్థ లలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, తరగతి గదులు, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, వంటగది నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ దివాకర టిఎస్ మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం గుడ్డు, వెజిటబుల్ బిర్యానీ, పప్పు, సాంబారు అందిస్తున్నారా, ఆహారం పరిశుభ్రంగా తయారవుతోందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో కీలకమని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వినియోగించాలని, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేసి తాజా కూరగాయలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కొణిజెర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమీషనర్ రామచందర్ రావు, ఎంఈవో చావా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# బీఎల్‌వోలు ఫారం నింపడంలో అవసరమైన సహకారం అందించాలి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో ఎన్యూమరేషన్ ఫారాలు నేరుగా ఓటర్లకే అందజేయాలి: కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్‌కర్నూల్, (సింగిడి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) తమ పరిధిలోని ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను నేరుగా అందజేసి, వాటిని పూర్తిగా నింపించి తిరిగి సేకరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. ఓటర్లు కూడా ఈ ప్రక్రియను అత్యంత బాధ్యతగా తీసుకుని, ఫారాలను సక్రమంగా పూరించి బీఎల్‌వోలకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని 24వ వార్డు, రాంనగర్ కాలనీ 107 వ పోలింగ్ కేంద్రం పరిధిలో బీఎల్‌వోలు చేపడుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బీఎల్‌వోలతో మాట్లాడి పంపిణీ, సేకరణ ప్రక్రియపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు, గత ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నవారు కూడా తప్పనిసరిగా బీఎల్‌వోలు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి తిరిగి ఇవ్వాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. ఫారాన్ని సమర్పించని పక్షంలో రూపొందించనున్న కొత్త ఓటరు జాబితాలో వారి పేర్లు నమోదు కాకపోవచ్చని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో పేర్లు ఉన్న ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలోని మొదటి, మూడో భాగాలను పూర్తిగా పూరించి, తాజా పాస్‌పోర్ట్ సైజు ఫొటోను అతికించి, సంతకం చేసి ఒక ప్రతిని బీఎల్‌వోకు అందజేయాలని, బీఎల్‌వో నుంచి రసీదు తీసుకుని తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం నింపడంలో ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే బీఎల్‌వోలను సంప్రదించి వారి సూచనల మేరకు వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ఫారాల నిపండంపై బీఎల్‌వోలకు ఇప్పటికే సమగ్ర శిక్షణ ఇచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. బీఎల్‌వోలు సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి ఆధారంగా జూలై 31 నాటికి ముసాయిదా ఓటరు జాబితాను సిద్ధం చేసి అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచనున్నట్లు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ప్రజలందరూ ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సహకరించి, తమ ఓటరు హక్కును పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీవో అర్చన, నాగర్ కర్నూల్ తహసిల్దార్ తాబితారాణి, డిటీ కిరణ్ కుమార్ బిఎల్ఓ దేవి తదితరులు ఉన్నారు.

# నర్సరీ, కంపోస్ట్ షెడ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఆయిల్ పామ్ సాగుతో రైతుల ఆదాయం పెంచాలి: కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (సింగిడి):** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తండా గ్రామ పంచాయతీని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం సందర్శించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని, కంపోస్ట్ షెడ్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడి నర్సరీ నిర్వహణ, కంపోస్ట్ తయారీ విధానాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి, మొక్కల పెంపకం, సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ "గ్రామ పంచాయతీ నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలను ఉత్పత్తి చేసి, హరితహారాన్ని విజయవంతం చేయాలి. కంపోస్ట్ షెడ్లను సద్వినియోగం చేసుకొని సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని పెంచాలి. రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోంది. తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ సాగును రైతులు విస్తృతంగా చేపట్టాలి. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సబ్సిడీలపై పూర్తి అవగాహన కల్పించాలి. గ్రామ స్థాయిలో స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏపీవో, వ్యవసాయ అధికారి, సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణంలో భాగస్వామ్యం.. సేవాభావానికి ప్రతీకగా రూ.5 లక్షల విరాళం



**భిక్నూర్, (సింగిడి):** భిక్నూర్ మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయ నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజిక సేవకులు గన్నవరం చంద్రమౌళీశ్వర్ రెడ్డి రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. రామాలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలనే సేవాభావంతో ఆయన ప్రకటించిన ఈ విరాళం ప్రజలను ఎంతో ఆనందానికి గురిచేసింది. ఆలయ నిర్మాణానికి ఆయన అందిస్తున్న సహకారం ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. ప్రజలు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గన్నవరం చంద్రమౌళీశ్వర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి సన్మానం చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ గొల్లపల్లి వినోద్ కుమార్ గౌడ్, ఎంపీటీసీ డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, టెంపుల్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, ఆలయ వాస్తు పరిశీలకులు శంకరప్ప, కందడి బాల్ రెడ్డి, బీవీఎస్ నాయకులు శ్రీ రవీందర్ రెడ్డి, అఖిలపక్ష నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.


## బీజేపీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ అర్వింద్



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** బీజేపీ సీనియర్ నాయకులు గుండాల సురేష్ మాతృమూర్తి ఇటీవల మరణించడంతో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గురువారం వారి స్వగ్రామానికి వెళ్లి దివంగత మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గుండాల సురేష్‌ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దివంగత మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఎంపీ అరవింద్ ఆకాంక్షించారు. ఎంపీ వెంట రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్ మల్యాల మహేందర్, 27వ డివిజన్ కార్పొరేటర్ కల్లే అర్జున్ చిరంజీవి, బీజేపీ నాయకులు బాలకిషన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పని సరిగా పూర్తి చేయాలి

నగర డీసీసీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి)::** నిజామాబాద్ అర్బన్ పరిధిలోని ఓటర్లు తమ ఓటరు వివరాలను సరిచూసుకోవడానికి, అవసరమైన మార్పులు చేసుకోవడానికి లేదా నవీకరించుకోవడానికి ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని నిజామాబాద్ నగర డీసీసీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ సూచించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఐఆర్ ప్రక్రియ అర్బన్ కోఆర్డినేటర్ ఆకుల లలిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఓటరు ధ్రువీకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫారం నింపే విధానం, సమస్యలు ఎదురైతే ఎవరిని సంప్రదించాలనే అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఆయన వివరించిన ప్రకారం, ఓటర్లు ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాన్ని రెండు విధాలుగా పూర్తి చేయవచ్చు. ఆఫ్‌లైన్ విధానంలో సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ) ఇంటికి వచ్చి ఫారాన్ని అందజేస్తారు. ఫారంలో ఓటరు పేరు, తండ్రి లేదా భర్త పేరు, పుట్టిన తేదీ, తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, పాత ఓటరు గుర్తింపు కార్డులోని ఎపిక్ నంబర్ నమోదు చేయాలి. ఆధార్ నంబర్ ఉంటే నమోదు చేయవచ్చని, అయితే అది తప్పనిసరి కాదని పేర్కొన్నారు. ప్రస్తుత మొబైల్ నంబర్ నమోదు చేయడంతో పాటు చివరలో సంతకం లేదా వేలిముద్ర వేయాలని తెలిపారు. అనంతరం రెండు నుంచి మూడు రోజుల తర్వాత బీఎల్ఓ ఇంటికి వచ్చి పూర్తి చేసిన ఫారాన్ని సేకరిస్తారని చెప్పారు. అలాగే ఓటర్లు బీఎల్ఓ కోసం వేచి ఉండకుండా కేంద్ర ఎన్నికల సంఘం అధికారిక ఈసీఐ ఓటర్స్ పోర్టల్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో ఫారాన్ని సమర్పించవచ్చని వివరించారు. మొబైల్ నంబర్, ఓటీపీ ద్వారా లాగిన్ అయిన తర్వాత "ఫిల్ ఎన్యూమరేషన్ ఫామ్ (ఎస్ఐఆర్)" ఎంపికను ఎంచుకుని, ఎపిక్ నంబర్ నమోదు చేసి వివరాలను పరిశీలించి ఫారాన్ని పూర్తి చేయవచ్చని తెలిపారు. ఎస్ఐఆర్ ఫారం నింపడంలో సమస్యలు ఎదురైనా, బీఎల్ఓ ఇంటికి రాకపోయినా లేదా ఓటరు గుర్తింపుకార్డుకు సంబంధించిన ఇతర సందేహాలు ఉన్నా, నిజామాబాద్ అర్బన్ పరిధిలోని మున్సిపల్ జోన్ కార్యాలయాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు బొబ్బిలి రామకృష్ణ తెలిపారు. ఈ కేంద్రాల్లో ప్రజలకు సూచనలు, సలహాలు అందించడంతోపాటు సంబంధిత బీఎల్ఓల వివరాలను కూడా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మనోహర్, రాజేంద్ర ప్రసాద్, రాజు ఆకుల, రాజేష్, శంకర్, పోల ఉష, స్వప్న, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**కల్వకుర్తి (సింగిడి):** నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను సూచించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి, పారదర్శక విచారణ ద్వారా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. డయల్ 112 ద్వారా వచ్చే కాల్స్ పై త్వరిత గతిన స్పందిస్తూ, బాధితులకు సకాలంలో సహాయం అందించాలని బ్లూ కోర్ట్ సిబ్బందికి సూచించారు. అలాగే స్థానిక రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకొని వారి కదలికలపై నిరంతర నిఘా పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో విధులు నిర్వర్తించే విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్, సైబర్ క్రైమ్ వారియర్, సీసీటీఎన్ఎస్ ఇంచార్జ్ ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించి వారి విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకుంటూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సై కురుమూర్తిని ఆదేశించారు. ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది కనబరిచిన క్రమశిక్షణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు వ్యవస్థ మరింత బలోపేతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆకాంక్షించారు.

# కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తాం

మున్సిపల్ సానిటరీ అధికారి



**ఆర్మూర్, (సింగిడి)::** కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాలితే అట్టి దుకాణాలను చేస్తామని ఆర్మూర్ మున్సిపల్ సానిటరీ సూపర్వైజర్ అధికారి నరేందర్ మాట్లాడుతూ హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో ఆర్మూర్ మున్సిపల్ సానిటరీ సూపర్వైజర్ నరేందర్ ఆధ్వర్యంలో పలు మున్సిపల్ సిబ్బంది తో పాటు గురువారం రోజున మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, పలు హోటలలో ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మున్సిపల్ అధికారులు సైతం విస్తుపోయేలా, నివ్వెర పోయేలా పలు నిజాలు వెలుగుచూసాయి. పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, హోటళ్లలో కుళ్ళిపోయిన కోడిగుడ్లు, పాడైపోయిన చికెన్, వెజ్ మంచూరియా, చికెన్ మంచూరియా కల్తీ ఆహార పదార్థాలను అధికారులు గుర్తించారు. అదేవిధంగా హోటల్ల లోను గడువు ముగిసిన సాసులను, వండిన ఆహారాలను, మిగిలిపోయిన పుటికీ వాటిని ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి మరుసటి రోజు అట్టి పదార్థాలనే, హోటల్ల లో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో విక్రయిస్తున్నట్లు అధికారులు తేటతెల్లమ్ చేశారు. దీంతో ఆర్మూర్ మున్సిపల్ సానిటరీ సూపర్వైజర్ అధికారి నరేందర్ మాట్లాడుతూ, పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతలను, ఇతర ప్రాంతాలలో నుండి ఆస్పత్రులకు వచ్చే, ఇతరత్రా పనులను నిమిత్తం వచ్చే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కల్తీ ఆహార పదార్థాలను, పాడైపోయిన, కుళ్లిపోయిన ఆహారాం దార్థాలను వేడి చేసి విక్రయించడం పట్ల ఆ హోటల్ల నిర్వాహకులపై, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులపై 5000 రూపాయల చొప్పున జరిమానా మున్సిపల్ అధికారులు విధించారు. అంతే కాకుండా ఇకనుండి ప్రతి వారవారం అనుకోకుండా ఆకస్మికంగా దాడులు నిర్వహిస్తామని, ఆ హోటల్లో గాని, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో గాని, ఇతర దుకాణాలలో గాని కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తే జరిమానాలు విధించడం జరగదని, ప్రభుత్వ నిబంధనల మేరకు శాఖ పరంగా దుకాణాలను చేస్తామని మున్సిపల్ సానిటరీ సూపర్వైజర్ అధికారి నరేందర్ నిర్వాహకులకు, యాజమాన్యాలకు హెచ్చరించారు. ప్రతి హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, ఇతరాత్ర దుకాణాలలో కల్తీ ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయించవద్దని, నాణ్యతతో కూడిన ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలను అందించాలని, లేనియెడల కంటిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

# డ్రగ్స్ ముప్పుపై యువతకు చైతన్యం




**భిక్నూర్, (సింగిడి):** మండల కేంద్రంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో తెలంగాణ విశ్వవిద్యాలయం సౌత్ క్యాంపస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మూడో రోజు కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం సమష్టిగా కృషి చేస్తేనే డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై యువతలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ గొల్లపల్లి వినోద్ కుమార్ గౌడ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎస్ఐ దీపిక, ఎస్ఐ మధుసూదన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అంజయ్య, డాక్టర్ హరిత, వార్డు సభ్యులు చంద్రకళ – వీరేశం, శశికుమార్, భవాని – ధర్మస్వామి, సులోచన – రమేష్, మహిళా సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు, శ్రీనివాస్, సీఐలు, మహిళలు, వాలంటీర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దళిత కుటుంబానికి న్యాయం జరిగేనా..?

దళిత కుటుంబం పై దాడిని కండించిన కాంగ్రెస్ నాయకులు

జిల్లాల శివ కృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలి

దాడి చేసిన 49వ డివిజన్ కార్పొరేటర్ కుటుంబం పై తక్షణమే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

పరమర్శించిన కాంగ్రెస్ పార్టీ టౌన్, డివిజన్ అధ్యక్షులు కౌడగాని, పుల్లూరి, గుంపుల



**కొత్తగూడెం, (సింగిడి):** ఇటీవల 49వ డివిజన్‌లో జరిగినట్లు చెప్పబడుతున్న దాడి ఘటనలో బాధిత దళిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం పరామర్శించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడగని పరమేష్ యాదవ్, డివిజన్ నాయకుడు పుల్లూరి కుమార్, గుంపుల మహేష్ ఇతర నాయకులు బాధిత కుటుంబ సభ్యులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోడగని పరమేష్ యాదవ్ మాట్లాడుతూ... దాడి జరిగిన దళిత కుటుంబానికి న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించ్చారు. జిల్లాల శివ కృష్ణ కుటుంబం పై దాడి చేసిన వ్యక్తుల పై సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన బాధ్యుల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవా లని పోలీసు అధికారులను కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, వారి ఫిర్యాదు పై నిబంధనల మేరకు అవసరమైతే ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 49వ డివిజన్‌లో ప్రజాప్రతినిధుల వ్యవహారశైలిపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని, ఈ విషయాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న దృష్టికి తీసుకెళ్లి పార్టీ అధిష్ఠానం తో పాటు ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరావురికి నివేదిస్తామని తెలిపారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, చట్టపరమైన న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. అలాగే, ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపి నిందితులపై తగిన చర్యలు తీసుకోకపోతే దళిత సంఘాలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ కౌన్సిలర్, 49వ డివిజన్ మాజీ అభ్యర్థి కనుకుంట్ల కుమార్, ఎరుకల రామారావు, బాల ప్రసాద్ పాసి, చెనగరపు నాగేష్, గుంపుల మహేష్, మద్దెల అజయ్, కనిగంటి చంద్రరావు, నాతరి శ్రీనివాస్, కందిరాజు, హతియా, యేసురత్నం, సరోజ, అనూష, శాంతి, ఎండి నవీన్, కొండ్రా నాయనల్లు, భాషిత్, ముంతమల్ల రాధా, వంగ రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సిన్ ల ద్వారా నివారించ దగ్గ జబ్బుల పై ప్రైవేటు వైద్యులకు అవగాహన




**ఖమ్మం, (సింగిడి):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీకాల ద్వారా నివారించగల వ్యాధులు అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. డి. రామారావు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, టీకాల ద్వారా నివారించగల వ్యాధులను పూర్తిగా నియంత్రించాలంటే ప్రభుత్వ, ప్రైవేటు వైద్య రంగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యు ఐ పి కింద ప్రతి అర్హత కలిగిన చిన్నారికి నిర్ణీత సమయానికి టీకాలు అందించడం ద్వారా మీజిల్స్,, రుబెల్లా, పోలియో, డిఫ్తీరియా, పెర్టుసిస్, టిటానస్, హెపటైటిస్–బి, క్షయవ్యాధి, రోటా వైరస్ డయేరియా, జపనీస్ ఎన్సెఫలైటిస్ వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించ వచ్చని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డా. మోతియా ప్రోగ్రాం ఆఫీసర్ డిస్టిక్ ట్రైనింగ్ టీం,, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం, వ్యాధుల పర్యవేక్షణ, నివేదికల సమర్పణ, కేసుల గుర్తింపు, వ్యాధి నియంత్రణ చర్యలు టీకా కార్యక్రమం ప్రాముఖ్యతపై సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రైవేట్ ఆసుప త్రుల పిల్లల డాక్టర్లు స్కిన్ డాక్టర్లు ను ఉద్దేశించి, జ్వరం ఒంటిపై దద్దుర్లు లక్షణాలతో వచ్చే పిల్లల కేసులను తప్పనిసరిగా గుర్తించి, ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మాలో పూర్తి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయానికి వెంటనే అందజేయాలని కోరారు. అదేవిధంగా సంబంధిత పిల్లల తల్లిదండ్రుల పూర్తి చిరునామా, మొబైల్ నం బర్లు నమోదు చేయాలని సూచించారు. ఈ సమా చారం ఆధారంగా ప్రభుత్వ తరఫున సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది క్షేత్రస్థాయిలో ఫాలోఅప్ నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు, టీకాల స్థితి పరిశీలన, కుటుంబ సభ్యుల ఆరోగ్య పర్యవేక్షణ ఇతర ప్రజారోగ్య చర్యలను చేపడతారని వివరించారు. ఇటువంటి సమయాను కూల సమాచారంతో వ్యాధుల వ్యాప్తిని అరికట్టడం, ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం మరింత సులభమ వుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డా. సాయి కుమార్, మెడికల్ ఆఫీసర్,, డా. చేతన్, మెడికల్ ఆఫీసర్, డా. అమీనా నాజ్, మెడికల్ ఆఫీ సర్, శిక్షకులుగా పాల్గొని వ్యాక్సిన్ ద్వారా నివారిం చదగ్గ జబ్బులు, గుర్తింపు, కేసుల నివేదికలు,, ఏ ఈ ఎఫ్ ఐ కేసులు, కోల్డ్ చైన్ నిర్వహణ వ్యాధి నియంత్రణ చర్యలపై సమగ్ర శిక్షణ అందించారు. ప్రతి అనుమానిత కేసును సకాలంలో నివేదించడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు సహకరించాలని జిల్లా వైద్య ,ఆరోగ్య అధికారి డా.డి. రామారావు పిలుపు నిచ్చారు.

# జిల్లాలో 90 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి



**గద్వాల బ్యూరో (సింగిడి):** జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ మేరకు జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 90.99 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు పూర్తి, సరైన వివరాలతో నింపి సంబంధిత బీఎల్‌వోలకు తిరిగి అందించేలా ప్రజలను చైతన్యపరచాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి, ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. జూన్ 25వ తేదీ నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసి, సెప్టెం బర్ 28 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, వాటి పరిశీలన అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎన్నికల విభాగం అధికారి మంజుల, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 9-7-2026

## దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

పెండింగ్ లేకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, (సింగిడి):** ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 169 దరఖాస్తులు అందగా, గృహ నిర్మాణ శాఖకు అత్యధికంగా 67, కరీంనగర్ నగరపాలక సంస్థకు 54 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వేధింపులపై చర్యలు తీసుకోవాలి

జమ్మికుంటలోని రెండు ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని కలెక్టర్‌కు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పేరెంట్స్ కమిటీ వినతి

**కరీంనగర్, (సింగిడి):** తెలంగాణ ఎస్సీ, ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. జమ్మికుంటలోని న్యూ మిలీనియం డే అండ్ రెసిడెన్షియల్ పాఠశాల, విద్యోదయ డే అండ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను వేధిస్తున్న యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆసాని సమ్మిరాజు నేతృత్వంలో ఈ వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం పేద దళిత, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని అమలు చేస్తుంటే, ఆయా పాఠశాలలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని కమిటీ ఆరోపించింది. గత రెండేళ్లుగా విద్యార్థులకు అందించాల్సిన దుస్తులు, నోట్ పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రిని ఇవ్వకపోవడంతో పాటు, ఉచిత విద్య పొందుతున్న విద్యార్థుల నుంచి భోజన, వసతి, దుస్తుల ఇతర ఖర్చుల పేరుతో అక్రమంగా రుసుములు వసూలు చేస్తున్నట్లు పేర్కొంది. రుసుములు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులను తోటి పిల్లల ముందే అవమానిస్తూ, పాఠశాలకు రావద్దని, భోజనం ఇవ్వబోమని బెదిరించి బలవంతంగా బదిలీ ధ్రువపత్రాలు తీసుకునేలా ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో పేద విద్యార్థులు చదువు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంది. విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్న ఆయా పాఠశాలల యాజమాన్యాలపై కఠినచర్యలు తీసుకోవడంతో పాటు, వాటి గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని కలెక్టర్‌ను కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు టి. రమేష్, ఆర్. సాగర్, బై రోకస్, జె. మాధవ్ పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ, పీజీ కళాశాలకు ఉత్తమ ఉపాధి-వృత్తిఅభివృద్ధి పురస్కారం

కళాశాల చైర్మన్ వూటుకూరి రవీందర్ రెడ్డి



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్‌కు చెందిన అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ, పీజీ కళాశాలకు జాతీయ స్థాయి "ఉత్తమ ఉపాధి కల్పన-- వృత్తిఅభివృద్ధి పురస్కారం-2026" లభించింది. ఈ పురస్కారాన్ని కళాశాల చైర్మన్ వూటుకూరి రవీందర్ రెడ్డి జూలై 4న ఢిల్లీ ఎన్సీఆర్‌లోని గురుగ్రామ్‌లో నిర్వహించిన విద్యా ప్రతిభ పురస్కారాలు-2026 కార్యక్రమంలో స్వీకరించారు. అడ్రెస్సూర్ కన్సల్టెన్సీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 1983 ప్రపంచకప్ విజేత, మాజీ భారత క్రికెటర్, మాజీ బీసీసీఐ ఎంపిక కమిటీ చైర్మన్ సందీప్ పాటిల్ చేతుల మీదుగా పురస్కారం అందజేశారు. మాజీ భారత హై కమిషనర్ అంబాసిడర్ సంగీతా బహదూర్ తదితర ప్రముఖులు కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణలు అందించడం, సమర్థవంతమైన వృత్తి మార్గదర్శకత్వం ద్వారా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. చైర్మన్ వూటుకూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన విద్య, ఉత్తమ ఉపాధి అవకాశాలు, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు చైర్మన్ వూటుకూరి రవీందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# ఇంటికి ఒక మొక్క నాటడం మన నినాదం కావాలి

## మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్..





**జమ్మికుంట, (సింగిడి):** ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని అప్పుడే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందుతుందని భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపురం సమ్మక్క గద్దెల పరిసర ప్రాంతంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్ తో కలిసి మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. వన మహోత్సవంలో భాగంగా కేశవాపురం సమ్మక్క గద్దెల పరిసర ప్రాంతంలో మొక్కలు నాటి వాటికి రక్షణ గార్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని సమ్మక్క గద్దెల ప్రాంతంలో మొక్కలు నాటడం జరిగిందని ఇక్కడ ఉన్న విశాల ప్రదేశంలో ఎక్కువగా మొక్కలు [illegible] జామ వంటి మొక్కలు నాటడం ద్వారా మూగ జీవాలకు ఆహారాన్ని అందే విధంగా సహాయ పడ గలమని తెలిపారు. ఇలా పండ్ల మొక్కలు నాటడం ద్వారా కోతులు కూడా మానవ నివాస ప్రాంతాల్లోకి రాకుండా ఉంటాయని అలాగే దుబ్బ మల్లన్న ఆలయ పరిధితోపాటు ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్న మొక్కలు నాటడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ప్రతి మహిళ అందరు కూడా వారి నివాసం ఉంటున్న గృహాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలి తల్లి జన్మనిస్తే మొక్కలు పునర్జన్మ ఇస్తాయంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్,అర్పి స్వరూప, అంగన్వాడీ టీచర్ శివ భారతి, ఆశ వర్కర్ స్వప్న రమేష్, సతీష్, సురేష్, అంజి, కమలాకర్, అజయ్, సాయికిరణ్, నందు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మేయర్ శ్రీనివాస్



**కరీంనగర్, (సింగిడి):** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్త, దేశ సమైక్యత కోసం జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలను కరీంనగర్ నగరంలోని తీగల గుట్టపల్లిలో ఉన్న మేయర్ కార్యాలయంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మేయర్ మాట్లాడుతూ, దేశ సమైక్యత, జాతీయత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఆయన చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కాశ్మీర్ సంపూర్ణ విలీనం, దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ఆదర్శమని పేర్కొన్నారు.

## హుజురాబాద్‌లో ఘనంగా వనమహోత్సవం



**హుజురాబాద్, (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం లో భాగంగా సోమవారం హుజురాబాద్ పట్టణంలో విస్తృతంగా మొక్కలు నాటారు. పట్టణ ప్రవేశ మార్గంలోని కరీంనగర్ రోడ్డులో హనుమాన్ మోడ్రన్ రైస్ మిల్ సమీపంలో మొక్కలు నాటి పచ్చదన పరిరక్షణకు శ్రీకారం చుట్టారు. అలాగే 14వ వార్డులోని ఆర్య క్షత్రియ సంఘ భవనం వద్ద కూడా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ వనమహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని రోంటాల, రెవెన్యూ డివిజనల్ అధికారి జల కుమారి, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి. లత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి. కిరణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ పోలు వినయ్, గౌరవ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ మరమ్మతులకు కలెక్టర్‌కు వినతి



**కరీంనగర్, (సింగిడి):** డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ స్టేడియంలోని వాకింగ్ ట్రాక్ దెబ్బతిని గుంతలు ఏర్పడ డంతో వర్షపు నీరు నిలిచి వాకర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటూ, ట్రాక్‌ను తక్షణమే మరమ్మతు చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. నగరపాలక సంస్థ మేయర్, కమిషనర్‌లను కూడా కలిసి సమస్యను వివరించారు. అదేవిధంగా, ప్రస్తుతం వినియోగంలో లేని మరో వాకింగ్ ట్రాక్‌ను కూడా మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు త్వరలోనే మరమ్మతు పనులు చేపడతామని హామీ ఇచ్చారు. స్టేడియంలో వాకర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీనివాస్ గౌడ్ ట్రాక్ వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు, పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి, ముఖ్యంగా రాత్రి వేళల్లో వాకింగ్ చేసే మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి రమణరెడ్డి, చాడ రవీందర్ రెడ్డి, ఎం.ఎ. హమీద్, బండవరం సుమన్, మిర్యాల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కొరతతో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇండ్లు

అధిక ధరకు కొనలేక లబ్ధిదారుల అవస్థలు

తక్కువ ధరకే ఇసుకను సరఫరా చేయాలి: బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు డిమాండ్

ఇసుకపై బిజెపి నేతల నిరసన దీక్ష..



**జమ్మికుంట, (సింగిడి):** సముద్రం తలా పున పెట్టుకుని చాప ధూపకేడ్చినట్లు జమ్మికుంట పట్టణం మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్నప్పటికీ ఇసుక కోసం ప్రజలు అలమటిస్తున్నారని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు. సోమవారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అతి తక్కువ ధరకు ఇసుకను సరపర చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష చేపట్టారు. కొలకాని రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని అందుకోసం విడతలవారీగా లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. కానీ లబ్ధిదారులకు ఇసుక దొరకక 2000 రూపాయలకు ఒక ట్రాక్టర్ ఇసుక గతంలో లభించేదని ప్రస్తుతం 7000 చెల్లించినప్పటికీ ఒక ట్రాక్టర్ ఇసుక వారికి దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపడంతో మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుక సరఫరా నిలిచిపోయింది. ఇసుక సరఫరా నిలిచిపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం మధ్యలోనే ఆగిపోవ డంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల ఇంటి నిర్మాణం జరగకపోతే వారికి రావలసిన బిల్లులు రావని వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు లబ్ధిదారులను కోరుతున్నారు. కానీ ఇంటి నిర్మాణం జరగాలంటే ఇసుక దొరకాలి ఒక ట్రిప్పు ఇసుక ధర 7వేల రూపాయల నుండి 8 వేల రూపాయల ధర పలకడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఓ బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ధార్మిక సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్ బచ్చు శివకుమార్ కౌన్సిలర్ తూర్పాటి శంకర్ కొండ్ల నాగేష్ యాంసాని సమ్మయ్య తోపాటు పలువురు బిజెపి కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న కానిస్టేబుళ్ళు

ఎస్పీ ప్రశంసలు – నగదు రివార్డు





**జగిత్యాల ప్రతినిధి, (సింగిడి):** విధి నిర్వహణలో అప్రమత్తత, వేగవంతమైన స్పందన, మానవీయ దృక్పథంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన సంఘటన ఆదివారం సాయంత్రం మల్యాల పోలీస్ స్టేషన్ పరిధి లో చోటు చేసుకుంది. మల్యాల పీస్ కు చెందిన చెందిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి మరియు వేణులను జిల్లా ఎస్పి అశోక్ కుమార్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందిం చారు. వారి సేవలను గుర్తిస్తూ నగదు రివార్డును ప్రకటించారు. ఎస్పీ మాట్లా డుతూ, ప్రజల ప్రాణాలను కాపాడడం పోలీసుల అత్యున్నత బాధ్యత అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో స్పందించడం, మానవత్వంతో వ్యవహరించడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. విధి నిర్వహణలో నిబద్ధత, సేవా భావంతో పనిచేసిన కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, వేణులను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, ఇలాంటి సేవలు పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచుతాయని అన్నారు. నిన్న సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో, మల్యాల మండలంలోని నూకపల్లి గ్రామ శివారులో రైల్వే ట్రాక్‌పై ఓ గుర్తుతెలియని వ్యక్తి గాయాలతో పడిఉన్నాడని డయల్-100 ద్వారా సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి మరియు వేణు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఒక వ్యక్తి మానసిక పరిస్థితి సరిగా లేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు గుర్తించారు. తలకు తీవ్ర గాయమై రైల్వే ట్రాక్‌పైనే పడిఉండటంతో ప్రాణాపాయం ఉన్నట్లు గ్రహించిన పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అతడిని ట్రాక్‌పై నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం ప్రథమ చికిత్స అందించి, 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి గాయపడిన వ్యక్తిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.

# ముఖర్జీ సేవలు.. త్యాగం మరువలేనివి: బీజేపీ నాయకులు



**హుజురాబాద్, (సింగిడి):** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహనీయులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రత కోసం చేసిన సేవలు, త్యాగం చిరస్మరణీయమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా సోమవారం బీజేపీ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. నాయకులు ముందుగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, లిలి"ఒకే దేశం -- ఒకే జెండా -- ఒకే రాజ్యాంగం"లిలి అనే లక్ష్యంతో జీవితాంతం పోరాడిన మహనీయ దేశభక్తుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. జమ్మూ-కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి ఉండకూడదనే ఉద్దేశంతో లిలి"ఏక్ దేశ్ మే దో నిషాన్, దో విధాన్, దో ప్రధాన్ నహీ చలేంగే"లిలి అనే నినాదంతో ఉద్యమం చేపట్టిన ఆయన, 1953 జూన్ 23న కస్టడీలో ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం భారత రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని అన్నారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగానే కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆర్టికల్ 370 రద్దు ద్వారా శ్యాం ప్రసాద్ ముఖర్జీ కన్న కలలను, ఆశయాలను మోదీ ప్రభుత్వం సాకారం చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్, పట్టణ మాజీ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, పట్టణ కన్వీనర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రావుల వేణు, సెంట్రల్ ఫిల్మ్ బోర్డ్ సభ్యుడు సబ్బని రమేష్, తూముల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగిశెట్టి ప్రభాకర్, రిటైర్డ్ ఎంఈవో వీరస్వామి, సీనియర్ నాయకులు గూటం అశోక్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, యాంసాని శశిధర్, అంకతి శ్రీనివాస్, బోరగాల సారయ్య, గంట సంపత్, కొయ్యడ శ్రీనివాస్, కొలిపాక వెంకటేష్, కొడిమ్యాల పవన్, మంచికట్ల మురళి, బోడిగే రాధ, ఇల్లందుల ప్రణీత్, యాట రాజేష్, నీలం రవీందర్, మునిగంటి నాగరాజు, ఐత సందీప్, మొలుగురి అపర్ణ, నగేష్, కుసుమ సమ్మయ్య, పబ్బ రజినీకాంత్, దాసరి వీరయ్యతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెనూ పాటించకుండా విద్యార్థుల ఆరోగ్యంతో వంట సిబ్బంది చెలగాటం

విద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మున్సిపల్ చైర్మన్ బ్రుంగి రత్నమాల



**కల్వకుర్తి, (సింగిడి):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్న మాల ఆనంద్‌కుమార్ ఆరోపించారు. సోమవారం కల్వ కుర్తి మున్సిపాలిటీ 18వ వార్డులోని ప్రాథమిక పాఠశా లను మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,స్థానిక వార్డు కౌన్సి లర్ నాజియా మక్బూల్‌లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసే సిబ్బంది విధుల పట్ల తమ ఇష్టానుసారంగా వ్యవ హరిస్తున్నారని కల్వకుర్తి మండల విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్ ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. మున్సిపా లిటీ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్ మాట్లా డుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం వంట చేయకుండా మధ్యాహ్న భోజన వంట సిబ్బంది తమ ఇష్టం వచ్చినట్లుగా ఆహారం తయారు చేసి విద్యార్థులకు వడ్డిస్తున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన వంట సిబ్బంది ఇష్టారాజ్యం వల్ల నిరు పేద విద్యార్థులకు సరైన భోజనం అందక ఆకలితో ఇబ్బంది పడుతున్నారని నాణ్యతలేని ఆహారం వల్ల వారి ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో, ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న మధ్యాహ్న భోజన వంట సిబ్బందిపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోని మెనూ ప్రకారం నాణ్య మైన భోజనం అందించేలా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.

### కల్వకుర్తి మండల విద్యాధికారి స్పందన...

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట సిబ్బంది ఇష్టారాజ్య వ్యవహా రంపై కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్న మాల ఆనంద్ చేసిన ఫిర్యాదును స్వీకరించిన మండల విద్యాధికారి శంకర్ నాయక్ స్పందిస్తూ తక్షణమే ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల భోజన విషయంలో ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న మధ్యాహ్న భోజన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,నాయకులు సోఫీ,దున్న సురేష్,పడకంటి వెంకటేష్,మహేష్,తదితరులు ఉన్నారు.

# కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో కోర్టు ఆదేశాలు వెంటనే అమలు చేయాలి


పాత 'బాధ్యతల నిర్వహణ కమిటీ'కి తక్షణమే పరిపాలన అప్పగించాలని అధికారులకు వినతి



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ సహకార పట్టణ బ్యాంకుకు సంబంధించిన తెలంగాణ సహకార ట్రిబ్యునల్, వరంగల్ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే అమలు చేసి, బ్యాంకు పరిపాలనా బాధ్యతలను పాత బాధ్యతల నిర్వహణ కమిటీ (పీఐసీ)కి అప్పగించాలని కోరుతూ, సోమ వారం పాత కమిటీ పాలక వర్గం సభ్యులు తో కలిసి పర్సన్ ఇంచార్జి గడ్డం విలాస్ రెడ్డి జిల్లా సహకార అధికారి, సహ కార సంఘాల అదనపు రిజిస్ట్రార్, బ్యాంకు ప్రధాన కార్యనిర్వహణ అధికారికి వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. తెలంగాణ సహకార ట్రిబ్యునల్ ఐ.ఏ. నెం.163/2025, 166/2025 కేసుల్లో జూలై 1న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, 2025 నవంబర్ 1న ప్రకటించిన ఎన్నికల ఫలితా లపై నిలుపుదల ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. దీంతో ఎన్నికైన పాలకవర్గానికి బ్యాంకు వ్యవహారాల్లో పాల్గొనే హక్కు లేదని, వివాదాస్పద ఎన్నికలకు ముందు ఉన్న ,బాధ్యతల నిర్వహణ కమిటీ (పీఐసీ) నే రోజువారీ పరిపాలన నిర్వహించాలని ట్రిబ్యునల్ స్పష్టం చేసిందన్నారు. సహకార చట్టం ప్రకారం పాలకవర్గం పదవీకాలం ముగిసినా లేదా కోర్టు ఆదేశాలతో తొలగించబడినా, కోర్టు సూచించిన కమి టీకి వెంటనే బాధ్యతలు అప్పగించాల్సి ఉంటుందని తెలి పారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ పరిపాలనా బాధ్యతల బదిలీలో జాప్యం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. బ్యాంకు పాలన నిరాటంకంగా కొనసాగేందుకు, చట్టబద్ధ తను పరిరక్షించేందుకు పాత బాధ్యతల నిర్వహణ కమిటీకి తక్షణమే బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆదేశాల మేరకు బాధ్య తలు స్వీకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సభ్యులు ముక్క భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే లక్ష్యంగా సేవలు

మార్కెట్ కమిటీ చైర్మన్ నరసన్నకు ఘన సన్మానం



**కరీంనగర్, (సింగిడి):** రైతు సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ యార్డు సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్నను తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (టీఎన్‌జీఓఎస్) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీఓఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ కుటుంబం నుంచి ఎదిగిన ఆకుల నరసన్న రైతుల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. మార్కెట్ యార్డులో మౌలిక వసతుల కల్పన, పారదర్శక పరిపాలనకు ప్రాధాన్యం ఇస్తూ రైతు ప్రయోజనాలే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సన్మానానికి స్పందించిన ఆకుల నరసన్న టీఎన్‌జీఓఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డు అభివృద్ధికి మరింత నిబద్ధతతో పనిచేస్తానని, ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని సంఘ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంజాల శ్రీనివాస్, బోనాల శ్రీనివాస్, ఖాజా, శంకర్, తల్లపల్లి రాజు, కంకయ్య, సంపత్, భూమయ్య, మాలతి, టీఎన్‌జీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, సెంట్రల్ యూనియన్ కార్యదర్శులు గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్విందర్ సింగ్, జిల్లా యూనియన్ కోశాధికారి కిరణ్ కుమార్, కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు రాజేష్ భారద్వాజ్, క్లాస్-4 జిల్లా అధ్యక్షుడు రామస్వామి, టీఎన్‌జీఓస్ నాయకులు, ఉద్యోగులు, మార్కెట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్, (సింగిడి):** మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని మంచిర్యాల చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పుల అంజన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశ అభివృద్ధితో పాటు ముఖ్యంగా అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహానాయకుడని కొనియాడారు. మాజీ ఉప ప్రధానిగా, పలు కీలక శాఖలకు మంత్రిగా విశిష్ట సేవలు అందించిన ఆయన, 1971 భారత--పాకిస్థాన్ యుద్ధ సమయంలో రక్షణశాఖ మంత్రిగా దేశ విజయానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ఆయన జీవిత లక్ష్యమని పేర్కొంటూ, ఆయన సేవలు తరతరాలకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పుల అంజన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 9-7-2026

## అంగన్‌వాడీ సేవలకు ఆటంకం కలిగిస్తున్న బీఎల్ఓ విధులు!
### తహసీల్దార్ సూర్య ప్రకాష్‌కు అంగన్‌వాడీ టీచర్ల వినతిపత్రం



**అశ్వాపురం, (సింగిడి):** అంగన్‌వాడీ టీచర్లను బీఎల్ఓ విధుల నుంచి తొలగించాలని కోరుతూ బుధవారం అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సూర్య ప్రకాష్‌కు అంగన్‌వాడీ టీచర్లు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో హెల్పర్లు లేకపోవడంతో టీచర్లే హెల్పర్ల పనులు కూడా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఎల్ఓ విధులకు వెళ్లాల్సి వస్తే అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేసి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించకపోవని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఎల్ఓ విధుల కారణంగా అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, అందువల్ల హెల్పర్లు లేని టీచర్లను, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని బీఎల్ఓ విధుల నుంచి మినహాయించాలని తహసీల్దార్ సూర్య ప్రకాష్‌కు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అరుణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. హంసవేణి, జి. నాగమణి, బీ. సాహితి, ఎస్. కరుణ, జి. సుశీల, ఎల్. రత్నకుమారి, పి. దీప్తి, పి. లత తదితరులు పాల్గొన్నారు.

## గుండాల ఎంపీపీఎస్ పాఠశాలలో డిజిటల్ బోధన



**గుండాల, (సింగిడి):** గుండాల మండలం లోని ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఆధునాతనంగా విద్యను బోధిస్తున్న ప్రధానోపాధ్యాయులు బి రమేష్, గుండాల మండలంలోని గ్రామస్తులకు విజ్ఞప్తి ప్రభుత్వ పాఠశాలలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు చే ఇంటర్నెట్, మరియు స్మార్ట్ పరికరాలను సమర్థవంతంగా ఉపయోగించి సంప్రదాయ తరగతి గది విద్యతో పాటు సాంకేతికతను జోడించి విద్యార్థులకు ఆకర్షణీయమైన, సులభమైన అభ్యాసాన్ని అందిస్తున్నాము మా సేవలను వినియోగించు కొని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించండి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి, మీ పిల్లల భవిష్యత్ ను బంగారు బాటలు వేయించండి. తల్లి తండ్రులు అధిక భారాన్ని తగ్గించుకోండి. ప్రభుత్వ పాఠశాలలు కూడ కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నాయని గుండాల ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు బి రమేష్ తెలిపారు.

## నేదునూర్ మాడల్ స్కూల్ నుంచి మక్త మాదారం ఆర్టీసీ బస్సు ప్రారంభం



**ఆమనగల్లు, (సింగిడి):** కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామం నుంచి నేదునూర్ మాడల్ స్కూల్ తో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాలకు చదువుల కోసం విద్యార్థులు వెళ్తుంటారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో మహేశ్వరం డిపో అధికారులు స్పందించి విద్యార్థుల సౌకర్యం కోసం బుధవారం ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. మక్త మదారం గ్రామంలో ఆర్టీసీ బస్సు ప్రత్యేక పూజలు నిర్వహించి డిపో అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిరోజు గ్రామం నుండి ఉదయం 7:30 నిమిషాలకు నేదునూర్ పాఠశాలకు బయలుదేరుతుంది. నేదునూరు పాఠశాల నుండి సాయంత్రం 4: 30 నిమిషాలకు బయలుదేరి మక్త మదారం వరకు బస్సు వస్తుంది. విద్యార్థులు ఈ సౌకర్యం వినియోగించుకోగలరు. బస్సు సౌకర్యం కల్పించిన షాద్ నగర్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ కవిత, మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మి సుధా, డిపో సిఐ అంజయ్య, డిపో సిబ్బందికి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామకృష్ణ, అంజయ్య, మల్లేష్ యాదవ్, చంద్రయ్య, ఆర్టీసీ డ్రైవర్ హైమద్, కండక్టర్ రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

## వి.జి. రామ్‌జీ చట్టాన్ని అమలు చేయొద్దు
### ఎంఎన్‌రేగా చట్టాన్ని కొనసాగించాలి
### సీఐటీయూ, రైతు-వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్



**దుబ్బాక, (సింగిడి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం ఎన్‌రేగా)ను యథా విధిగా కొనసాగిస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న వి.బి.జి. రామ్‌జీ చట్టాన్ని అమలు చేయరాదని సీఐటీయూ అఖిల భారత రైతు సంఘం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో మంగళవారం ప్రకార్యాలలో నిరసన ప్రదర్శన నిర్వహించిన సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మాట్లాడుతూ, జూలై 1 నుంచి వి.బి.జి. రామ్‌జీ చట్టాన్ని అమలు చేయాలనే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, ప్రజాసంఘాల పోరాట ఫలితంగా సాధించుకున్న ఎంఎన్‌రేగా చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కొత్త పేరుతో అమలు చేయడం ప్రజా వ్యతిరేక చర్య అని ఆయన విమర్శించారు. కొత్త చట్టంలో 125 రోజుల ఉపాధి కల్పిస్తామని చెబుతున్నప్పటికీ, నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను తగ్గించుకుంటోందని ఆరోపించారు. గతంలో పథకం వ్యయంలో సుమారు 90 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం భరించేదని, ప్రస్తుతం 60 శాతం మాత్రమే కేంద్రం, మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపడం వల్ల ఉపాధి హామీ పథకం బలహీనపడే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయ పనుల సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధి పనులు నిలిపివేయాలనే నిబంధన రైతు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు. కనీస వేతనాల స్పష్టత లేకపోవడం, ఉదయం--సాయంత్రం పనిస్థలంలో ఫోటోలు అప్‌లోడ్ చేయాలనే నిబంధనలతో గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. గ్రామపంచాయతీలకు ఉన్న పనుల ఎంపిక అధికారాన్ని తొలగించి, కేంద్ర ప్రభుత్వమే పనులను నిర్ణయించడం స్థానిక స్వపరిపాలన వ్యవస్థను బలహీనపరిచే చర్యని విమర్శించారు. కొత్త చట్టం అమలులోకి వస్తే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేసి, ఎంఎన్‌రేగా చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని, ఏడాదికి 200 రోజుల ఉపాధి కల్పించి రోజుకు రూ. 600 కూలి చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల కార్యదర్శి చెల్లాపురం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎం. సాజిద్, సీఐటీయూ నాయకులు బబ్బెట రాజు, మరియు రాజు, స్వరూప, బాబాయి, పద్మ, సంతోష్, లత, పోశవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఆర్.ఐ పరికరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర





**భూపాలపల్లి , (సింగిడి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 12 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎం. ఆర్. ఐ యంత్రాన్ని గౌరవ భూపాలపల్లిశాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు౦, కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి కలిసి ప్రారంభించారు. ఈ ఎం. ఆర్. ఐ యంత్రాన్నిమంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించగా,నేడు జిల్లా ఆసుపత్రిలో అధికారికంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుమాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా ప్రజలు ఇకపై ఎం. ఆర్. ఐ పరీక్షల కోసం ఇతరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనేఅత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలందరూ ఈసౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఆసుపత్రిలోసీటీ స్కాన్, వెంటిలేటర్ వంటి ఆధునిక వైద్య పరికరాలను కూడా ఏర్పాటుచేశామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్యసేవలను ప్రజలు పూర్తిగా వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయనసూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆసుపత్రి సూపర్డెంట్,డి. ఎం. హెచ్. ఓ , వైద్యశాఖ అధికారులు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్,వైస్ చైర్మన్అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కడుపుకొట్టేందుకే విబిజిరాంజీ చట్టం



**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):** పేద ప్రజల కడుపు కొట్టేందుకే కేంద్రబిజెపి ప్రభుత్వం విబి జీరాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు, సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్లరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి అన్నారు. అఖిల భారతవ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, ఏఐకేఎస్ సంఘాల జాతీయ పిలుపులో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో చట్టాన్ని రద్దు చేయాలని పాత మార్కెట్‌యార్డ్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ. 600 ఇవ్వాలని, ప్రతి జాబ్ కార్డుకు 200లరోజులు పని కల్పించాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, రైతులుపండించిన పంటకు ఎంఎస్పి నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్నబిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నిరద్దుచేసి విబిజీ రాంజీ నూతన చట్టాన్ని తీసుకొచ్చి వ్యవసాయ కూలీలకు,రైతులకు కడుపు కొట్టే విధంగా చేసిందని, ఈ చట్టం కూలీలకు పని దొరకకుండా,రైతుల భూముల్లో పనులు చేయకుండా చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. దేశంలోరైతులు దివాలా తీసే విధంగా నూతన విధానపరమైన వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చివెనక్కి తీసుకున్న వాటి స్థానంలో దొడ్డిదారిన రైతాంగం పండించిన పంటకు ఎంఎస్పి నిర్ణయించే అధికారం లేకుండా మార్పులు చేస్తూ రైతులను వ్యవసాయంనుంచి దూరం చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నిరంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుకుంటూ కూలీలకు మాత్రం కూలీ రేట్లుపెంచకుండా కూలీల ఆర్థిక పరిస్థితి దిగజార్చే విధంగా చేస్తుందని వారువిమర్శించారు. వెంటనే విబిజీ రాంజీ చట్టాన్ని రద్దుచేసి గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
## సిపిఎం సిపిఐ నేతల డిమాండ్



**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లుఇవ్వాలని, ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేయాలని, భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం, పిఐనాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలోజిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుమండ్ల రాజు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభికి మూడు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. డి. జబ్బార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రమేష్, శ్రీరామచంద్రుడు లుమాట్లాడుతూ వనపర్తి లోని సర్వే నెంబరు 974లో, అప్పాయిపల్లి శివారులోవామపక్షాల పోరాట ఫలితంగా 2008 అక్టోబర్ లో 685 మందికి పట్టాలిచ్చారనిచెప్పారు. చిట్యాల శివారులో పట్టాలిచ్చారు కానీ స్థలాలు చూపలేదని, ఆస్థలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని చెప్పారు. మిగులు స్థలంలో స్థలాలు చూపాలని, అమరచింత లో 350 మందికి 1987లో పట్టాలు ఇచ్చారని కానీస్థలాలు చూపలేదన్నారు. గత మూడు సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకొనినివాసం ఉంటున్నారని, వారికందరికీ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శంకరసముద్రం, బందరాయిపాకుల, బుద్ధారం దగ్గర నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వలేదని, భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. బాల్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, వెంకట రాములు, గుంటి వెంకటయ్య, డి. కురుమయ్య, నందిమల్ల రాములు, ఉమా, మద్దిలేటి, గట్టయ్య, మహేష్, మల్లేష్, పాతపల్లి భాస్కర్, కురుమయ్య, బీసయ్య, సిపిఐ నాయకులు గోపాలకృష్ణ, రవీందర్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జీపీ పర్మిషన్ లేకుండా అక్రమ వెంచర్లు చేస్తే చర్యలు తప్పవు
## సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

**మునుగోడు, (సింగిడి):** గ్రామ పంచాయతీ (జి పి) అనుమతి లేకుండా అక్రమ వెంచర్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మంగళవారం గ్రామ పంచాయతీ సమావేశం భవనంలో అన్నారు. నిబంధనలను పాటించకుండా భూములను ప్లాట్లుగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామపంచాయతీ లేఔట్ అనుమతి మరియు టౌన్ ప్లానింగ్ ఆమోదం లేకుండా భూమిని వెంచర్లుగా మార్చడం చట్ట విరుద్ధమని వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ పర్మిషన్ లేని ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు జరగవని అన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసి ముందు వెంచర్లకు జిపి, హెచ్ ఎం డి ఏ, లేదా డి టి సి పి అనుమతులు ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని ఆమె తెలియజేశారు. నిబంధనలు ఎవరైతే ఉల్లంఘిస్తారో వారి వెంచర్లలో, రోడ్లు, డ్రైనేజీలు వంటి నిర్మాణాలను కూల్చివేస్తామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ పరిధిలో పర్మిషన్ లేకుండా అక్రమ వెంచర్లు చేస్తూ అమ్ముతున్నారని గ్రామపంచాయతీ దృష్టికి రావడం జరిగిందని, అక్రమ వెంచర్ దారులు ఇప్పటికైనా కళ్ళు తెరవండి అక్రమాలకు పాల్పడి ప్రజలను మోసం చేయవద్దని హెచ్చరించారు. మీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామని అనుకుంటే చట్టమంటూ ఒకటి ఉన్నదని గుర్తుపెట్టుకోండి అది దాని పని అది చేసుకుంటూ పోతుందని అన్నారు. ఎవరైతే వెంచర్ చేయాలనుకుంటే గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకోవలని. గ్రామపంచాయతీ పర్మిషన్ ఉన్న ఎడల ఎలాంటి ప్రాబ్లం కూడా జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రజలారా.. మీరు ప్లాటు కొనేముందు ఒకటికి పది సార్లు ఆలోచించుకోని .గ్రామపంచాయతీ ఆఫీసులో కొనాలా వద్దా అని తెలుసుకొని, అది నిజమైన ఫ్లాట్ అని తెలిసినప్పుడు అట్టి ప్లాట్లను కొనుగోలు చేయాలని, తొందరపడి మోసపోవద్దని ఈ సందర్భంగా తెలిపారు.


# నూతన కాంగ్రెస్ అధ్యక్షులకు ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం
## పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకుల పిలుపు





**కొత్తగూడెం, (సింగిడి):** స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని ఐఎన్‌టీయూసీ భవనంలో బుధవారం ఆత్మీయ వాతావరణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో నూతనంగా ఎన్నికైన కొత్తగూడెం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జేమ్స్ సునీల్‌లను ఐఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు కార్మిక, కాంగ్రెస్ నాయకులు నూతన అధ్యక్షులకు పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విశ్వాసాన్ని సంపాదించి బాధ్యతలు చేపట్టిన పరమేష్ యాదవ్, జేమ్స్ సునీల్‌లు పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామాలు, వార్డుల స్థాయికి తీసుకెళ్లడంతో పాటు యువతను, మహిళలను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించేలా కృషి చేయాలని అన్నారు. నూతన అధ్యక్షులు పరమేష్ యాదవ్, జేమ్స్ సునీల్‌లు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అను గుణంగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహం తీసుకురావడంలో నూతన అధ్యక్షులు కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టి పార్టీని మరింత ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. పార్టీ శ్రేణులందరినీ కలుపుకొని ముందుకు సాగాలని, కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు నరసింహారెడ్డి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, త్యాగరాజ్, ఆల్బర్ట్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, అభిషేక్, మహేష్‌తదితరులు పాల్గొన్నారు. పలువురు కాంగ్రెస్, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమం, కార్మికుల హక్కుల పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకత్వానికి పూర్తి సహకారం అందిస్తామని ఐఎన్‌టీయూసీ నాయకులు స్పష్టం చేశారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



**వెల్దుర్తి, (సింగిడి): :** నర్సాపూర్ నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలో మరియు కొల్చారం మండలం అంసన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాల్లో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తులకు, గ్రామ ప్రజలకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వి బి జి రామ్ జి చట్టం రద్దు చేయాలాని చేయాలని అమరచింతలో రాస్తారోకో

**అమరచింత, (సింగిడి):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారంఅమరచింత ప్రధాన రహదారి పై బి బి జి రామ్ జి చట్టం రద్దు చేయాలనిధర్నా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా టీయస్. వ్యకస వనపర్తి జిల్లాఅధ్యక్షులు యస్. అజయ్ సి ఐ టీ యు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్. రమేష్. రైతుసంఘశీ జిల్లా కోశాధికారి బి. వెంకటేష్ లు మాట్లాడుతూ వామపక్షాల ఒత్తిడితోఆనాటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నేడు బిజెపి వీబిజి రామ్ జి గా పేరు మర్చి కేంద్రశీ90%శాతం నుంచి 60% కితగ్గించటం రాష్ట్రాలు భరించే 10%నిధులను నుంచి 40%కు పెంచటం సరికాదని పాత పద్ధతి ప్రకారమే నిధులను మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. ఏడాదిలో రెండు నెలల పాటు ఉపాధి పనులకు విరామం ప్రకటించడం సరికాదని ఏడాది మొత్తంలో పనులు కల్పించాలని కోరారు కేంద్రం తమ వాటానుతగ్గించుకొని రాష్ట్రాలపై పెను భారం మోపడం వల్ల రాష్ట్రాల ఆదాయం తగ్గడంతో40 శాతం నిధులు కేటాయించాలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని ఇటువంటి పరిస్థితుల్లో ఈ పథకం లేదఅనే అపోహ ద్వారా కోట్లాదిమందికూలీలు పనులు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోనిబిజెపి ప్రభుత్వ వెంటనే కొత్త చట్టాన్ని పాత చట్టాన్ని కొనసాగించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కే శంకర్ ఎన్ రాజు,రవిప్రకాష్, సునీల్,ఆర్ఎన్ నాగరాజు బెక్కెం విష్ణు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానాన్ని సవరించాలని 5న హైదరాబాదులో మాలల మహా ధర్నా

**అమరచింత, (సింగిడి):** రోస్టర్ విధానంలో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని సవరించాలని ఈ నెల 5నహైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే మాలల మహా ధర్నాను విజయవంతంచేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక అమరచింత మండల అధ్యక్షులు కౌన్సిలర్ విధవిష్ణువర్ధన్ కోరారు. ఈ సందర్భంగా బుధవారం అమరచింత పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ధర్నాకు సంబంధించిన కరప్రత్రాలను జాతీయ మాలలఐక్యవేదిక నాయకుల సమ క్షంలో ఆయన విడుదల చేశారు. రోస్టర్ పాయింట్లలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై విష్ణు మాట్లాడుతూ గ్రూప్ త్రీలో రావలసిన పోస్టులప్రకారం మాలలకు రావడంలేదని ఆరోపించారు. శాతవాహన యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల్లో అన్యాయం జరిగిందన్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల్లో గ్రూప్ త్రీ కి రావాల్సిన5% పోస్టులు 31 అయితే 26 వచ్చాయని ఆరోపించారు. గ్రూప్ త్రీ లో ఉన్న మాల,ఇతర 25 కులాల మొదటి రోస్టర్ పాయింట్లను 22 నుండి 16కు మార్చాలి ఎస్సి గ్రూపు 3లో ఉన్న మాల ఇతర 25 కులాలు 55 లోపు మూడు రోస్టర్ పాయింట్లుకేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాని చేపట్టామని ఈ ధర్నాకు మాలయువకులు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరైవిజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విద భార్గవ్, ఉపాధ్యక్షులు రవి, కోశాధికారి రామస్వామి, కార్యదర్శి ప్రశాంత్ కుమార్,సహాయ కార్యదర్శి శేఖర్, గౌరవాధ్యక్షులు వెంకటస్వామి పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్‌వోలకు అవగాహన



**కోదాడ, (సింగిడి):** ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు. అనంతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ కమలాకర్ పాల్గొని ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశంలో సంబంధిత అధికారులు, బీఎల్‌వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డాక్టర్ అఖిల్ సాయికి ఘన సన్మానం
### వైద్య వృత్తి సమాజానికి గొప్ప వరం: దోసపాటి పిచ్చేశ్వరరావు



**అశ్వాపురం, (సింగిడి):** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వాపురం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారి డాక్టర్ అఖిల్ సాయిని బుధవారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్‌కేటీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అంకిత భావంతో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అఖిల్ సాయి సేవలు అభినందనీయమని కొనియాడారు. వైద్య వృత్తి ఎంతో గొప్పదని, సమాజానికి వైద్యులు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ అఖిల్ సాయికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ షాప్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కోర్లకుంట రాంబాబు, కే. వి. రావు తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేట లో పిచికారి చేయాలి

**వెల్దుర్తి మాసాయిపేట, (సింగిడి):** మాసాయిపేట మండలం కేంద్రంలో వర్షాలు కురవడం వల్ల మురికి కాలువలో క్రిములు కీటకాలు దోమలు ఇండ్లలోకి రావడం వలన చిన్న పిల్లలకు ప్రమాదముగా ఉన్నందున మాసాయిపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామంలో పిచికారి, చేయాలి లేకపోతే ఈ వర్షాలతో వృద్ధులకు చిన్నపిల్లలకు జలుబు, అస్తమా, వివిధ అనారోగ్యాలకు గురవుతారు అనంతరం మురికి కాలువల ద్వారా ఉన్న పిచ్చి మొక్కలను, బుష్ కటింగ్ చేసి గ్రామంలో వర్షపు నీరు ఎక్కడ నిలవకడా గ్రామ కార్యదర్శి పట్టించుకోవాలని గ్రామస్తులు కోరారు.

singidinews@gmail.com


## టాక్సిక్ నుంచి
# తబాహీ
### వీడియో సాంగ్ విడుదల



యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్' ఆగస్టు 26న విడుదల కానుండడంతో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. ఈ చిత్రంలో యశ్‌కు జోడీగా ఐదుగురు హీరోయిన్‌లు నటించిన విషయం తెలిసిందే. వీరిలో నదియా పాత్రలో కియారా అడ్వాణీ కనిపించనున్నారు. యశ్ - కియారా మధ్య వచ్చే 'తబాహీ' వీడియో సాంగ్‌ను తాజాగా విడుదల చేశారు. గతంలో ఈ పాట పోస్టర్‌తో చిత్రబృందం ఆడియో విడుదల చేసింది. కొన్ని రోజులకే పాట, పోస్టర్‌పై విమర్శలు వచ్చాయి. కియారా కూడా ఈ పాటలోని బోల్డ్ సీన్స్ తగ్గించాలని రిక్వెస్ట్ చేశారంటూ వార్తలు వచ్చాయి. వీటిని ఆమె కొట్టిపారేసినప్పటికీ పాట మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా ఈ పాట పూర్తి వీడియోను టీమ్ పంచుకుంది (÷ుజీశిజీరతి లతిటుీ బనీనిణ). ఇప్పటి వరకూ 'టాక్సిక్' నుంచి వచ్చిన అన్ని వీడియోల్లాగే ఇందులోనూ శృంగార సన్నివేశాలు ఉండడం మరోసారి చర్చకు దారితీస్తోంది. ఇక భారీ స్థాయిలో రానున్న ఈ చిత్రంలో హైఇంపాక్ట్ యాక్షన్ అవతార్‌లో యశ్ కనిపించనుండగా.. మునుపెన్నడూ చూడని పవర్‌ఫుల్ పాత్రల్లో అందాల భామలు నయనతార, రుక్మిణి వసంత్ తారా సుతారియా, హ్యూమా ఖురేషీ ఆకట్టుకుంటున్నారు.

## అప్పుడు మహేశ్‌బాబు
# స్టార్‌డమ్ గురించి తెలియదు
### హీరోయిన్ కృతిసనన్

**టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుకి ఉన్న క్రేజ్ ఎలాంటిదో బాలీవుడ్ స్టార్ బ్యూటీ కృతి సనన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన సైకలాజికల్ థ్రిల్లర్ 'నేనొక్కడినే' (2014) సినిమాతోనే కృతి సనన్ వెండితెరకు పరిచయమైన సంగతి తెలిసిందే.**



ఈ డెబ్యూ మూవీ జ్ఞాపకాలను పంచుకుంటూ, సినిమా ఒప్పుకునే సమయానికి తనకు తెలుగు సినిమాలపై గానీ, మహేష్ బాబు రేంజ్ ఏంటో గానీ పెద్దగా అవగాహన లేదని ఆమె చెప్పారు. తాను హిందీ సినిమాలు చూస్తూ పెరగడం వల్ల మొదట్లో మహేష్ బాబుని కలిసినప్పుడు ఒక నార్మల్ సీనియర్ నటుడిలా చాలా క్యాజువల్‌గా కలిశానని, ఆయనకున్న క్రేజ్ ఏంటో తనకు అప్పుడు తెలియదని అన్నారు. కానీ, ఎప్పుడైతే తాను '1: నేనొక్కడినే' షూటింగ్ సెట్స్‌లోకి అడుగుపెట్టానో, ఆ తర్వాత జరిగిన భారీ ఆడియో లాంచ్ ఈవెంట్‌ను కళ్లారా చూశానో? అప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు రేంజ్, ఆయనకున్న స్టార్‌డమ్, అభిమానుల్లో ఉన్న విపరీతమైన క్రేజ్ ఏంటో తనకు పూర్తిగా అర్థమైందని కృతి సనన్ వివరించారు.

నటనలో ఎలాంటి ముందస్తు శిక్షణ లేకపోయినా డైరెక్టర్ సుకుమార్ తనను నమ్మి ఈ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఇచ్చారని, షూటింగ్ లోకేషన్స్ కి వచ్చే జనాల్ని, ముఖ్యంగా థియేటర్లలో జరిగిన ఆడియో ఫంక్షన్‌కు వచ్చిన ఊహించని రద్దీని చూసి తాను షాక్ అయ్యానని ఈ బాలీవుడ్ భామ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2014 జనవరిలో విడుదలైన ఈ సినిమా పరాజయం పాలవ్వగా.. ప్రస్తుతం బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా దూసుకుపోతున్న కృతి సనన్, తన కెరీర్ టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో ప్రారంభం కావడం ఎప్పటికీ స్పెషల్ అని సంతోషం వ్యక్తం చేశారు.

Kriti Sanon

## బాలీవుడ్ ఎంట్రీ ఉందంటున్న
# నందిని రెడ్డి

సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' మంచి వసూళ్లు రాబట్టింది. దీంతో దర్శకురాలు నందినికి బాలీవుడ్ నుంచి అవకాశాలు వస్తున్నాయి. త్వరలో తాను బాలీవుడ్‌లోకి అడుగుపెట్టే అవకాశం ఉందని ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించారు. రెండేళ్లు దిల్లీలో చదువుకున్నా. అప్పుడు చాలా హిందీ సినిమాలు చూసేదాన్ని. మంచి కథ కుదిరితే హిందీలో సినిమా చేస్తా. ఏ భాషలో చెప్పినా అది కథే కదా. త్వరలో ఒక డార్క్ సూపర్ నేచురల్ వెబ్‌సిరీస్ తీయబోతున్నా. అక్టోబర్‌లో షూటింగ్ మొదలుపెడతా. లైట్ హార్టెడ్ సినిమాల తర్వాత ఓటీటీలో కాస్త భిన్నంగా ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. తన తదుపరి ఫిల్మ్ 2027 ప్రారంభంలో ఉంటుందని వెల్లడించారు.



సిన్మా సింగిడి
Cinma Singidi

వారం
9-7-2026



Preethi Mukundan


## ఎమోషనల్ రొమాంటిక్ డ్రామా..
### హృదయ మురళి




కోలీవుడ్ యంగ్ హీరో అథర్వ మురళి, మలయాళ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'హృదయం మురళి'. ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో యూత్ ఫుల్ ఎమోషనల్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక యువకుడి జీవితంలో ఎదురయ్యే వన్-సైడెడ్ లవ్, భావోద్వేగాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. జీవితం ముందుకు సాగుతున్నా కొన్ని జ్ఞాపకాలు, భావాలు ఎప్పటికీ చెరిగిపోవనే పాయింట్ తో ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్, కాయదు లోహర్ కథానాయికలుగా నటిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఎస్ దాదాపు 22 ఏళ్ల తర్వాత మళ్లీ నటుడిగా కనిపించడం విశేషం. అంతేకాకుండా ఈ సినిమాకు థమన్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను తెలుగులో అందిస్తుండగా, జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

## బాబీ దర్శకత్వంలో సిద్ధూ జొన్నలగడ్డ

గత కొంతకాలంగా సుకుమార్ వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన బాబీ.. ఆయన సినిమాలతో పాటు పలు ప్రాజెక్టులలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు పూర్తి స్థాయి దర్శకుడిగా తన తొలి చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బాబీ దర్శకత్వంలో రూపొందనున్న తొలి చిత్రంలో యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించే అవకాశాలు ఉన్నట్లు టాలీవుడ్‌లో




ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కథను సిద్ధుకు వినిపించగా, ఆయనకు నచ్చడంతో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, సుకుమార్ క్యాంప్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడం, కథ కూడా నచ్చడంతో సిద్ధు ఈ సినిమాకు అంగీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సుకుమార్ వద్ద పనిచేసిన శిష్యుల తొలి చిత్రాలు ఎక్కువగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లోనే రూపొందాయి. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ బాబీ తొలి సినిమాను కూడా సుకుమార్ నిర్మించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## రాకాను వదులుకున్న ప్రీతి ముకుందన్

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీ ప్రాజెక్ట్‌గా సిద్ధమవుతోన్న ఈ చిత్రంలో నటించే అవకాశాన్ని ప్రీతి ముకుందన్ వదులుకున్నట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై అట్లీ స్పందించారు. 'హృదయం మురళి' సినిమా ట్రైలర్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. నేను ప్రీతి నటనకు పెద్ద అభిమానిని. నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రాకా'లో ఒక కీలక పాత్ర కోసం మొదట ఆమెనే సంప్రదించాను. అప్పటికే ఆమె బిజీగా ఉండటంతో మాకు డేట్స్ కేటాయించలేక పోయింది. దీంతో ఈ ప్రాజెక్టును ఆమె వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ప్రీతి రిజెక్ట్ చేసిన ఈ కీలక పాత్రను మలయాళ నటి ఫెమినా జార్జ్‌కు ఆఫర్ చేసినట్లు అట్లీ స్పష్టం చేశారు. ఆ పాత్రకు సంబంధించిన వివరాలను మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉంచారు. 'కన్నప్ప'తో ఇండస్ట్రీకి పరిచయమైన ప్రీతి ముకుందన్ ఇటీవల 'బ్లాస్ట్'తో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు తమిళ రొమాంటిక్ కామెడీ 'హృదయం మురళి'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. జులై 10న విడుదల కానుంది.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737